


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 19 జూలై 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 209

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, జ్యేష్ఠ మాసం శు. త్రయోదశి సా.6.04, మూల రా.2.38, వర్జ్యం ఉ.10.26 నుంచి 12.03 వరకు తిరిగి రా. 1.00 నుంచి 2.37
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.13 నుంచి 9.05 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.24 వరకు

## నర్సాపురం ఎంపీడీవో
# అదృశ్యం మిస్టరీ

● కాలువలో దూకారేమోనని అనుమానం ● ఏలూరు కాల్వలో గాలింపు చర్యలు ముమ్మరం ● కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన చంద్రబాబు ● ఫెర్రీ బోట్ల వసూళ్లు చెల్లించని వైసీపీ నాయకులు ● సదరు డబ్బుల కోసం కాంట్రాక్టర్లు వత్తిడులు ● వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు యత్నించి ఉంటారన్న సన్నిహితులు

నర్సాపురం ఎంపీడీవో మిస్సింగ్ మిస్టరీ వ్యవహారం సస్పెన్స్‌గా ఉంది. ఏలూరు కాల్వలో ఆయన దూకారేమోనన్న అనుమానంతో నాలుగు రోజుల పాటు గజ ఈతగాళ్ల సాయంతో గాలించారు. అయినా ప్రయోజనం లేకపోయింది. ఉద్యోగంలో ఒత్తిళ్లు, వైసీపీ నాయకులు కాంట్రాక్ట్ తీసుకున్న ఓ జల రవాణా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడం పైగా బెదిరింపులకు పాల్పడటంతో ఆయన తీవ్ర ఒత్తిడికి గురయ్యారని కుటుంబసభ్యులు చెబుతున్నారు. సూసైడ్ లెటర్ కూడా రాసి పెట్టి వెళ్లడంతో సంచలనంగా మారింది. ఆయన అదృశ్యమయ్యి నాలుగు రోజులు గడిచినా ఎలాంటి సమాచారం లభించలేదు. మూడున్నరేళ్లుగా నరసాపురం ఫెర్రీకి చెందిన బోట్లకు రూ.55 లక్షలు చెల్లించవలసి ఉందని, ప్రసాదరాజు అండదండలతో ఆ కాంట్రాక్టరు సొమ్ము చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని, ప్రసాదరాజు ఒత్తిళ్లు తట్టుకోలేకపోతున్నానని, దీన్నుంచి బయటపడే మార్గం కనిపించడంలేదని పేర్కొన్నారు.


2 లో


6 లో

బీజేపీకి అఖిలేష్
## బంపర్ ఆఫర్
● వంద మందిని తీసుకొచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి
● డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్‌కు మాన్‌సూన్ ఆఫర్

రాష్ట్రంలో శాంతి
## భద్రతల పరిరక్షణ


2 లో

రాబోయే మూడు రోజుల్లో
## భారీ నుండి... అతి భారీ వర్షాలు


6 లో


6 లో

జమ్మూలో వరుస-
## ఉగ్ర దాడులు
● స్పందించిన ప్రధాని మోడీ
● క్యాబినెట్ కమిటీతో సమీక్ష

జమ్మూకశ్మీర్లో ఇటీవల వరుసగా ఉగ్ర దాడులు కలవరపెడుతున్నాయి. వీటిని భారత సైన్యం దీటుగా ఎదుర్కొంటున్నప్పటికీ.. ప్రతిఘటనలో సైన్యంతో పాటు సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు.


6 లో

తెలంగాణ రైతు రుణమాఫీ
## దేశానికే
# ఆదర్శం కావాలి

● 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 వేల కోట్లు జమ చేశాం ● ఈనెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో రైతు రుణమాఫీ పథకం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తొలివిడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 వేల కోట్లు జమ చేశామని వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చెక్కులు అందజేశారు. తెలంగాణ సచివాలయంలో గురువారం వీడియో కాన్ఫరెన్స్ రైతులనుద్దేశించి మాట్లాడారు. ఈనెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఇప్పటికే బ్యాంకులకు ఆర్థికశాఖ నగదు జమ చేసిందని తెలిపారు. మూడు దశల్లో రుణాల మాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. రెండో విడత రుణమాఫీకి రూ.8 వేల కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో ఆగస్తు 15లోపు నగదు జమ చేస్తామని చెప్పారు. మూడో విడత రుణమాఫీకి రూ.15 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు వివరించారు. పాస్బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందని స్పష్టం చేశారు.

గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు
# కట్టుదిట్టమైన చర్యలు


2 లో

● ఆంధ్రా-ఒడిస్సా సరిహద్దుల్లో గంజాయి సాగుచేయకుండా గట్టి నిఘా ఏర్పాటు
● నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
● పాఠశాలలు,కళాశాలల ప్రాంగణాల్లో ప్రత్యేక నిఘా,విద్యార్థుల ప్రవర్తనలో మార్పుకు కృషి
● డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాం ● గిరిజన ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో జీవనోపాధి పంటల సాగుకు ప్రోత్సాహం
● గంజాయి, ఇతర మత్తు పదార్థాల సేవనం నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పన
● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


5 లో

ఐటీ షేర్ల అండతో
## సరికొత్త గరిష్ఠాలకు సూచీలు
● సెన్సెక్స్ 626 ● నిఫ్టీ 187
187 పాయింట్లు చొప్పున లాభం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరో కొత్త మైలురాయిని చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత కోలుకుని భారీ లాభాల్లోకి దూసుకెళ్లాయి.

ఎమ్మెల్సీ కవితకు
## ట్రయల్ కోర్టు గ్రీన్ సిగ్నల్!

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. జ్వరంతో బాధపడుతున్న ఆమెను మంగళవారం నాడు ఢిల్లీలోని ధీన్ దయాల్ ఆస్పత్రికి తరలించి సుమారు రెండు గంటలపాటు చికిత్స చేయగా కుదుటపడ్డారు. ఆస్పత్రి నుంచి మళ్లీ తీహార్ జైలుకు తరలించారు.


6 లో

## అంతా ఇంతే!



అంబానీకి పోటీగా ఎదగనిస్తారా సార్

పట్టాలు తప్పిన చండీగఢ్-డిబ్రూగఢ్
# ఎక్స్‌ప్రెస్ రైలు


6 లో

● నలుగురి మృతి.. 27మందికి పైగా గాయాలు
● కొనసాగుతున్న సహాయక చర్యలు
● స్పందించిన యూపీ సీఎం యోగి
● క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థన

ఈ నిధులను రుణమాఫీకే
## వినియోగించాలి
● ఇతర అప్పులకు జమ చేయవద్దు
● విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాంకర్లకు సూచన ● రూ.2 లక్షలకు పైగా రుణం ఉంటే ఆపై మొత్తాన్ని రికవరీ చేసుకోవాలని సూచన
● ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేశామన్న ఉప ముఖ్యమంత్రి : భట్టి విక్రమార్క


7 లో

వర్సిటీలకు ఇన్చార్జ్
# వీసీల నియామకం
వైఎస్సార్సీపీ హయాంలో వర్సిటీ వీసీల స్వామి భక్తి


2 లో

రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలకు ఇన్చార్జ్ వీసీలను ప్రభుత్వం నియమించింది. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఇన్చార్జి వీసీగా చిప్పాడ అప్పారావు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇన్చార్జి వీసీగా బి. అనిత నియమితులయ్యారు. అదే విధంగా ఆంధ్రా యూనివర్సిటీ ఇన్చార్జ్ వీసీగా గొట్టపు శశిభూషణరావు, నాగార్జున యూనివర్సిటీ వీసీగా కంచర్ల గంగాధర్, జేఎన్టీయూ అనంతపురం ఇన్చార్జ్ వీసీగా సుదర్శనరావు, తిరుపతిలోని పద్మావతి మహిళా వర్సిటీ ఇన్చార్జ్ వీసీగా వి.ఉమ, జేఎన్టీయూ విజయనగరం ఇన్చార్జ్ వీసీగా రాజ్యలక్ష్మి, జేఎన్టీయూ కాకినాడ ఇన్చార్జ్ వీసీగా మురళీకృష్ణ, నన్నయ వర్సిటీ ఇన్చార్జ్ వీసీగా వై. శ్రీనివాసరావును ప్రభుత్వం నియమించింది.

# వర్సిటీలకు ఇన్చార్జ్ వీసీల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ వీసీగా సారంగం విజయ భాస్కర్రావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ వీసీగా ఆర్. శ్రీనివాస్రావు, రాయలసీమ విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ వీసీగా ఎన్టీకే నాయక్, ద్రవిడ వర్సిటీ ఇన్చార్జ్ వీసీగా ఎం. దొరస్వామి, ఆర్కిటెక్చర్, ఫైన్ఆర్ట్స్ వర్సిటీ ఇన్చార్జ్ వీసీగా విశ్వనాథకుమార్, ఒంగోలు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ వీసీగా డీవీఆర్ మూర్తి, అబ్దుల్ హక్, ఉర్దూ వర్సిటీ ఇన్చార్జ్ వీసీగా పఠాన్ షేక్ ఖాన్, యోగి వేమన వర్సిటీ ఇన్చార్జ్ వీసీగా కె. కృష్ణారెడ్డిలను ప్రభుత్వం నియమించింది. ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ బాబ్జీ రాజీనామాను గవర్నర్ ఆమోదించారు. డీఎంఈ నరసింహంకు వీసీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో స్వామి భక్తి చాటుకొని రాజీనామా చేసిన కొందరు వీసీల స్థానంలో కూటమి ప్రభుత్వం కొత్త వారిని నియమించింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీల్లో స్వామి భక్తి చాటుకున్న ఉపకులపతులు, రిజిస్ట్రార్లు వంటి కీలక పదవుల్లో నియమితులైన కొందరు ఉద్యోగులపై పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తుండటంతో వారు రాజీనామా చేశారు. ఇప్పటివరకు వైఎస్సార్సీపీ నేతల అండతో ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకున్నారని విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేశాయి. దాంతో కొందరు ఉపకులపతులు రాజీనామా చేయడంతో పూర్వపు విద్యార్థులు సైతం సంబరాలు చేసుకున్నారు.



## నర్సాపురం ఎంపీడీవో అదృశ్యం మిస్టరీ

- కాలువలో దూకారేమోనని అనుమానం
- ఏలూరు కాల్వలో గాలింపు చర్యలు ముమ్మరం
- కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన చంద్రబాబు
- ఫెర్రీ బోట్ల వసూళ్లు చెల్లించని వైసీపీ నాయకులు
- సదరు డబ్బుల కోసం కాంట్రాక్టర్లు వత్తిడులు
- వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యకు యత్నించి ఉంటారన్న సన్నిహితులు



నర్సాపురం : నర్సాపురం ఎంపీడీవో మిస్సింగ్ మిస్టరీ వ్యవహారం సస్పెన్స్ గా ఉంది. ఏలూరు కాల్వలో ఆయన దూకారేమోనన్న అనుమానంతో నాలుగు రోజుల పాటు గజ ఈతగాళ్ల సాయంతో గాలించారు. అయినా ప్రయోజనం లేకపోయింది. ఉద్యోగంలో ఒత్తిళ్లు, వైసీపీ నాయకులు కాంట్రాక్ట్ తీసుకున్న ఓ జల రవాణా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడం పైగా బెదిరింపులకు పాల్పడటంతో ఆయన తీవ్ర ఒత్తిడికి గురయ్యారని కుటుబంసభ్యులు చెబుతున్నారు. సూసైడ్ లెటర్ కూడా రాసి పెట్టి వెళ్లడంతో సంచలనంగా మారింది. ఆయన అదృశ్యమయ్యి నాలుగు రోజులు గడిచినా ఎలాంటి సమాచారం లభించలేదు. మూడున్నరేళ్లుగా నరసాపురం ఫెర్రీకి చెందిన బోట్లకు రూ.55 లక్షలు చెల్లించవలసి ఉందని, ప్రసాదరాజు అండదండలతో ఆ కాంట్రాక్టరు సొమ్ము చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని, ప్రసాదరాజు ఒత్తిళ్లు తట్టుకోలేకపోతున్నానని, దీన్నుంచి బయటపడే మార్గం కనిపించడంలేదని పేర్కొన్నారు. 33 ఏళ్లు నిజాయితీగా పనిచేసిన తాను ఇలాంటి పరిస్థితుల్లో చిక్కుకోవాల్సి వస్తుందని అనుకోలేదని సూసైడ్ నోట్లో వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో వెంకటరమణ చివరిసారిగా మచిలీపట్నం రైల్వేస్టేషన్ నుంచి నేరుగా మధురానగర్ స్టేషన్లో దిగినట్లు పోలీసులు గుర్తించారు. రైల్వేస్టేషన్ నుంచి కాల్వకట్ట వరకు సుమారు 2 కిలోమీటర్లు ఆయన నడిచినట్లు గుర్తించారు. అర్ధరాత్రి సమయంలో కాలువలోకి దూకి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫోన్ సిగల్ ఆధారంగా ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఒక వ్యక్తి నీళ్లలో దూకినట్లుగా పెద్దగా శబ్దం వచ్చిందని స్థానికులు కొంత మంది పోలీసులకు చెప్పారు. తండ్రి ఆచూకీ కోసం ఆయన కుమారులు ఏలూరు కాల్వ కట్టపైనే ఎదురు చూస్తున్నారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కేసరపల్లి నుంచి విజయవాడ వైపు గాలిస్తున్నారు. రెండు బోట్లలో 30 మంది సిబ్బంది ఇందుకోసం పనిచేస్తున్నారు. వెంకటరమణ కుటుంబసభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. ఉద్యోగంలో ఆయన ఎలాంటి ఒత్తిళ్లు ఎదుర్కొనేవారని అడిగి తెలుసకున్నారు. సమగ్ర దర్యాప్తు చేస్తున్నారని వెంకటరమణ ఆచూకీ కనిపెడతారని చంద్రబాబు భరోసా ఇచ్చారు. మరోవైపు ఎంపీడీవో అదఅశ్యంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ కేసు విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. వెంకటరమణ పవన్ కల్యాణ్ కు కూడా లేఖ రాశారు. వెంకటరమణ ఆత్మహత్య చేసుకుని ఉండరని ఆయన ఎక్కడ ఉన్నా క్షేమంగా వస్తారని ఆయన కుటుంబసభ్యులు ఆశతో ఉన్నారు.

## రేప్‌లపై విచారణకు సీఎం ఆదేశం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీలో నెల రోజుల క్రితం ఏర్పాటైన కూటమి సర్కార్ కు తాజాగా రాష్ట్రంలో చోటు చేసుకున్న చిన్నారుల రేప్, హత్యలు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. అసలే కొత్త ప్రభుత్వం కావడం, చిన్నారుల రేప్ ల వ్యవహారంపై విమర్శలు రావడంతో ఇవాళ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు హోంమంత్రి వంగలపూడి అనిత కీలక ప్రకటన చేశారు. ముచ్చుమర్రి, విజయనగరంలో చోటు చేసుకున్న రేప్ ల విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ముచ్చు మర్రి లో అత్యాచారం, హత్యకు గురైన బాలిక మృతదేహం ఇంకా లభించలేదని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. విజయనగరం లో 6 నెలల పసికందుపై అత్యాచారం చేశారని తెలిపారు. తాగిన మైకంలో చిన్నారిపై వృద్ధుడు అత్యాచారం చేశాడన్నారు. సీఎం చంద్రబాబు వీటిపై సమీక్షించారన్నారు. మద్యం మీద ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబు చెప్పినట్లు హోంమంత్రి పేర్కొన్నారు. ముచ్చు మర్రి ఘటన, విజయనగరంలో ఆరు నెలల చిన్నారుల రేప్, హత్యపై స్పెషల్ కోర్టు ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించినట్లు వంగలపూడి అనిత తెలిపారు. ముచ్చుమర్రిలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెతికినా చిన్నారి మృతదేహం దొరకలేదన్నారు. ముచ్చు మర్రి బాధిత చిన్నారి కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఆరు నెలల చిన్నారి కుటుంబానికి ఐదులక్షలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ

- ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు చట్టాన్ని ఉల్లంఘించకుండా సంయమనం పాటించాలి
- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో శాంతి భద్రతలకు (లా అండ్ ఆర్డర్) ఆటంకం కలిగించేందుకు అరాచక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి అన్నారని మంత్రి అనిత తెలిపారు. క్రిమినల్స్ ను దండించే విషయంలో పార్టీలు, కులాలను పరిగణన లోకి తీసుకునే ప్రసక్తే లేదని, శాంతి భద్రతల (లా అండ్ ఆర్డర్) పరిరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీసులు రక్షణ కల్పించాలని, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని, ఎక్కువగా దగ్గరి బంధువుల ద్వారానే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ, విద్యా, పోలీసు శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ కు కమిటీని నియమించి, విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులకు కూడా అత్యాచారా లకు ఆస్కారం ఉన్న కారణాలపై అవగాహన సదస్సులు నిర్వహించ నున్నట్లు మంత్రి శ్రీమతి అనిత తెలిపారు.



### గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు

## కట్టుదిట్టమైన చర్యలు

- ఆంధ్రా-ఒడిస్సా సరిహద్దుల్లో గంజాయి సాగుచేయకుండా గట్టి నిఘా ఏర్పాటు
- నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
- పాఠశాలలు,కళాశాలల ప్రాంగణాల్లో ప్రత్యేక నిఘా, విద్యార్థుల ప్రవర్తనలో మార్పుకు కృషి
- డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాం
- గిరిజన ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో జీవనోపాధి పంటల సాగుకు ప్రోత్సాహం
- గంజాయి,ఇతర మత్తు పదార్ధాల సేవనం నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పన
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల వినియోగం,నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన గురువారం ఢిల్లీలో నార్కో-కో ఆర్డినేషన్ సెంటర్(గ్రా) 7వ అపెక్స్ లెవెల్ సమావేశం జరిగింది.అన్ని రాష్ట్రాల సిఎస్ లు,డిజిపిలు,ఇతర అధికారులు వర్చువల్ గా ఈసమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆపరేషన్ పరివర్తన పేరిట గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల వినియోగం నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని చెప్పారు.ముఖ్యంగా ఆంధ్రా-ఒడిస్సా సరిహద్దుల్లో గిరిజనులు గంజాయి సాగు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.నియంత్రణకు సంబంధించి ప్రత్యేక టాస్కు ఫోర్సును ఏర్పాటు చేయడంతో పాటు పెద్దఎత్తున చెక్కు పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని కేంద్ర హోంమంత్రికి వివరించారు.గంజాయి,ఇతర మత్తు పదార్ధాల సేవనం నిషేధానికి సంబంధించి వివిధ పాఠశాలలు,కళాశాలల ప్రాంగణాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థుల్లో ప్రవర్తనలో మార్పులు తీసుకువచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.అదే విధంగా గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వారిపై గట్టి నిఘా ఉంచడం జరిగిందని ఇందుకై ప్రత్యేక టాస్కు ఫోర్సును ఏర్పాటు చేశామని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు. గిరిజన మారుమూల ప్రాంతాల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూముల్లో గిరిజనులు గంజాయి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించే పంటలు పండించే విధంగా చైతన్యం తీసుకురావడంతో పాటు కాఫీ,రాగి,నిమ్మ,నారింజ వంటి విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు.గంజాయి,ఇతర మత్తు మందుల నియంత్రణను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్ల అధ్యక్షతన రాష్ట్ర,జిల్లా స్థాయి నకోర్డు(గ్రా)కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గంజాయి,ఇతర మత్తు పదార్ధాల సేవనం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకువచ్చేందుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారాను,పాఠశాలలు,కళాశాలల్లో పెద్దఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు.

అంతకు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీ నుండి వీడియో సమావేశం ద్వారా మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా వివిధ పాఠశాలలు,కళాశాలలు,వసతి గృహాల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల్లో వ్యక్తిగత పరివర్తనలో పెద్ద ఎత్తున మార్పులు తీసుకురావాలని సూచించారు.రాష్ట్ర స్థాయిలో సిఎస్,డిజిపిలు,జిల్లా స్థాయిలో కలక్టర్,ఎస్పిలు గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల సరఫరా నియంత్రణపై నిరంతరం పర్యవేక్షించడంతో పాటు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందుకుగాను వివిధ సంఘాలు,సంస్థలను దీనిలో పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని చెప్పారు.అంతకు ముందు మారక ద్రవ్యాలకు సంబంధించి 14446 నంబరుతో కూడిన నేషనల్ డీ-అడికషన్ హెల్ప్ లైన్ కేంద్రాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లాంచనంగా ప్రారంభించారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా వీడియో సమావేశంలో మాట్లాడుతూ డ్రగ్స్ రహిత భారతదేశం లక్ష్యంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలు,సరఫరా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని ఇందులో భాగంగా ప్రజల్లో విస్తృత అవగాహనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఇందుకుగాను బ్రహ్మకుమారీలు,ఆర్ట్ ఆఫ్ లివింగ్,ఇస్కాన్ వంటి పలు ఆధ్యాత్మిక సంస్థలతో అవగాహనా ఒప్పందాలను కుదుర్చు కోవడం జరిగిందని వివరించారు.పలు కేంద్ర కారాగారాల్లో డి-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎక్ భల్లా పేర్కొన్నారు. ఈవీడియో సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణ బాబు,పిసిసిఎఫ్ చిరంజీవి చౌదరి,సిఐడి అదనపు డిజిపి రవిశంకర్ అయ్యన్నార్,హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్,సెబ్ డిఐజి యం.రవి ప్రకాశ్,డియంఇ డా.నర్సింహం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విజయసాయిపై అనర్హత వేటు వేయాలి

- విజయసాయి మీడియాకు క్షమాపణలు చెప్పాలి
- మహా ధర్నాలో నేతల డిమాండ్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పెద్దల సభకు అనర్హుడని అతనిపై అర్హత వేటు వేయాలని జర్నలిస్టు సంఘాలు, ప్రజా లు డిమాండ్ చేశాయి.. మీడియా పై ఎంపి విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యల ను నిరసిస్తూ విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా కార్యక్రమం జరిగింది.. సీనియర్ పాత్రికేయులు ఏపీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు బ్రహ్మయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పాత్రికేయులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.. బూతులు మాట్లాడటం ద్వారా వైసీపీ నాయకులు ప్రజలనుంచి చీత్కారం పొందారని అయినా వారికి బుద్ధి రాకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. పాత్రికేయులు విజయ్ సాయి రెడ్డి పై వ్యక్తిగతంగా ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదని కేవలం శాంతి భర్త చేసిన ఫిర్యాదులోని అంశాలు మాత్రమే చర్చించారని కానీ విజ్ఞతలేని విజయసారెడ్డి పాత్రికలను దూషించటం సిగ్గుచేటు అన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ వెంకన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైన మీడియా వ్యవస్థ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. 18 నెలలు జైల్లో ఉండి ఏ 2 గా పేరుగాంచిన విజయసాయి రెడ్డికి రాజ్యసభలో కొనసాగే అర్హత లేదని అన్నారు. విజయసాయిరెడ్డికి దమ్ముంటే విజయవాడలో వచ్చి ప్రెస్ మీట్ పెట్టాలని విజయవాడలో అడుగుపెడితే సామాన్య ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారని అన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఎస్కే బాబు ధర్నా ప్రారంభిస్తూ ప్రజాస్వామ్యం మన కలగాలంటే పత్రికా వ్యవస్థ అనివార్యమనీ అన్నారు. విజయ్ సాయి రెడ్డి పై రాజ్యసభ చైర్మన్ సుమోటోగా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు సఫతుల్లా మాట్లాడుతూ భారతదేశంలో ఎంతో ఉన్నతమైన రాజ్యసభలో కొనసాగే అర్హత విజయసాయిరెడ్డికి లేదని విజయవాడకు వస్తే సామాన్య ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు శ్రీమతి ఆషా మాట్లాడుతూ ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసిన ఇంకా విజయసాయి రెడ్డికి సిగ్గు రాలేదని అన్నారు. ఏపీ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ విజయ సాయి రెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి నాయకులు పై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.. బిజెపి నగరనాయకులు నామిశెట్టి వెంకట్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య రక్షణలో భాగంగా బిజెపి పాత్రికేయులకు అండగా నిలుస్తుందని అన్నారు.

## అవినీతిపై జగన్ మాట్లాడటం వింతగా ఉంది

- హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయంపై ఆయనదే పేటెంట్
- ఏపీ మంత్రి నారా లోకేశ్ విమర్శ

అమరావతి: హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అవినీతి గురించి జగన్ మాట్లాడటం వింతగా ఉందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రాష్ట్రంలో బాధితులనే నిందితులుగా చేసిన చీకటి రోజులు పోయి నెల దాటింది. కూటమి ప్రభుత్వం మిగిలిన ఆ అరాచకపు ఆనవాళ్లను కూడా కూకటివేళ్లతో పెకలించేస్తోంది. ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్ అసత్య ప్రచారాలతో అబద్ధపు పునాదులపై మళ్లీ నిలబడాలని చూస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా హత్యా రాజకీయాలంటూ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు.శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు ఇచ్చిన తీర్పే మొన్నటి ఎన్నికల ఫలితాలు అని ఇంకా అర్థం చేసుకోకపోతే ఎలా? నేరాలు చేసి మళ్లీ వాటిని వేరే వారిపై నెట్టడం అనే మీ కపట నాటకాలకు కాలం చెల్లింది. ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్నాం. ఏ ఘటననూ ఉపేక్షించం.. ఏ నిందితుడినీ వదిలేది లేదు. బెంగళూరు ప్యాలెస్లో కూర్చుని ఇక్కడ కుట్రలు అమలు చేయాలంటే కుదరదు. మీ హెచ్చరికలకు భయపడే ప్రభుత్వం కాదు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా ప్రభుత్వమిది అని లోకేశ్ తెలిపారు.

### రాజధాని లేని రాష్ట్రంగా మార్చేసింది వైఎస్సార్సీపీ ప్రభుత్వమే

- సచివాలయం అనేదే మరచిపోయిన నాటి సిఎం జగన్

నెల్లూరు : ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చేసింది వైఎస్సార్సీపీ ప్రభుత్వమే అని. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. సచివాలయం అనేదే అప్పటి సీఎం జగన్ మరచిపోయారని, స్వయంగా ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. జగన్ అనుయాయులకు వేల ఎకరాలు కట్టబెట్టి వేల కోట్ల రూపాయలు దోచుకున్న పరిస్థితి చూశామన్నారు. రాష్ట్ర ప్రజల సంపదను ఇష్టమొచ్చినట్లు దోచుకున్నారని మండిపడ్డారు. ప్రశ్నిస్తే దాడులకు తెగబడి బెదిరించారని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఎవరూ ప్రశ్నించడానికి వీల్లేకుండా చేశారని ఆరోపించారు. దీంతోపాటు గత వైఎస్సార్సీపీ హయాంలో విద్యుత్ ఛార్జీలు పెంచడమే కాకుండా వేల కోట్ల నష్టం మిగిల్చారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఐదేళ్లపాటు సాగిన విధ్వంస పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు ఎంత ముఖ్యమో అందరికీ తెలుసని, వైఎస్సార్సీపీ నిర్లక్ష్య ధోరణితో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయని ఆనం మండిపడ్డారు.

## వాగులో కొట్టుకుపోయిన కారు

- రక్షించాలంటూ బాధితుల హాహాకారాలు,
- స్థానికుల సాయంతో సేఫ్‌గా ఒడ్డుకు చేర్చిన పోలీసులు
- ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం లోతువాగు వద్ద ఘటన

ఏలూరు : ఏలూరు జిల్లాలో భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వేలేరుపాడు మండలం అల్లూరినగర్ వద్ద ఓ కారు వాగులో కొట్టుకుపోయింది. కోయమాదారం, విప్పలకుంవు గ్రామాల మధ్య లోతువాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా.. ప్రవాహ వేగాన్ని గమనించకుండా కారు డ్రైవర్ ముందుకు తీసుకెళ్లడంతో కారు వాగులో కొట్టుకుపోయింది. ఈ క్రమంలో కారులోని వారు రక్షించాలంటూ హాహాకారాలు చేశారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కొద్దిదూరం వెళ్లాక వాగు మధ్యలోని చెట్ల పొదల్లో కారు చిక్కుకుపోవడంతో వారు కారు నుంచి బయటకు వచ్చి సహాయం కోసం చూశారు. కారులోని వారిని డ్రైవర్ రామారావు, సాయిజ్యోతి, గద్దం కుందనకుమార్, జ్యోతి, గద్దం జగదీశ్ కుమార్లుగా గుర్తించారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ దళాలు, గత ఈతగాళ్లతో సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధం కాగా.. వాగు భారీగా పొంగుతుండడంతో ఆటంకం ఏర్పడింది.

**సురక్షితంగా ఒడ్డుకు :** ఈ ఘటనపై స్పందించిన సీఎంవో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సీఎంవో అధికారులు,, ఏలూరు జిల్లా కలెక్టర్ సహా, ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ లోపే సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు, స్థానికుల సాయంతో బాధితులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నా.. సాహసంతో తాళ్లు కట్టి బాధితుల వద్దకు వెళ్లి వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. దాదాపు 4 గంటల ఉత్కంఠ తర్వాత కారులోని వారు సేఫ్గా ఒడ్డుకు చేరుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రాణాలు పణంగా పెట్టి సాహసంతో బాధితులను కాపాడిన వారికి స్థానిక ఎమ్మెల్యే బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

**వాగులో కొట్టుకుపోయిన కారు :** అటు, ఏలూరు జిల్లాలోనే మరో ప్రమాదం తప్పింది. బుట్టాయగూడెం వద్ద విద్యార్థులతో వెళ్తున్న బస్సు వాగు మధ్యలో చిక్కుకుపోయింది. వాగు పొంగి రోడ్డుపై నుంచి వెళ్లడంతో మధ్యలో బస్సు చిక్కుకుంది. దీంతో డ్రైవర్, విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వాగు మధ్యలోకి వెళ్లి బస్సును నెడుతూ ఒడ్డుకు చేర్చారు. దీంతో అంతా సురక్షితంగా బయటపడ్డారు. విద్యార్థులను రక్షించిన స్థానికులపై ప్రశంసలు కురుస్తున్నాయి.

**కంట్రోల్ రూం ఏర్పాటు :** మరోవైపు, జిల్లాలో భారీ వర్షాల క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. వరద ప్రభావం ఎక్కువగా ఉంటే 18002331077కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

**వరదలో చిక్కుకున్న కూలీలు :**

అటు, తెలంగాణవ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్న క్రమంలో పలు జిల్లాల్లో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట పరిధిలోని పెద్దవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. అధికారులు ఒక్కసారిగా ప్రాజెక్ట్ గేట్లు ఎత్తేయడంతో దిగువ భాగంలో నీటి ప్రవాహం పెరిగిపోయింది. దీంతో కొత్తగూడెంలోని నారాయణపురం వద్ద 20 మంది కూలీలు వరదలో చిక్కుకున్నారు. ఈ క్రమంలో వారంతా సహాయం కోసం ఎదురుచూస్తుండగా పోలీసులు, అధికారులు రంగంలోకి దిగారు. హెలికాప్టర్ ద్వారా బాధితులను రక్షించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్ దళాలు, రెస్క్యూ టీం సహాయక చర్యలు చేపట్టాయి. పెద్దవాగు ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండిపోయి పై నుంచి నీరు ప్రవహించడంతో కట్ట తెగిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో గుమ్మడపల్లి, కమ్మర గూడెంతో పాటు వేలేరుపాడు మండలంలోని మాధవరం, మేడిపల్లి, రామవరం, రెడ్డిగూడెం సుమారు 20 గ్రామాలను వరద భయం వెంటాడుతోంది. అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## సచివాలయంలో మంత్రుల చాంబర్ల వివరాలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర సచివాలయం బ్లాక్ నెంబర్ 1 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి కేటాయించబడినది.బినెట్ సమావేశాలను నిర్వహిస్తారు.

**రాష్ట్ర సచివాలయం బ్లాక్ నెంబర్ 2లో కొలువుదీరిన మంత్రివర్యులు వివరాలు..**

గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్ నెంబర్ 135 లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రూరల్ డెవలప్మెంట్, మంత్రివర్యులు పొంగూరు నారాయణకి కేటాయించబడినది. 2 బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 136 లో రాష్ట్ర హోం మరియు విపత్తుల శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనితకి కేటాయించబడినది. సెకండ్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 137 ని రాష్ట్ర ఎండోమెంట్ శాఖామంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డికి కేటాయించబడినది. సెకండ్ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 208 లోరాష్ట్ర టూరిజం కల్చర్ సినిమా ఆటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ కి కేటాయించబడినది. సెకండ్ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 211లొ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, రూరల్ వాటర్ సప్లై, ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కి కేటాయించబడినది. సెకండ్ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ నెంబర్ 212లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, గారికి కేటాయించబడినది. సెకండ్ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 215లో రాష్ట్ర ఫుడ్ సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ గారికి కేటాయించబడినది.

**మూడవ బ్లాకు వివరాలు..**

మూడో బ్లాక్ లోని 1 ఫ్లోర్ రూమ్ నెంబర్ 203 ను రాష్ట్ర ఇంధన శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ గారికి కేటాయించబడినది. మూడో బ్లాక్ లోని ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 207 ను రాష్ట్ర ఎక్సైజ్ మరియు మైన్స్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారికి కేటాయించబడినది. మూడో బ్లాక్ లోని ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 210 రాష్ట్ర సోషల్ వెల్ఫేర్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్, విలేజ్ సచివాలయాలు, వాలంటరీల, శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 3 ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 211 ను ఉమెన్ చైల్డ్ ట్రైబల్ వెల్ఫేర్ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 3 ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 212లో రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్, లా జస్టిస్, శాఖ మంత్రివర్యులు ఫారూఖ్ గారికి కేటాయించబడినది.

**4వ బ్లాక్ వివరాలు..** బ్లాక్ నెంబర్ 4 గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్127 ను రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 4 గ్రౌండ్ ఫ్లోర్ లోని రూమ్ నెంబర్ 130 అగ్రికల్చర్ కోఆపరేషన్ మార్కెటింగ్ పాడి పరిశ్రమల అభివృద్ధి మత్స్యకార శాఖ మంత్రివర్యులు శ్రీ కింజారపు అచ్చం నాయుడు గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 4 గ్రౌండ్ ఫ్లోర్ లోని రూమ్ నెంబర్ 131 లో రాష్ట్ర బీసీ వెల్ఫేర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రివర్యులు ఎస్. సవిదా గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 4 గ్రౌండ్ ఫ్లోర్ లోని రూమ్ నెంబర్ 132 ను రాష్ట్ర ఇండస్ట్రీస్ కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్, టీజీ భరత్ గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 4 ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 208 ని రాష్ట్ర విద్యాశాఖ, ఐటి, ఎలక్ట్రానిక్స్, శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 4 లోని ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 210 నీ రాష్ట్ర రవాణా యూత్ స్పోర్ట్స్, శాఖల మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంపప్రాద్ రెడ్డి గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 4 ఫస్ట్ ఫ్లోర్ లోని రూమ్ నెంబర్ 211 నీ రాష్ట్ర హౌసింగ్, ఐ పిఆర్ శాఖామంత్రి వర్యులు కొలుసు పార్థసారథి గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 4 ఫస్ట్ ఫ్లోర్ లోని రూమ్ నెంబర్ 212 ను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు గారికి కేటాయించబడినది.

**ఐదవ బ్లాక్ వివరాలు..** బ్లాక్ నెంబర్ 5 గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 188 రాష్ట్ర రోడ్లు బిల్డింగ్స్, ఇండస్ట్రీస్ ఇన్వెస్ట్మెంట్స్ శాఖల మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 5 గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 191ని రాష్ట్ర, ఎంఫ్లోర్మెంట్ రిలేషన్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారికి కేటాయించబడినది. బ్లాక్ నెంబర్ 5 ఫస్ట్ ఫ్లోర్ లోని రూమ్ నెంబర్ 210 ని రాష్ట్ర లేబర్, ఫ్యాక్టరీస్, బిల్డింగ్స్ ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రివర్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ గారికి కేటాయించబడినది.

### కేరళ మాజీ ముఖ్యమంత్రి కీ.శే. ఉమెన్ చాంధీ గారికి ప్రథమ ఘన నివాళులు అర్పించిన నగర కాంగ్రెస్ కమిటీ

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది: గురువారం నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు అధ్యక్షతన కేరళ మాజీ ముఖ్యమంత్రి కీ.శే. ఉమెన్ చాంధీ ప్రథమ వర్ధంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ. ఘన నివాళులు అర్పించింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు వి.గురునాథం గురునాథం ముఖ్య అతిథిగా పాల్గొని కీ.శే. ఉమెన్ చాంధీకి ఘన నివాళులు అర్పించారు. తదనంతరం వి.గురునాథం మాట్లాడుతూ నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం కీ.శే. ఉమెన్ చాంధీ ని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి నాయకునిగా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా, 12 సార్లు కేరళ రాష్ట్ర శాసనసభకు ఎన్నికై కార్మిక శాఖ, ఆర్థిక శాఖ, హోం మంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ముఖ్యమంత్రిగా నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.



# ఆగమ పరీక్షలు -2024

● 20 సెప్టెంబర్, 2024 లోగా ఆన్‌లైన్‌లో అప్లికేషన్‌లు సమర్పించాలని వెల్లడి ● వివరాలు వెల్లడించిన ఆగమ పరీక్షల కంట్రోలర్, దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కె. రామచంద్ర మోహన్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆగమ పరీక్షలు -2024కు సంబంధించిన వివరాలను ఆగమ పరీక్షల కంట్రోలర్, దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వైదిక, స్మార్త, పాంచరాత్ర, వైఖానస, తంత్రసార, వీరశైవ, చాత్తాద శ్రీ వైష్ణవ మరియు గ్రామ దేవత ఆగమములో ప్రవేశ, వర, ప్రవరస్థాయిలకు దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రకటన తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 16 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. అదే విధంగా కనీసం 5వ తరగతి ఉత్తీర్ణత లేదా తత్సమానమైన విద్యా పరిజ్ఞానం కలిగి ఉన్నట్లు సంబంధిత సంస్థ నుండి లేదా గురువు వద్ద నుండి ధృవీకరణ పత్రం జతపరచాల్సి ఉంటుందన్నారు. పరీక్ష రుసుము రూ.100 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 40 సంవత్సరాల వయస్సు నిండిన అభ్యర్థులను మాత్రమే వ్రాత పరీక్షకు మినహాయిస్తామన్నారు. వారు గెజిటెడ్ అధికారిచే ధృవీకరించబడిన వృత్తిన తేదీ సర్టిఫికెట్ ను జతపర్చాల్సి ఉంటుందన్నారు. 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉంటే తప్పనిసరిగా ఓరల్ మరియు వ్రాత (ప్రాక్టికల్) పరీక్ష రాయాల్సి ఉంటుందని ప్రకటనలో స్పష్టం చేశారు. వర మరియు ప్రవర రాసే అభ్యర్థులు గెజిటెడ్ అధికారిచే ధృవీకరించబడిన ప్రవేశ మరియు వర పరీక్షల యోగ్యతా పత్రాలను దరఖాస్తుతో పాటు జతచేయాల్సి ఉంటుందన్నారు.



# వైసీపీ పోరు ప్రారంభం

● టీడీపీ హత్యారాజకీయాలు, దాడులకు నిరసనగా ఉద్యమం ● రషీద్ హత్యను వేదికగా తీసుకున్న వైసీపీ ● వినుకొండలో రషీద్ అంతిమ యాత్రకు జగన్ హాజరు ● రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి టీడీపీ హత్యారాజకీయాలు ● ప్రధాన నేతలు ఒకరిపై మరొకరు హెచ్చరికలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పల్నాడు జిల్లా వినుకొండలో వైఎస్ఆర్ కాంగ్రెస్ యువజన విభాగం నాయకుడు షేక్ రషీద్ దారుణ హత్య కలకలం రేపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతోంది. దీనిపై వైఎస్ఆర్సీపీ జాతీయ స్థాయి ఉద్యమానికి పూనుకుంటోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి ఘటన వివరాలను తీసుకెళ్లనుంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మరో అడుగు ముందుకేసి ఇటువంటి సంఘటనలు భవిష్యత్ లో జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ట్విట్ ని వేదికగా చేసుకుని హెచ్చరించారు. అయితే ఇటువంటి వాటికి భయపడేది లేదని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. వైఎస్ఆర్సీపీ నాయకుడు రషీద్‌ను వినుకొండలో తెలుగుదేశం పార్టీకి చెందిన జిలానీ నడిరోడ్డుపై బుధవారం నరికి చంపాడు. చేతులు నరికాడు. మెడపై పలుమార్లు కత్తితో నరికాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ దాడిలో రషీద్ చేతులు తెగిపోయాయి. మెడపై తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మరణించారు. పల్నాడులో సాధారణంగానే రాజకీయ పార్టీల మధ్య విబేధాలు తీవ్ర స్థాయిలో ఉంటాయి. చిన్నచిన్నసంఘటనలకే ప్రజలు ఆందోళనలు, ధర్నాలు చేస్తారు. నివాసం ఉండే ఇళ్లను తగలబెడతారు. కర్రలు, కత్తులతో ధాడులు జరువుకుంటారు. అటువంటి సమస్యాత్మక ప్రదేశంలో నడిరోడ్డుపై ప్రజలు చూస్తుండగా టీడీపీ నేత వైసీపీ నేతను నరికి చంపాడు. దీనితో పల్నాడు రాజకీయం అంతా వేడెక్కిపోయింది.

మొన్నటి సార్వత్రిక ఎన్నికలు కూటమి ప్రభుత్వం అత్యధిక మెజార్టీలో గెలుపొందిన నేపథ్యంలో వైసిపీ నాయకులు, కార్యకర్తలు ఖంగుతిన్నారు. ఓటమి భారంతో బయటకు రాలేని దుస్థితిని ఎదుర్కొన్నారు.

వైసీపీ అభ్యర్థులు 11 మందే ఎన్నికల్లో గెలుపొందడంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ అసలు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకారనే అభిప్రాయాలు రాజకీయ వర్గాల్లో వినపడింది. జగన్ కూడా ఓటమి తరువాత చేపట్టాల్సిన చర్యలపై ఇంకా పూర్తిగా సమయాన్ని కేటాయించలేదు. ఓడిన శాసన సభ్యులు కొందరు ప్రజలకు దూరంగా ఉన్నారు. మరి కొందరిపై ప్రజలు, టీడీపీ నేతలు ఫిర్యాదులు చేయడంతో ప్రభుత్వం వారిపై కేసులు నమోదు చేసింది. టీడీపీ రాష్ట్ర కార్యాలయం పిలువు మేరకు నియోజకవర్గాల్లోని నాయకులు వైసీపీ నేతలు, కార్యకర్తలపై ఉన్న పాత కేసుల వివరాలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపుతున్నారు. వాటిని పరిశీలించి ప్రభుత్వం కేసుల పునర్విచారణకు అదేశాలు జారీ చేస్తోంది. కొన్నినియోజకవర్గాల్లో టీడీపీ నేతల దాడులకు బయపడి వైసీపీ కార్యకర్తలు గ్రామాలను వదిలి పారిపోతున్నారు. ఇటువంటి పరిస్థితులు నెలకొన్ననేపథ్యంలో వినుకొండలో జరిగిన హత్యతో ఒక్కసారిగా రాజకీయాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ధీనిని ఆలంబనగా చేసుకుని ప్రజల్లోకి వచ్చేందుకు, టీడీపీ అగడాలను నిలువరించేందుకు వైసీపీ సిద్ధం అవుతోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెండు రోజుల క్రితం భెంగుళూరు వెళ్లారు. ఈ సంఘటనతో తన పర్యటనను అర్ధంతరంగా ముగుంచుకుని గురువారం సాయంత్రానికి తాడేపల్లి చేరుకున్నారు. పార్టీ భవిష్యత్ ప్రణాళికను ప్రకటించారు.

**జగన్ స్పందన :** దీనిపై వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందంటూ మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించట్లేదంటూ విమర్శించారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా పల్నాడు జిల్లాకే చెంది గురజాల వైఎస్ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్పందించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నెలన్నర రోజుల్లో దాడులు యథేచ్ఛగా సాగుతున్నాయని అన్నారు. అత్యాచారాలు, హత్యలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని మహేష్ రెడ్డి చెప్పారు. వినుకొండ హత్యోదంతం దీనికి నిదర్శనంగా అభివర్ణించారాయన. శాంతి భద్రతలు మటుమాయం అయ్యాయని, ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వం ఏ మాత్రం పట్టింపుధోరణి లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ ట్విట్ కు మంత్రి లోకేష్ ఘాటుగానే స్పందించారు. ఇటువంటి వాటికి భయపడేది లేదన్నారు. కాగా గురువారం శాంతి భద్రతలపై శ్వేతపత్రం విడుదల చేయాల్సిన చంద్రబాబు ధానిని వాయిదా వేశారు.

# 31 హత్యలు, 1000కిపైగా దాడులు

### మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో నడిరోడ్డుపై అత్యంత పాశవికంగా టీడీపీ శ్రేణులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను హత్యలు చేస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న వినుకొండలో జరిగిన ఘటనతో దేశమంతా ఉలిక్కిపడిందని రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. ఏపీలో దాడులపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం టిడిపి కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత 31 మంది ప్రాణాలు బలిగొన్నారని, వెయ్యికి పైగా దాడులు జరిగాయని గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. 35 మందిని ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరేపించారని 300కు పైగా హత్యాయత్నాలు చేశారని లెక్కలతో ఏకరువు పెట్టారు. నిన్న వినుకొండలో జరిగిన దారుణ ఘటన దేశాన్ని కుదిపేసిందని, నడిరోడ్డుపై జనం, పోలీసులు ఉండగానే రెండు చేతులు అమానుషంగా నరికి ప్రాణాలు తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఈ ఘటనలపై స్పందించాలి ఈరోజు ఎంపీ మిథున్ రెడ్డిపై పుంగనూరులో రాళ్ల దాడి చేశారని మిథున్ రెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారని నిప్పులు చెరిగారు. 45 రోజులుగా చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన ఈ దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, హత్యాప్రయత్నాల మీద కూడా శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. నిన్న, ఈరోజు జరిగిన పరిణామాలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి దీనిపై స్పందించాలని, వీటి గురించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విజయసాయిపై వచ్చిన ఆరోపణలపై ఆగ్రహం ఎంపీ విజయసాయిరెడ్డి పై వచ్చిన ఆరోపణలపై మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ స్పందించారు. గిరిజన మహిళ, అధికారిణికి సంబంధించి ఆమె భర్త ఓ లేఖ రాశారని, అంటే అందులో ప్రముఖంగా పేరు ఉందని ఎవరికి పడితే వారికి అంటగట్టేస్తే కోపం రాదా? అని ప్రశ్నించారు. అధికారిణి వచ్చి క్లియర్ గా ప్రెస్ మీట్ పెట్టి నా బిడ్డకు ఫలానా వ్యక్తి తండ్రి అని చెప్పిన తర్వాత కూడా రాద్ధాంతం చేయడం కరెక్టేనా? అని ప్రశ్నించారు.

# విజయసాయి గారు.. వయస్సుకు తగ్గట్టుగా వ్యవహరించండి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో నేరాలు, ఘోరాలకు మొన్నటి ఎన్నికల్లో ఏ కులం వైసీపీకి మిగలలేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. కుల ప్రాధాన్యాల గురించి విజయసాయి వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. కుల ప్రాధాన్యాల గురించి విజయసాయి రెడ్డి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్టే అంటూ ఎద్దేవా చేశారు. 2022-24 మధ్యకాలంలో ఒక కులంపై కక్షకట్టి కేబినెట్‌లో ప్రాతినిధ్యమే లేకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ చేశారని ఆరోపించారు.

గురువారం ఆయన విజయసాయి రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో సీఎం నుంచి సెక్రటరీ వరకు కీలక పదవులన్నీ ఒక కులానికే కట్టబెట్టుకున్నారని మండిపడ్డారు. రాష్ట్ర సంపదనంతా ఆ కులానికే దోచిపెట్టారన్నారు. అందుకే మిగిలిన కులాలన్నీ తిరగబడి వైసీపీని ఇంటికి పంపారని, రేపోమాపో తమరిని జైలుకూ పంపబోతున్నారన్నారు. అడ్డమైన కూతలతోనే వైసీపీ స్కోరు 11కి పడిపోయిందని విమర్శించారు. ఇప్పటికైనా విడిచిపెట్టిన భాషతో వీధికెక్కడం మాని వయస్సుకు తగ్గట్టు నడుచుకో అంటూ విజయసాయిరెడ్డికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవుపలికారు.

# గుడివాడలో ప్రేమోన్మాది బీభత్సం

● పోలీసులపై దాడి.. స్టేషన్‌లో సామగ్రి ధ్వంసం
● ప్రేమించిన యువతి కుటుంబంపై దౌర్జన్యానికి యత్నం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గుడివాడ :గుడివాడ పట్టణంలో ఓ ప్రేమోన్మాది బీభత్సం సృష్టించి అడొచ్చిన పోలీసులపై కూడా చేయి చేసుకుని పోలీసు స్టేషన్లో సామగ్రిని కూడా ధ్వంసం చేసిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం తనతో ఇంజినీరింగ్ చదివే ఓ యువతిని పట్టణంలోని గుడ్మెన్పేటకు చెందిన వేమూరి జాన్ హెన్రీ అనే యువకుడు వెంటపడి వేధిస్తుండగా గత ఏడాది యువతి తల్లిదండ్రులు అతనిని గట్టిగా మందలించారు. అయితే ఏమ య్యిందో ఏమోగానీ ఆ యువతి తల్లిదండ్రులు, సోదరుడు పట్టణంలోని గీతాభవన్లో తొలి ఏకా దశి భజనలలో ఉండగా బుధ వారం రాత్రి జాన్ హెన్రీ వారికి ఫోన్చేసి మీరు ఎక్కడ ఉన్నారు అని చేశాడు. ఎక్కడ ఉన్నాకూడా అక్కడ కొచ్చి మీ అంతు చూస్తా అని బెదిరించాడు. తమజోలికి రావద్దని, తాము గీతాభవన్ వద్ద భజన లో ఉన్నామని సమాధానం ఇచ్చారు. దీంతో జాన్ హెన్రీ కిరణ్ అనే మరో యువకుడితో గీతా భవన్ వద్దకు చేరుకున్నాడు. యువతి కుంటుంబీకు లపై దాడికి దిగాడు. వెంటనే స్థానికులు ఆపే ప్రయత్నం చేసి అక్కడ బీట్ లో ఉన్న ప్రహ్లాద, రామకృష్ణ అనే పోలీసులకు తెలిపారు. వారు గొడవ ఆపి అత ని ని అదువు లోనికి తీసుకునేందుకు యత్నించగా వారిపై కూడా దౌర్జన్యం చేసి దాడి చేసినట్లు తెలి సింది. అయితే ఆ ఇద్దరు స్టేషన్కు ఫోన్ చేసి మరికొందరు సిబ్బందిని పిలిపించి ఆటోలో జాన్ హెన్రీని టూటౌన్ స్టేషన్కు తరలించారు. అంతటితో ఆగని హెన్రీ పోలీస్టేషన్ ల్యాండ్ లైన్ ఫోన్, వాకీ టాకీ, పూల కుండీలను నేలకేసి కొట్టి ధ్వంసం చేశాడు. పైగా అతడ్ని ఆపేందుకు యత్నించిన పోలీసులను తీవ్ర పదజాలంతో దుర్భాషలాడాడు. మత్తులో జోగుతూ నోటికి వచ్చింది ,వాగుతూ బీభత్సం సృష్టించాడు. ఈమేరకు టూటౌన్ సీఐ ఎమ్.నాగ దుర్గా రావు జాన్ హెన్రీపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామ న్నారు. **జిల్లా ఎస్పీ ఆగ్రహం..** జాన్ హెన్రీ బీభత్సంపై జిల్లా ఎస్పీ గంగాధరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేషన్పై దాడి, పోలీసులపై దౌర్జన్యం, ఫోన్లు ధ్వంసం చేయడంపై ఆరా తీశారు. తక్షణం అతనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### మున్సిపాలిటీల్లో డ్రైన్లు పూడిక తీత పనులకు

# రూ.50 కోట్లు విడుదల

● సీజనల్ వ్యాధుల నియంత్రణకు, త్రాగునీరు కలుషితం కాకుండా లీకులను అరికట్టేందుకు చర్యలు
● నిరుపేదలకు అతి తక్కువకే ఆహారాన్ని అందించే అన్నా క్యాంటీన్లు ఆగస్టు 15 నుండి ప్రారంభం
● రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలోని 106 మున్సిపాలిటీల్లో డ్రైన్ల పూడిక తీత పనులకు రూ.50 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. వచ్చే పది రోజుల్లో అన్ని డ్రైన్లలో శతశాతం పూడికతీత పనులు పూర్తి చేయాలని మున్సిఫల్ కమిషనర్లను ఆదేశించినట్లు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 106 మున్సిపాల్టీలు, 17 మున్సిఫల్ కార్పొరేషన్ల కమిషనర్లతో నేడు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ప్రస్తుత సీజన్ లో ఎటు వంటి వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకై పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ మధ్య కాలంలో పిడుగురాళ్ల మున్సిపాలిటీలోని లెనిన్ నగర్, మారుతీ నగర్ లలో డయేరియా కేసులు ఎక్కువగా నమోదు అయ్యాయని, అందుకు ఆయా ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఆర్.ఓ.ప్లాంట్లు, బోరు బావుల్లో కలుషితమైన నీటిని త్రాగడమే కారణమనే విషయాన్ని గుర్తించి, వాటిని ఆపివేయడం వల్ల డయేరియా తగ్గిందన్నారు. ఆ మున్సిపాలిటీలో త్రాగునీరు సరఫరా చేసే ఏడు మోటారు బావుల భూగర్భ పైపుల్లో లీకేజీలు ఉండటం వల్ల వాటిని మరమ్మత్తులకై త్రాగు నీటి సరఫరాను తాత్కాలికంగా ఆపివేయడం వల్ల ఈ సమస్య ఉద్భవించిందని మంత్రి తెలిపారు. పైప్ లైన్ల మరమ్మత్తు పనులు, డ్రైన్ లలో పూడిక తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్న నేపథ్యంలో కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

**ఆగస్టు 15 న అన్నా క్యాంటీన్లు ప్రారంభం..** నిరుపేదలకు అతి తక్కువ రేట్లకే నాణ్యమైన ఆహారాన్ని ఆహ్లాదకర వాతావరణంలో అందించే అన్నా క్యాంటీన్లను ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 203 అన్నా క్యాంటీన్లను ప్రారంభించినప్పటికీ 183 క్యాంటీన్లు మాత్రమే ఫంక్షనింగ్ లోకి వచ్చాయని, వాటి ద్వారా రోజుకి దాదావు 2.25 లక్షల మంది భోంచేసేవారని తెలిపారు. మిగిలిన 20 క్యాంటీన్లలో 18 క్యాంటీన్ల భవనాలు పూర్తవ్వగా, 2 క్యాంటీన్ల భవనాలు ప్రాధమిక దశలోనే నిలిచిపోయాయన్నారు.

అయితే గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను అన్నింటినీ మూసేసి వాటిలో కొన్నింటిని వార్డు సచివాలయాలుగా మరికొన్నింటిని స్టోరేజ్ రూములుగా వినియోగంచుకోవడం జరిగిందన్నారు. ఆయా భవనాలు అన్నింటినీ పూర్తి స్థాయిలో క్యాంటీన్లుగా తీర్చిదిద్దేందుకు, అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను వచ్చే నెల 10 వ తేదీ లోవు పూర్తి చేసేందుకు టెండర్లను కూడా ఖరారు చేయడం జరిగిందన్నారు. గతంలో అక్షయ పాత్ర సంస్థ ఎంతో చక్కగా నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసేదని, అదే తరహాలో, అదే రేట్లకు ఈ సారి కూడా ఆహారాన్ని సరఫరా చేసేందుకు టెండర్లను కూడా స్వీకరించడం జరిగిందని, వాటిని ఈ నెల 22 వ తేదీన ఓపెన్ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

**ఏ.ఐ.ఐ.బి. ప్రాజెక్టును మరో రెండేళ్ల పాటు పొడిగింపుకు చర్యలు..** ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ప్రాజెక్టు గడువు జూన్ నెలాఖరుకు ముగిసిందని, మా ప్రభుత్వం విజ్ఞప్తిపై మరో మాసం పాటు ఆ ప్రాజెక్టు గడువును ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు పొడిగించిందన్నారు. అయితే ఆ గడువును మరో రెండేళ్ల పాటు పొడిగించాలని ప్రభుత్వం కోరినట్లు మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు త్రాగు నీరు అందించడంతో పాటు మురుగు నీటి పారుదల పైపులు, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీనికోసం ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా రూ.5,350 కోట్లు కేటాయించామన్నారు. అయితే ఈ నిధుల్లో గత ప్రభుత్వం కేవలం రూ.240 కోట్లను మాత్రమే వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర వాటాను కేటాయించకుండా నిరుపయోగంగా వదిలేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయి ఉంటే కనీసం 50 శాతం మున్సిపాలిటీల్లో త్రాగునీటి సమస్య ఉండేది కాదన్నారు. అదే విధంగా లక్ష లోవు జనాభా ఉన్న నగర పంచాయితీల్లో మౌలిక వసతుల మెరుగుకు అమృత్- ప్రాజక్టులను తమ ప్రభుత్వ హయాంలో చేపట్టగా, గత ప్రభుత్వం ఆ ప్రాజక్టులను కూడా నీరుగార్చిందన్నారు. అమృత- పథకం క్రింద చేపట్టిన పనులను అసంపూర్తిగా వదిలేయడం జరిగిందని మరియు అమృత్- పథకం క్రింద ఎటు వంటి పనులను ప్రారంభించ కుండా వదిలేసిందన్నారు. ఆ పథకాలను పునరుద్దరించి రాష్ట్రంలో వాటిని తిరిగి అమలు చేసేందుకు అవకాశం కల్పించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు.

# అప్రతిహతంగా మైత్రీ బంధం

● జనసేన నేతలకు కీలక పదవులు ● పవన్ సూచనలకు ప్రాధాన్యత ఇస్తున్నబాబు ● ఎమ్మెల్సీ, ఓస్డీలు, ఏఏజీల నియామకంలో జనసేకు ప్రాధాన్యత ● అన్ని సౌకర్యాలున్న భవనాన్ని క్యాంపు కార్యాలయంగా ఏర్పాటు ● టీడీపీ కార్యకర్తల దూకుడుకు కళ్లెం

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏమిటీ మైత్రీ బంధం...బాబు మారిపోయాడా? పవన్ పవర్ ప్రాబల్యమా? ఇది కూటమి ప్రభుత్వంలో వినపడుతున్న మాట. ఇది మరీ ముఖ్యంగా టీడీపీ నేతలు, కార్యకర్తల్లో హాట్ టాఫిక్ గా మారిపోయింది. బ్రహ్మ ముహూర్తంలో చంద్రబాబు పవన్‌ల మధ్య మైత్రీ బంధం ఏర్పడిందని, అది మున్ముందు అప్రతిహతంగా కొనసాగుతుందనే భావనకు వీరు వస్తున్నారు. పవన్ అభిప్రాయానికి సీఎం చంద్రబాబు విలువ ఇస్తుండటంతో జనసేనకులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ కారణంగా ఇరువురి మధ్య మైత్రి చెదిరిపోకూడదని జనసేన నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఇసుకు రీచ్ ల వద్ద, ప్రొక్లయిన్ల ఏర్పాటు విషయంలో టీడీపీ కార్యకర్తల్ హల్ చల్ చేస్తున్నా, జనసేన నాయకులు సంయమనం పాటిస్తున్నారు. టీడీపీలోని సీనియర్లు, కమ్మ సామాజిక వర్గంలోని పెద్దలు టీడీపీ కార్యకర్తల దూకుడుకు కళ్లెం వేస్తున్నారు. ఏపీలో తాజా ఎన్నికల్లో తమతో జట్టు కట్టడమే కాకుండా కూటమి ఏర్పాటులోనూ కీలకంగా మారి ఘన విజయం సాధించడంలో పవన్ పోషించిన పాత్రను గుర్తు చేస్తున్నారు. ఇంతకంటే ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని తక్కువగా అంచనా వేయలేమని, మొండివాడు, ఆర్థికంగా బలవంతుడని, ఏదైనా సాధించే సత్తా ఉందనే విషయాన్ని మర్చిపోకూడదంటూ హిత బోధన చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వాటిని చక్కదిద్దుకోడానికి చంద్రబాబుకు సమయం ఉండేలా మీరు నడుచుకోవాలని, అధికారం వచ్చిందని జనసేన పై దూకుడుగా వెళితే మనకే నష్టమని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్ కు ప్రభుత్వంలో ఎక్కడా ప్రాధాన్యం తగ్గకుండా సీఎం చంద్రబాబు చూసుకుంటున్నారు. మొన్నటి ఎంఎల్సీ ఎన్నికల్లో టీడీపీలో ఎంతో మంది సీనియర్ నాయకులు ఉన్నా, ఒక సీటు జనసేకు కేటాయించడం బాబు వ్యూహంలోనే భాగమేనంటున్నారు.

వాస్తవంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ, వంగవీటి రాధా, దేవినేని ఉమా, నెట్టెం రఘురామ్, ధశరధ జనార్దన్ వంటి సీనియర్లు ఎంతో మంది ఉన్నారు. అయితే వారందరినీ పక్కన పెట్టి జనసేనకు ఒకటి, టీడీపికి ఒక సీటును కేటాయించారు. పార్టీలో ఎక్కడా అసమ్మతి బయట పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. జనసేన పార్టీ నుంచి ఆపార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ కేటాయించారు. డిప్యూటీ సీఎం కార్యాలయంలో పని చేసే అధికారుల విషయంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పవన్ కోరిన విధంగా అధికారులను నియమిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఓఎస్డీగా యువ ఐఏఎస్ కృష్ణ చైతన్యను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. సాధారణంగా ఓఎస్డీలుగా గ్రూప్ 1 స్థాయి అధికారులు, ఆర్డీవోలను నియమిస్తుంటారు. కానీ తన తీరుతో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న యువ ఐఏఎస్ అధికారి కృష్ణ చైతన్యను ఓఎస్డీగా నియమించాలని పవన్ కల్యాణ్ కోరారు. దీనికి ఏపీ సీఎం చంద్రబాబు కూడా అనుమతించారు. ప్రస్తుతం కేరళ రాష్ట్ర కేడర్లో పని చేస్తున్న కృష్ణ చైతన్యను డిప్యూటేషన్పై ఏపీకి పంపించాలని కేరళ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. ఓఎస్డీలుగా కె.వెంకటకృష్ణను ప్రభుత్వం నియమించింది. కె.వెంకటకృష్ణ ప్రస్తుతం జీఏడీలో అడిషనల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. మరో యువ అధికారి మధుసూదన్ను పవన్ కల్యాణ్కు ఓఎస్డీగా నియమించారు. కడప జిల్లా ఆర్డీవో పనిచేస్తున్న మధుసూదన్ను ఓఎస్డీగా నియమిస్తూ నాలుగు రోజుల క్రితం ఉత్తర్వులు కూడా జారీ చేశారు. తాజాగా కీలకమైన అదనవు అడ్వకేట్ జనరల్ పదవిని జనసేన పార్టీకి చెందిన ఇవన సాంబశివ ప్రతాప్ కు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రతాప్ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల అయ్యాయి. జనసేన పార్టీ లీగల్ అడ్వైజర్ గా పదేళ్లుగ అంటిపెట్టుకుని ఉన్న సాంబశివ ప్రతాప్ ను రాష్ట్ర ప్రభుత్వం తరవున హైకోర్టులో కేసుల్లో వాదించే ఏఏజీ పదవి ఇచ్చి గౌరవించారు. దీనిపై జనసేన నేతలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటికీ ముందు పవన్ కళ్యాణ్ కు కేటాయించిన క్యాంపు కార్యాలయం కూడా చాలా అనువైనది. టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి దేవినేని ఉమా అన్ని నివాసానికి, అధికారిక సమావేశాలు నిర్వహించడానికి అనువుగా నిర్మించే ఏర్పాటు చేశారు. ఆ క్యాంపు కార్యాలయం కోసం వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో సీనియర్ నాయకులు పోటీపడ్డారు. ఇప్పటి టీడీపీ ప్రభుత్వంలో సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కోసం ఆ భవనాన్ని క్యాంపు కార్యాలయంగా కేటాయించారు. పవన్ ప్రాధాన్యతకు ఏ మాత్రం భంగం కలగకుండా చంద్రబాబు చూసుకోవడం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

# పల్నాడులో 144 సెక్షన్

● వ్యక్తగత వివాదాలే హత్యకు కారణం ● రాజకీయ పార్టీలకు సంబంధం లేదు ● శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతి నిధి: పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో దారుణ హత్య జరిగిన నేపథ్యంలో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రకటించారు. ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హత్య వెనుక ఎటువంటి రాజకీయ కారణాలు లేవని, వ్యక్తిగత కక్షలతో జరిగిననేనని స్పష్టం చేశారు. ఇరువురి మధ్య ఎంతోకాలం నుంచి వ్యక్తిగత కారణాలు నెలకొన్నాయని, ఈ నేపథ్యంలోనే హత్య జరిగిందని, ఈ హత్య కు రాజకీయ పార్టీలకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదు, చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. DB/HD/e-procurement-NIT-05/2024-25, తేది: 15-07-2024
వరంగల్ జిల్లాలో 02 పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం కింద ఆన్‌లైన్ టెండర్ ఆహ్వానించబడింది టెండర్‌లను www.eprocurement.gov.in నుండి 22-07-2024 నుండి మధ్యాహ్నం 3.00 గంటలకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేదీ 29-07-2024కి ముందు మ॥ 3.30 గం॥లవరకు. మరిన్ని వివరాలను www.eprocurement.gov.inలో చూడవచ్చు.
సం/- డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీసర్, (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) వరంగల్ జిల్లా
DIPR.RO.No.324-DP/CL/Advt/1/2024-25, Dt : 18-07-2024

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 20/2024-25/ABD/DB/NIT/319 తేది: 16-07-2024
2 పనుల త్రైమాసిక నిర్వహణ MS-III బ్లాక్ 120 ఫ్లాట్‌లు & ప్రభుత్వ కార్యదర్శి TSLA Hyd కింద మంజూరైన సర్వీస్ డక్ట్‌లు కాకుండా పావురాన్ని అందించడం కోసం అర్హులైన నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. అంచనా వ్యయం: రూ. 13,73,792/- అన్ని ఇతర వివరాలు అందుబాటులో ఉన్నాయి డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ, 18-07-2024, డౌన్‌లోడ్ ముగింపు తేదీ 20.07.2024. ఇతర వివరములకు http://tender. telangana.gov.in
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి) అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR.RO.No.316-DP/CL/Advt/1/2024-25, Dt : 18-07-2024

# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీ

● 26 జిల్లాల్లో సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు ● బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలు మేరకు ఇటీవల కాలంలో బాలలు మీద జరుగుతున్న దురదృష్టకర సంఘటనలు దృష్ట్యా అన్ని శాఖల సమన్వయం, భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి కమిషన్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జూన్ 30 వ తేదీన డిల్లీలో జాతీయ బాలల హక్కుల కమిషన్ మరియు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో వారు సంయుక్తంగా బాలలు మత్తు పదార్థాలు మరియు మారక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు గురుంచి మన దేశానికి సంబంధించిన అన్ని రాష్ట్రాలకు ,కేంద్ర పాలిత ప్రాంతాలు కు సంబంధించి బాలలు తో పనిచేస్తున్న కీలక శాఖలతో ఆయా రాష్ట్రాల్లో అమలు జరుగుతున్న విధానం, నియంత్రణ కోసం చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు.

**ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ..** బాలల హక్కుల కమిషన్ చైర్మన్ పాటు సహచర సభ్యులు జంగము రాజేంద్ర ప్రసాద్, గోండు సీతారాం, త్రిపర్ణ అధిలక్ష్మి మరియు బత్తుల పద్మావతి తో కలిసి వందరోజులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి కోవడం జరిగిందనీ, బాలలు కోసము పనిచేస్తున్న ముఖ్య శాఖలైన పోలీసు శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ,ఎక్సైజ్ శాఖ,సాంఘిక సంక్షేమ శాఖ,పంచయత్ రాజ్, మున్సిపల్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ,రైల్వే శాఖ ,రవాణా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ,మొదలగు శాఖలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు కు సంబంధించి అధికారులు ,అనధికారులు ఆధ్వర్యంలో గ్రామ,జిల్లా,రాష్ట్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, నిరంతర పర్యవేక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అమలుజరుగుతున్న జాయింట్ యాక్షన్ ప్లాన్ ను నిరంతరం నిర్దేశించబడిన కాలం ప్రకారం సమావేశాలు నిర్వహించడం,సాధించిన ప్రగతి గురుంచి చర్చించడం జరుగుతుందని తెలిపారు.

మెడికల్ షాప్స్ మరియు మద్యం షాపులలో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసము అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నారని, .డ్రగ్స్ నియంత్రణ కోసము ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుంధని మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విదానాలు, పునరావాస కేంద్రాలు , రీ ఎడిక్షన్ కేంద్రాలును ఏర్పాటు తో పాటు పాఠశాలలు, కళాశాలలు ,పునరావాస కేంద్రాలు మరియు వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసము ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అలాగే అన్ని పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ప్రహరీ క్లబ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే విశాఖ, విజయనగరం జిల్లాల్లో జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించడం జరిగాయని రేపు 19 న పార్వతీపురం మరియు 20 న శ్రీకాకుళం జిల్లాలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అప్పారావు తెలిపారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
హయత్‌నగర్ సర్కిల్ - 3
నిట్ నెం.E/5826/7/2024-25/120, తేది: 16-07-2024
**పని పేరు:** (1 పని) "పాడైన క్యాచ్ పిట్‌లకు మరమ్మతులు చేయడం మరియు వార్డ్ నెం.11, నాగోల్ నుండి హయత్‌నగర్ సర్కిల్-3, GHMC వరకు వివిధ ప్రదేశాలలో చైన్ లింక్ ఫెన్సింగ్‌ను అందించడం." **అంచనా వ్యయం: 4.20 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 22-07-2024 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ కె. రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్‌నగర్ సర్కిల్ - 3, GHMC, సెల్: 8790374055 & 7331189513. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హయత్ నగర్ సర్కిల్-3, GHMC
DIPR.RO.No.1875-PP/CL/Advt/1/2024-25 , Dt: 18-07-2024

విశ్వంలో ఉత్తర, దక్షిణ కొరియాలా మధ్య వైషమ్యాలు కొత్త కాదు. రెండు దేశాల మధ్య నిరంతరం నడుస్తున్న సరికొత్త యుద్ధ క్రీడ ఇది. ఈ ప్రచ్ఛన్న యుద్ధంలో ఇరు దేశాలు మాటల ఒరవడి కొనసాగిస్తున్నాయి. దక్షిణ కొరియా కూడ, ఉత్తర కొరియా పై దీటుగానే సమాధానం ఇస్తోంది. అయితే ఉత్తర కొరియా చాలా ప్రమాద కరమైన నేపథ్యం కలిగి ఉంది. కిమ్ సర్కార్ ఆలోచనలతో ప్రమాదకరంగా మారుతోంది. ఉక్రెయిన్ కు సహాయం అందించుటలో దీని పాత్ర కూడ ఉందని భోగట్టా. ఇటీవల తాజాగా ఉభయ దేశాల సరిహద్దులలో ఉత్తర కొరియా నిర్మాణ పనులు చేపట్టింది. దక్షిణ కొరియా నుంచి పౌరులు కాని, సైనికులు కాని పారిపోకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేస్తోంది. అందుకే సరిహద్దు పొడవున మందుపాతరలు అమర్చాలని యోచనలో ఉంది. అక్కడ దాదాపు ఇరవై లక్షల కు పైగా మందు పాతరలు ఉంచినట్లు తెలుస్తోంది. అవి ఎప్పుడు పేలుతాయో కూడ తెలియదు. ప్రస్తుతం కొరియా ద్వీప కల్పం లో వర్షాలు, వరదలు మొదలగు ప్రకృతి వైపరీత్యాలతో తల్ల

## కిమ్ దుశ్చర్యలు

డిల్లు తోంది. వరదలు ఉధృతంగా వస్తే మాత్రం మందు పాతర్లు ఉత్తర కొరియా వైపు కొట్టుకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని దక్షిణ కొరియా చీఫ్ ఓ హెచ్చరిక చేశాడు. ఆ వరదల కు దక్షిణ కొరియా కూడ తగిన మూల్యం చెల్లించ వచ్చు. ఉత్తర కొరియా నుంచి వచ్చే వరదల లో ఎక్కువగా మైన్ బాక్స్ లు కొట్టుకు వచ్చాయి. అందుకు దక్షిణ కొరియా అప్రమత్తమైంది. తగిన జాగ్రత్తలు తీసుకొంటుంది. ఇలా రెండు దేశాల మధ్య వైరం సాగుతోంది. ఇది ఎవరికీ నష్టం అనే ఆలోచించే స్థాయిలో రెండు దేశాలు లేవు. అయితే 2015 లో ఉత్తర కొరియా నుంచి కొట్టుకు వచ్చిన ఓ ల్యాండ్ మైన్ పేలి దక్షిణ కొరియా సైనికులు మరణించడం జరిగింది. దీన్ని సాకుగా తీసుకుని దక్షిణ కొరియా ప్రతినిధులు, ఉత్తర కొరియా పైకి కర పత్రాలు వెదజ ల్లినారు. దాంతో ఆగ్రహం వ్యక్తం చేసింది ఉత్తర కొరి యా. ప్రతి కారం తీర్చుకోవాలనే తలంపు ఎక్కువ య్యింది. దక్షిణ కొరియాకు తగిన బుద్ధి చెప్పాలనే కిమ్ నిర్ణయించుకున్నాడు. ఆ దిశలో చేసిన ప్రయత్నాల్లో ఉత్తర కొరియా ప్రతీ కార చర్యలకు దిగింది. దాదాపు రెండువందల యాభై కి పైగా బెలున్స్ ద్వారా వ్యర్థ పదార్థాలు, చెత్త, మురికి మట్టి దక్షిణ కొరియా రాజధాని సియోల్ పైకి విసిరి ఆ నగరాన్ని చెత్తతో నింపింది. అందమైన నగరం చెత్తతో మలినంగా దర్శనమిచ్చింది. కిమ్ కు ఇది కొత్త కాదు. గతంలో కూడ ఇటువంటి పాడు పనులకు శ్రీకారం చుట్టింది. 2016 లో కూడ కిమ్ దక్షిణ కొరియా పైకి బెలున్స్ పంపి అతలాకుతలం చేసింది. అప్పుడు దక్షిణ కొరియాలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వారి ఆస్తులు పోగొట్టుకున్నారు. ఉత్తర కొరియా దుశ్చర్య లకు భయ కంపితులు అయ్యారు. ఇలా రెండు దేశాల మధ్య వైరం సాగుతోంది. బెలున్స్ దగ్గర నుంచి మందు పాతర ల వరకు వచ్చింది. ఈ రెండు దేశాల ఘర్షణల వల్ల పౌరులు, ఆయా దేశాల సైనికులు, భద్రతా సిబ్బంది వలువల ఆయా దేశాల వద్ద వ్యతిరేక భావనతో ఉంటారనేది నగ్న సత్యం. ప్రపంచంలో దేశాల మధ్య సఖ్యత ఉండాలి కాని మాటల వైరం, ప్రతీకార చర్యలు ఉండకూడదు. దేశాల మధ్య సహాయ సహకారమే మనం కోరుకుందాం.

## కౌలు రైతులను గుర్తించడం కష్టమైన పనే

తెలంగాణ రాష్ట్రం లో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని హామీలతో అధికారం లోకి వచ్చింది, అందులో వివిధ రకాల హామీలు ఇచ్చింది, అందులో రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలు కు కూడా భరోసా కల్పిస్తామని హామీల వర్షం కురిపించారు, ఇప్పుడు అధికారం చెపట్టి కూడా అరు మాసాలు దాటుతున్న రైతులకు రైతు బంధు, రైతు భరోసా, లేదు, నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా మారింది, ఆ హామీలు అమలు చేయడంలో ఇంకా జాప్యం ఏర్పడుతుంది, ఖరీఫ్ సీజన్ వచ్చిన కూడా ఇంకా రైతు బంధు లేదు, మరి కౌలు రైతులు ను ఎలా గుర్తిస్తారో అన్నదే ప్రశ్న? ముఖ్యంగా రాష్ట్రం లో కౌలు రైతులు అధికంగా ఉంటారు దాదాపు ప్రతి ముగ్గురిలో ఒకరు కౌలు దారుడే ఉంటారు, గతం లో %చీూూూ% ప్రకారం 17.5 శాతం మేర కౌలు రైతులు ఉంటారు అని అంచనా వేసింది, వీళ్లకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిఫలాలు అందవు, అయితే రైతు స్వరాజ్య వేదిక చేసిన సర్వే ప్రకారం 36 శాతం మేర కౌలు రైతులు ఉన్నారు అని అంచనా వేసింది, సుమారు 2.2 మిలియన్ల వరకు ఇది %చీూూూ% అంచనా ను దాటేసింది, అయితే మనకు ప్రధానంగా కౌలు రైతులకు ఉన్న భూములు కూడా చాలా తక్కువగా ఉంటుంది, అయితే పెద్ద మొత్తం లో భూమి ఉన్న రైతులు కూడా కొంత భూమి నీ కౌలు కు ఇవ్వడం మనం చూస్తున్నాం, అయితే కౌలుకు అయ్యే ఖర్చు కూడా భారీగానే ఉంటుంది, సుమారు కౌలు రైతులు ముందస్తుగానే అప్పులు చేసి మరీ వ్యవసాయము చేయడం జరుగుతుంది, సుమారు వీళ్లకు అప్పులు ఇచ్చేది వీళ్ళు ఆధార పడేది కూడా, అప్పులు ఇచ్చేవాళ్ళ దగ్గర, ఫెర్టిలిసర్ షాప్స్ దగ్గర, డీలర్ ల దగ్గర వీళ్ళు రుణం పొందుతూ పంటలు పండించడం జరుగుతుంది, దీనికి తోడు రైతులకు సరిగ్గా పంట చేతికి రాకపోతే ఆత్మహత్యలే శరణ్యం అనే పరిస్థితి ఏర్పడింది, నేటికీ కౌలు రైతులకు దిన స్థితి లోనే ఉంటున్నారు. ధరణి పెట్టీ: గత ప్రభుత్వం కూడా భూమి పట్టా విషయం లో, అదే విధంగా రైతు పట్టా రక్షణ కల్పించాలని ఉద్దేశం తో పట్టాదారునికి అనుకూలంగా ధరణి నీ తీసుకువచ్చింది, కౌలు దారు. అనే కాలం ను పికి పడేసింది, కౌలు దారులు, ప్రభుత్వం ఫలాలు కూడా పట్టే దారునికి అందేవి, రైతూ బంధు రైతు భీమా, పీఎం కిసాన్ సెంటర్ డబ్బులు, పంట నష్ట పరిహారం ఇవ్వన్నీ, వ్యవసాయం చేయని రైతుకు లభించాయి, కౌలు దారుని నట్టేగా ముంచాయి, గతంలో అసెంబ్లీ లో కేసిఆర్ కూడా కౌలు రైతులను గుర్తించే యోచన చేయలేకపోయింది. నేడు ఉన్న ప్రభుత్వం కనీసం కౌలు రైతులు కు న్యాయం చేస్తా అని భరోసా ఇవ్వడం శు భసూచకం. కౌలురైతులకు న్యాయం: కౌలు రైతులను గుర్తించే యోచన లో చాలా అపోహలున్నాయి, కౌలు ధారుని గుర్తించాలంటే రైతూ కూడా ఒప్పుకునే అవకాశము కావాలి, కౌలు రైతులకు లాండ్ లార్డ్ నుండి ఎలాంటి అభ్యంతరం లేకుండా ఒక విధానం తీసుకురావాలి, ధరణి లో కూడా కౌలు దారు కాలం పెట్టాలి, గ్రామీణ స్థాయిలో రెవెన్యూ అధికారులు సైతం పంట వివరాలు తీసుకొని, సేద్యం చేసే వారికి సబ్సిడీలు, విత్తనాలు, వంటివి అందించే విధంగా చేయాలి, లాండ్ లార్డ్ కి గ్రామ సభ నుండి ఒక డిక్లరేషన్ ఇప్పించాలి, లాండ్ లైసెనెస్డ్ కలిటివేటర్స్ యాక్ట్ ప్రకారం 2011 ప్రకారం ఎవరైతే కౌలు చేస్తారో వారికి కౌలు దారు కార్డ్ లు జారీ చేయాలి దాని ప్రకారం నిజమైన రైతులకు అందే అవకాశం ఉంటుంది అని చెప్పవచ్చు, ఏది ఏమైనా కౌలు రైతులను గుర్తించే పని చేయాలి, కౌలు రైతులకు న్యాయం చేయాలి. జై హింద్

–కిరణ్ ఫిషర్.
7989381219

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# జల రవాణా ముఖచిత్రాన్ని తిరగరాయనున్న వాధవన్ పోర్ట్

- ఇప్పటికే ఈ ఓడరేవు నిర్మాణానికి కేంద్రం అనుమతులు
- రూ.76,220 కోట్ల భారీ వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కేంద్రం
- దేశం యొక్క అతిపెద్ద డీప్ డ్రాఫ్ట్ పోర్ట్ )గా అవతరించడం ఖాయం
- సంవత్సరానికి 298 మిలియన్ టన్నుల సరుకు రవాణా సామర్థ్యం
- వాణిజ్య కార్యకలాపాలు-ఉద్యోగ కల్పన తో ఆర్థిక వృద్ధికి ఊపు

యేచన్ చంద్ర శేఖర్
8885050822



ప్రధానమంత్రి 'గతిశక్తి' కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్ర పాల్ఘర్ జిల్లాలోని దహను తాలూకాలో ఉన్న వాధవన్ వద్ద కొత్త మేజర్ ఓడరేవు నిర్మాణానికి 19 జూన్ 2024న భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాధవన్ పోర్ట్ నుండి దేశంలోని వివిధ ప్రాంతాలను కలిపే జాతీయ రహదారులు, ప్రస్తుత రైలు నెట్వర్కు మరియు రాబోయే డెడికేటెడ్ రైల్ ఫ్రైట్ కారిడార్కు రైలు అనుసంధానానికి సంబంధించిన ప్రతిపాదనను కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ప్రతిపాదిత ఆల్–వెదర్ గ్రీన్ఫీల్డ్ వాధవన్ పోర్ట్ భారతదేశం యొక్క అతిపెద్ద డీప్ డ్రాఫ్ట్ పోర్ట్ (పెద్ద కార్గో షిప్ల వాణిజ్య కార్యకలాపాలను నిర్వహించగల సామర్థ్యం గల ఓడరేవు)గా అవతరించనుంది. ఈ ఓడరేవు ప్రపంచంలోని అతిపెద్ద సముద్ర సమూహాలలో ఒకటిగా మారుతుంది. ఈ ఓడ రేవు పూర్తి సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభమైతే భారతదేశం యొక్క సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగడమే కాకుండా, పెరిగిన వాణిజ్య కార్యకలాపాలు మరియు ఉద్యోగ కల్పన ద్వారా దేశ ఆర్థిక వృద్ధి ఊపందుకుంటుంది. ఇది దేశంలోనే రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడనున్న తొలి పెద్ద ఓడరేవు కావడం విశేషం.

**ప్రాజెక్టు వివరాలు:** భారత ప్రభుత్వం ఆమోదం లభించడంతో జవహర్లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ (జెఎన్ పిఎ) మరియు మహారాష్ట్ర మారిటైమ్ బోర్డు (ఎంఎంబి) సంయుక్త భాగస్వామ్యంలో సంవత్సరానికి 298 మిలియన్ టన్నుల సరుకు రవాణా సామర్థ్యంతో రూ.76,220 కోట్ల వ్యయంతో వాధవన్ ఓడరేవు రెండు దశల్లో పూర్తి కానుంది. ఈ ఓడరేవు నిర్మాణాన్ని స్థానికులు, రైతులు, మత్స్యకారులు మరియు ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న తరుణంలో, రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని జవహర్లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ (జెఎన్ పిఎ) నేతృత్వంలో ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ నిబంధనలకు అనుగుణంగా స్థానిక ప్రజల జీవనోపాధికి లేదా ఇతర అంశాలకు విఘాతం కలుగకుండా ప్రాజెక్టు కార్యకలాపాలు కొనసాగుతాయని జెఎన్ పిఎ ఇంఛార్జ్ ఛైర్మన్ ఉన్మేష్ వాఘ్ తెలిపారు. షిప్పింగ్, ఓడరేవులు మరియు జల రవాణా మంత్రిత్వ శాఖ ఒక పక్క ఇప్పటికే దేశంలో ఉన్న ఓడరేవులను ఆధునీకరిస్తూనే మరో పక్క కొత్త ఓడరేవులు నెలకొల్పేందుకు అవిశ్రాంతంగా పాటుపడుతోంది. దహను జిల్లాలో జీవ వైవిధ్యం మరియు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్న ఆందోళనలు పెల్లుబుకుతున్న సమయంలో ఓడరేవు నిర్మాణాన్ని ముందు ప్రతిపాదించినట్లు సముద్రపు ఒడ్డున కాకుండా, 4 నుండి 6 కిలోమీటర్లు సముద్రం లోపలికి జరిపినట్లు, దీని వలన ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణ కూడా గణనీయంగా తగ్గుతుందని, ఈ సవరింపు కారణంగా ఇప్పుడు ఓడరేవు నుండి రైలు మరియు రోడ్డు మార్గాలను అనుసంధానించడానికి కేవలం 571 హెక్టార్లు భూమి సరిపోతుందని ఆయన తెలిపారు. ఓడరేవు నుండి సమీప రైలు మార్గం వరకు మరియు ప్రధాన రోడ్డు మార్గం వరకు అభివృద్ధి చేయాల్సిన రహదారి వ్యయాన్ని భారతీయ రైల్వే శాఖ మరియు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా భరించనున్నాయి. కొత్తగా నిర్మించబోయే ఓడరేవు కోసం భారీ స్థాయిలో భూపునరుద్ధరణ అవసరమవుతుంది. ఇందుకోసం 50 కిలోమీటర్ల దూరంలో గల డామన్ తీరం నుండి డ్రెడ్జింగ్ ప్రక్రియ ద్వారా ఇసుకను తరలిస్తారు. సహజ పరిమితుల కారణంగా దేశంలో ఏ ఓడరేవుకు లేని విధంగా వాధవన్ ఓడ రేవు 24.5 మిలియన్ ఇరవై అడుగుల సమమైన యూనిట్ల వాణిజ్య కార్యకలాపాలను నిర్వహించగల సామర్థ్యంతో రూపొందించబడుతోంది. దేశంలోనే అత్యంత లోతైన ఈ ఓడరేవు 24000 టిఈయు కంటైనర్ ఓడల వాణిజ్య కార్యకలాపాలకు అనువుగా ఉంటుంది. ఫిబ్రవరి 2001లో తమిళనాడు లోని కామరాజర్ పోర్టు కార్యకలాపాలు ప్రారంభమైన తరువాత గత రెండు దశాబ్దాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా రూపొందుతున్న మొదటి పెద్ద ఓడరేవు ఇదే.

**పెట్టుబడులు:** రూ.76,220 కోట్ల భారీ వ్యయంతో భారతదేశం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును జవహర్లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ (ఇప్పటికే మహారాష్ట్రలోని నవీ ముంబైలో ఉన్న 'నవా షెవా' ఓడరేవును నిర్వహిస్తోంది) మరియు మహారాష్ట్ర మారిటైమ్ బోర్డుల సంయుక్త భాగస్వామ్య సంస్థ "వాధవన్ పోర్ట్ ప్రాజెక్ట్ లిమిటెడ్" (విపిపిఎల్) చేపడుతోంది. మొత్తం ఈక్విటీ మూలధనంలో 74 శాతం జెఎన్ పిఎ మరియు 24 శాతం ఎంఎంబి సమకూరు స్తున్నాయి. ప్రాథమిక మౌలిక సదుపాయాలలో భాగంగా 10.14 కిమీ పొడవైన బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, రెక్లమేషన్, తీర రక్షణ బండ్, టగ్ బెర్త్, అప్రోచ్ ట్రెసెల్స్, రైలు మరియు రోడ్డు లింకేజీలు, అంతర్గత రహదార్లు లాంటి వాటిని రూ.43,622 కోట్లతో వాధవన్ పోర్ట్ ప్రాజెక్ట్ లిమిటెడ్ చేపడుతుంది. ఇందులో తమ వంతుగా రైల్వే శాఖ రూ.1,765 కోట్లు, నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా రూ. 2,881 కోట్లు, మహారాష్ట్ర జీవన్ ప్రాధికరన్ మరియు మహారాష్ట్ర విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు సంయుక్తంగా రూ. 356 కోట్లు అందించనున్నాయి. ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన మిగతా రూ.37,244 కోట్లను, విపిపిఎల్ ఎంపిక చేసిన ప్రైవేటు కంటైనర్ టెర్మినల్స్, మల్టిపర్పస్ బెర్త్స్, కోస్టల్ కార్గో బెర్త్స్ నిర్వాహకుల నుండి సమకూర్చుకుంటుంది. నిధుల సేకరణకు గాను విపిపిఎల్ ఐడిబిఐ క్యాపిటల్ మర్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ ను సలహాదారుగా నియమించుకుంది.

**నిర్వాసితుల పునరావాసం:** ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా నష్టపోయే ప్రతి కుటుంబానికి (దారిద్ర్య రేఖ దిగువన ఉన్నా లేకపోయినా) పునరావాస ప్రయోజనాలను అందించే ఏర్పాట్లను జెఎన్ పిఎ చేపడుతోంది. స్థానికుల సామాజిక మరియు ఆర్థిక స్థితిగతుల ఆధారంగా కాల పరిమితి గల జీవనోపాధి అవకాశాల ప్రణాళికను సిద్ధం చేయాలని ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ జెఎన్ పిఎ కు సూచించింది. జెఎన్ పిఎ ఉపాధ్యక్షుడి అధ్యక్షతన మత్స్యకార సంఘం, ఎంఎంబి, మత్స్య, రెవెన్యూ, పోలీసు శాఖ మరియు మత్స్య శాస్త్రవేత్తలు సభ్యులుగా ఏర్పాటయ్యే మత్స్యకారుల నష్టపరిహార కమిటీ, వాటాదారులు మరియు మత్స్యకారుల సంఘంతో సంప్రదింపులు జరిపి, బాధితులకు మత్స్యకారుల నష్టపరిహార బీమా అందిస్తుంది. అంతే కాకుండా అట్టడుగు వర్గ ప్రజల ఉపాధి కల్పన లక్ష్యంగా సముద్ర వనరుల ఎగుమతి ఆధారిత అవకాశాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఫిషిం గ్ హార్బర్ మరియు సీఫుడ్ పార్క్ నిర్మించాలని, ఫిషరీస్ మరియు కంటైనర్ ఆపరేషన్ సంబంధిత లాజిస్టిక్ కోర్సుల కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను కూడా స్థాపించాలని సంకల్పిస్తోంది. కొత్త ఓడరేవు ద్వారా వెయ్యి మందికి ప్రత్యక్షంగాను, ఆరు వేల మందికి పరోక్షంగాను ఉపాధి లభించే అవకాశముందని, పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తయిన తరువాత లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అంచనా.

**గణాంకాలు:** మన దేశంలోని వాణిజ్య కార్యకలాపాలను అధ్యయనం చేస్తే, పరిమాణం ప్రకారం 95 శాతం మరియు విలువ ప్రకారం 70 శాతం సరుకు రవాణా జలమార్గం ద్వారానే జరుగుతుందంటే ఆశ్చర్యం కలుగక మానదు. దేశంలోని ప్రధాన ఓడరేవులలో మెరుగైన మౌలిక సదుపాయాల రూపకల్పనతో నౌకల ప్రయాణ వేగం పెరిగి అధిక కార్గో లోడింగ్ సామర్థ్యానికి దోహదపడింది. దేశంలోని పెద్ద ఓడరేవులలో సరుకు రవాణా 2023–24 ఆర్థిక సంవత్సరంలో 4.55 శాతం వృద్ధి రేటుతో (గతేడాది కంటే) 819 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరింది. భారత దేశానికి అత్యధికంగా తొమ్మిది రాష్ట్రాలు మరియు 1382 దీవులలో కలిపి మొత్తం 7,517 కిలోమీటర్ల సముద్ర తీరప్రాంతం ఉండడం విశేషం. హిందూ మహాసముద్ర ప్రాంతం ప్రపంచ వాణిజ్యానికి కేంద్రబిందువుగా ఉందని చెప్పొచ్చు. హిందూ మహాసముద్ర జలాలపై ప్రపంచంలోని 38 దేశాలకు సార్వభౌమాధికారం ఉంది. వీటిలో ఆఫ్రికా ఖండంలోని 13 దేశాలు, ఆసియా ఖండం లోని 22 దేశాలు, ఐరోపా ఖండంలోని 2 దేశాలు మరియు ఓషియానియాలోని ఒక దేశం ఉన్నాయి. ప్రతి సంవత్సరం దాదాపు ఒక లక్ష వాణిజ్య నౌకలు హిందూ మహాసముద్ర ప్రాంతం గుండా సరుకు రవాణా చేస్తాయి. ఇందులో 30 శాతం వివిధ ప్రపంచ దేశాలకు చెందిన కంటెయినరైజ్డ్ కార్గో కాగా, 42 శాతం ముడి చమురు రవాణా. ప్రపంచ వాణిజ్యానికి జల రవాణా ఆయువు పట్టు లాంటిది. దాదాపు 80 శాతం సరుకులు ఓడల ద్వారా రవాణా చేయబడతాయని అంచనా వేయబడింది. ఓషన్ షిప్పింగ్ అనేది చాలా పరిశ్రమలకు సరఫరా గొలుసు (%ూబజూూజూశ్రీఎ జష్ట్రుఱఅ%)లో అంతర్భాగంగా ఉంటుంది. మన దేశంలో ప్రస్తుతం 12 పెద్ద ఓడరేవులు, 205 మధ్య మరియు చిన్న ఓడరేవులు ఉన్నాయి. కాగా, వాధవన్ ఓడరేవు నిర్మాణంతో పెద్ద ఓడరేవుల సంఖ్య 13కు చేరనుంది. **భారీ లక్ష్యం:** ఆగస్టు 19, 2023న గుజరాత్లోని కెవాడియాలో జరిగిన 19వ మారిటైమ్ స్టేట్స్ డెవలప్మెంట్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రసంగిస్తూ దేశం యొక్క మొత్తం పోర్టుల సామర్థ్యాన్ని 2047 సంవత్సరానికి 10,000 మిలియన్ టన్నులకు పెంచాలన్న భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపిన నేపథ్యంలో వాధవన్ మేజర్ పోర్టు నిర్మాణం ఒక ఆశావహ ముందడుగు అని భావించవచ్చు.

# తెలుగులో తొలి జీ.వో చారిత్రాత్మకం

- ఒక్క ఆంగ్ల పదం , అన్యభాష పదాలు , సంక్లిష్ట పదాలు లేకుండా ఆదేశాలు
- ఇది నిజంగా తెలుగు భాషాభివృద్ధికి దోహదం
- ఇప్పటికే పదవ తరగతి వరకు తెలుగు తప్పని సరి చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- గత ప్రభుత్వం హయాంలో తెలుగుపై నిర్లక్ష్య, నిర్లిప్తత ధోరణి నిరాధారణ
- వెబ్ కౌన్సెలింగ్ ద్వారా పదోన్నతులు, బదిలీలకు అవరోధాలు లేకుండా సంపూర్ణం

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్
929086988



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన తర్వాత తెలుగు భాష లో తొలి ప్రభుత్వ ఉత్తర్వు ( జీవో) వెలువడడం తెలుగు భాషాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని భాషాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం పదవ తరగతి వరకు తెలుగు తప్పని సరి చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ( జీవో ) జారీ చేసింది. అనేక కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే కేంద్రీయ ప్రభుత్వ విద్యా సంస్థల్లో దానిని అమలు చేయకపోయిన దానిని అమలు చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య, నిర్లిప్తత ధోరణి నిరాధారణ ప్రదర్శించింది. 2017 డిసెంబర్ లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలలో తెలుగు భాషాభివృద్ధికి, తెలంగాణ భాషకు, తెలంగాణ యాసకు పెద్ద పీట వేస్తారని భావించిన తెలుగు భాషాభిమానులకు మొండి చేయి మిగిలింది. తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ ప్రభుత్వ ఉత్తర్వు ( జీవో)( నంబర్ 567 ) ను వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ఒక్క ఆంగ్ల పదం కాని, అన్యభాష పదాలు కానీ , సంక్లిష్ట పదాలు కానీ లేకుండా పూర్తిగా తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వు ( జీవో) వెలువరించారు. దశాబ్ద కాలంగా పరిపాలించిన గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు లో ప్రభుత్వ ఉత్తర్వులు ( జీవోలు ), ఆర్డినెన్సులు, చట్టాలు, నిబంధనలు ప్రచురించాలని భావించిన అమలు చేయడం లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని తెలుగు భాషాభిమానులు విమర్శిస్తున్నారు. గత 26,27 సంవత్సరాలుగా భాష పండితులు ( తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ మిగతా దేశీయ భాషలను) బోధించే ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, నాయకులు భాష పండిత సంఘాలు ఎన్నో సార్లు కోరినప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వులు ( జీ వో లు ) శాసన మండలి ఎన్నికల ముందు జారీ చేయడం ఫలితాలు రాగానే అటుకు ఎక్కించడం పరిపాటిగా మారిందని భాష పండితులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గా శ్రీ రేవంత్ రెడ్డి గారు పదవీ బాధ్యతలు స్వీకరించగానే విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. తెలంగాణ ఉన్నత న్యాయస్థానం హైకోర్టు లో ఉన్న కేసులు, మన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు లో ఉన్న కేసుల్లో కౌంటర్ దాఖలు చేయించి భాష పండితులు ( తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ మిగతా దేశీయ భాషలు బోధించే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో పదోన్నతులు పొందిన భాష పండితుల మనసు చూరగొన్నది. గత ఎనిమిది సంవత్సరాలుగా పదోన్నతులు, ఆరు సంవత్సరాలుగా బదిలీలు లేని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, మైనారిటీస్, సాంఘిక సంక్షేమ శాఖ, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ అందరి పదోన్నతులు, బదిలీలు ఎలాంటి అడ్డంకులు, అవరోధాలు, ఆటంకాలు, కోర్టు కేసులు లేకుండా వెబ్ కౌన్సెలింగ్ ద్వారా సంపూర్ణంగా పూర్తి చేసిన చరిత్ర రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి దక్కింది. ఆంగ్ల మాధ్యమం **ప్రారంభించడంతో తెలుగు మాధ్యమం పాఠశాలల మూత :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రారంభించడంతో తెలుగు మాధ్యమం పాఠశాలలలో విద్యార్థులు చేరకపోవడం వల్ల దాదాపు అనేక పాఠశాలలు మూతపడ్డాయి. విద్యార్థులకు అటు తెలుగు రాకా, ఇటు ఆంగ్లం రాకా రెంటికీ చెడ్డ రేవడిలా మారుతున్నారు. అనేక విద్యా కమిటీలు, అనేక విద్యా కమిషన్లు ప్రాథమిక దశ వరకు మాతృభాష లో విద్యా బోధన చేయాలని సూచనలు, సలహాలు ఇచ్చిన ఆదేశాలను, ఉత్తర్వులను అమలు చేయకుండా ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికే ప్రభుత్వ, పంచాయతీ రాజ్, మున్సిపల్ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రారంభించారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ కార్యాలయాలలో, న్యాయస్థానాల్లో తెలుగు భాష లో ఉత్తర్వులు జారీ చేయాలి :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, కోర్టు తీర్పు లను తెలుగు లో వెలువరించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు, కోర్టు తీర్పు లను ఆంగ్లంలలో వెలువరించడం వలన చాలా మంది ప్రజలకు అర్థం కావడం లేదు. ప్రముఖ ప్రజా కవి కాళోజీ చెప్పినట్లు " బడి పలుకుల భాష వద్దు పలుకు బడుల భాష ముద్దు " అన్నట్లు కనీసం ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్యాబోధన జరపాలి. " తెలుగు వినబడాలి' ," తెలుగు కనబడాలి" అని కేవలం ప్రకటనలు చేయకుండా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ ఉత్తర్వులలో కచ్చితంగా అమలు చేయాలి. తెలుగు మాధ్యమంలో విద్యాబోధన పూర్తి చేసిన వారికి పోటీ పరీక్షలలో ఐదు గ్రేస్ మార్కులు కలిపేటట్లు చూడాలి.

**ప్రాథమిక పాఠశాల విద్యను బలోపేతం చేయాలి** :ప్రాథమిక పాఠశాలలలోవిద్యార్థులకు చక్కటి బోధన చేయడం వల్ల ఉన్నత పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాలలో విద్యార్థులు తమ విద్యను సులభంగా పూర్తి చేయడానికి అవకాశం ఉంది. ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు, ఆచార్యులు లేకపోవడం వల్ల డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ ( డి.ఎడ్ ), బ్యాచిలర్ ఇన్ ఎడ్యుకేషన్ (బి.ఎడ్ ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ విద్యా శిక్షణ పరిశోధన సంస్థ ( ఎస్. సి. ఈ.ఆర్.టి ) లలో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉపాధ్యాయ శిక్షణ కోసం కోట్ల రూపాయలను కేటాయిస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయుల భర్తీ విషయంలో దృష్టి కేంద్రీకరించాలి." గురు విద్య లేని విద్య గుడ్డి విద్య "అన్ని విధంగా ఉంది. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, పొరుగు దేశాలైన రష్యా, చైనా లలో వారి మాతృ భాష కు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. ఉన్నత విద్య కోసం ఏ రాష్ట్రం వారైనా, ఏ దేశం వారైనా ఉన్నత విద్య కోసం వారి రాష్ట్రాలకు, దేశాలకు వెళ్తే ఆరు నెలల వరకు వారి మాతృ భాష నేర్చుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తెలంగాణ భాష,యాసకు పెద్ద పీట వేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల, అన్ని కోర్టుల ఉత్తర్వులు తెలుగులో వెలువడేటట్లు చర్యలు తీసుకోవాలి. పదవ తరగతి వరకు తెలుగు ను తప్పని సరి చేస్తూ వెలువరించిన ప్రభుత్వ ఉత్తర్వులు ( జీవో) ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడిచే అన్ని విద్యాసంస్థల్లో కచ్చితంగా అమలు చేయాలి. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో నడిచే అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా సంస్థలలో తెలుగు ను తప్పని సరి చేస్తూ వెలువరించిన ప్రభుత్వ ఉత్తర్వులు ( జీవో లు ) అమలు చేయని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగు భాషాభిమానులు కోరుతున్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భారత్

- నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ఇండియా ఇండెక్స్ విడుదల
- 2030 నాటికి ప్రపంచంలోని బహుముఖ రంగాలలో భారత్ అభివృద్ధి
- 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు169 నిర్దేశిత లక్ష్యాలు
- కొత్తగా1.4 కోట్ల మందికి పైగా యువత శిక్షణ నైపుణ్యం
- ఐక్యరాజ్యసమితి లక్ష్యాల ప్రతిపాదికగా రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాల మదింపు

జనక మోహన రావు దుంగ
8247045230



సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనేవి 2030 నాటికి ప్రపంచంలోని బహుముఖ రంగాలలో పేదరికాన్ని రూపుమాపడానికి, సమస్త విశ్వ శ్రేయోసమృద్ధి కోసం ఒక సమానమైన, న్యాయమైన, సురక్షితమైన ప్రపంచాన్ని రూపొందించడానికై తీసుకొన్న ఒక దృఢమైన సార్వత్రిక ఒప్పందము. మన ప్రపంచమును రూపాంతరం చేయుటలో ఈ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు169 నిర్దేశిత లక్ష్యాలు ఒక భాగం. సుస్థిర అభివృద్ధి కొరకు 2030 ఎజెండా 2015 సెప్టెంబరులో జరిగిన చారిత్రాత్మక ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమ్మేళనంలో 193 సభ్యరాజ్యాలచే స్వీకరించబడి 2016 జనవరి 1వ తేదీ నుండి అమలులోనికి వచ్చింది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యాలను ప్రతిపాదికగా తీసుకొని నీతిఆయోగ్ రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను మదింపు చేస్తుంది.

**2023 – 24 సం.లో స్కోర్:** భారతదేశం యొక్క మొత్తం స్కోరు 2018లో 57 నుండి 2020–21లో 66కి, 2023–24లో 71 కి పెరిగింది. లక్ష్యాలలో 1( పేదరికాన్ని నిర్మూలించడం), 8 ( గౌరవప్రదమైన ఉపాధి, ఆర్థికవృద్ధి), 13 ( వాతావరణ పరిరక్షణ ), 15 ( నేల పై జీవుల పరిరక్షణ )లో గణనీయమైన పురోగతి సాధించింది. అత్యధిక పెరుగుదలలో లక్ష్యం 13 వాతావరణ పరిరక్షణ అనేది 67 స్కోర్ చేసి మొదటి స్థానంలో నిలిచింది. లక్ష్యం 1 పేదరికాన్ని నిర్మూలించడం అనేది 72 స్కోర్ చేసి తరువాత స్థానంలో ఉంది. 2020–21 సంవత్సరంలో 22 స్కోర్తో పోలిస్తే ఈ సంవత్సరం 32 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలు 65 నుండి 99 మధ్య స్కోర్ చేశాయి. ముఖ్యంగా 10 కొత్త రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రముఖ విభాగంలో ఉన్నాయి . వీటిలో అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం , ఛత్తీస్ గఢ్ , మధ్యప్రదేశ్ , మణిపూర్ , ఒడిశా , రాజస్థాన్ , ఉత్తర ప్రదేశ్ , పశ్చిమ బెంగాల్, దాద్రా నగర్ హవేలీ, మ డామన్ డయ్యు ఉన్నాయి . 2018 నుండి 2023–24 మధ్య అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం 25 స్కోర్ పెరుగుదలతో ఉత్తరప్రదేశ్ నిలిచింది. తరువాత స్థానాలలో జమ్మూ కాశ్మీర్ (21), ఉత్తరాఖండ్ (19), సిక్కిం (18) , హర్యానా (17) , అస్సాం , త్రిపుర, పంజాబ్ (16–16), మధ్యప్రదేశ్, ఒడిశా ( 15–15) రాష్ట్రాలు నిలిచాయి. **స్కోర్ సాధించడానికి కారకాలు:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు కోట్లకు పైగా ఇళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో పదకొండు కోట్ల మరుగుదొడ్లు, 2.23 లక్షల కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్సు నిర్మించబడ్డాయి. ప్రధాన మంత్రి ఉజ్వలయోజన కింద 10 కోట్ల ఎల్పిజి కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. జల్ జీవన్ మిషన్ కింద 14.9 కోట్లకు పైగా ఇళ్లకు కుళాయి నీటి కనెక్షన్లు ఇచ్చారు. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద 30 కోట్ల మందికి పైగా లబ్ధిదారులు లబ్ధిపొందారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద 80 కోట్ల మందికి పైగా కవరేజీ అయ్యారు. ప్రాథమిక వైద్య సంరక్షణ సరసమైన జనరిక్ మందులను అందించే 1,50,000 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను అందుబాటులోకి తెచ్చారు. ప్రధానమంత్రి జన్ ధన్ ఖాతాల ద్వారా రూ.34 లక్షల కోట్ల ప్రత్యక్ష ప్రయోజన బదిలీ చేసారు . స్కిల్ ఇండియా మిషన్ కింద కొత్తగా1.4 కోట్ల మందికి పైగా యువత శిక్షణ నైపుణ్యం పొందారు. 54 లక్షల మంది యువతకి వారు కలిగిన నైపుణ్యంలో మెరుగు పొందారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద యువత యొక్క వ్యవస్థాపక ఆకాంక్షల కోసం 43 కోట్ల రుణాలు మంజూరు చేయబడ్డాయి. మొత్తం రూ.22.5 లక్షల కోట్లు నిధులు కూడా ఇచ్చారు. విద్యుత్ సౌకర్యం కోసం సౌభాగ్య పథకం అమలు చేశారు. పునరుత్పాదక శక్తికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల గత దశాబ్దంలో సౌర విద్యుత్ సామర్థ్యం 2.82 గిగా వాట్స్ నుండి 73.32 వాట్స్ కి పెరిగింది . 2017 నుండి 2023 మధ్య 100 గిగా వాట్స్ స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని జోడించింది. ఇంటర్నెట్ డేటా ఖర్చులలో 97 శాతం తగ్గింపుతో డిజిటల్ అవస్థాపనలో మెరుగుదల చేయడం జరిగింది. ఇది ఆర్థిక చేరికను సానుకూలంగా ప్రభావితం చేసి ప్రోత్సహించింది. ఆహారం, పోషకాహార భద్రత , ఆరోగ్యం , విద్య , విద్యుదీకరణ , అందరికీ గృహాలు , పారిశుధ్యం , స్వచ్ఛమైన వంట ఇంధనం వంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించడం సంస్కరణలకు గణనీయంగా దోహదపడింది. రాష్ట్రాల వారీగా చూస్తే ఉత్తరాఖండ్ 79 స్కోరుతో ప్రథమ స్థానంలో ఉంది. తరువాత ఐదు స్థానాల్లో కేరళ 79, తమిళనాడు 78, గోవా 77, హిమాచలప్రదేశ్ 77, పంజాబ్ 76 పాయింటులతో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు చెరో 74 పాయింటులతో పది, పదకొండు స్థానాల్లో ఉన్నాయి. లక్ష్యాల వారీగా పురోగతిని చూస్తే, **లక్ష్యం1(పేదరికాన్ని నిర్మూలించడం):** 2020–21 నుండి 2023–24 కి 12 పాయింట్లు మెరుగుపడింది. 2013–14 మరియు 2022–23 మధ్య 24.8 కోట్ల మంది ప్రజలు బహుమితీయ పేదరికం నుండి బయటపడ్డారు. 2023–2024లో 99.7% మంది ఉపాధిని కోరుకునే వ్యక్తులకు పనికి ఆహారపథకం కింద ఉపాధి కల్పించబడింది. **లక్ష్యం 2 (ఆకలి నుండి విముక్తి):** యస్డిజీ ఇండియా సూచిక 3 2020–21లో ఆస్పిరేషనల్ కేటగిరీ నుండి 2023–24లో యస్డిజీ ఇండియా సూచిక 4 పెర్ఫార్మింగ్ కేటగిరీకి మారడం ద్వారా ఈ లక్ష్యం మిశ్రమ స్కోర్ను సాధించింది. 99.01శాతం లబ్ధిదారులు జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 పరిధిలోకి వచ్చారు. బియ్యం మరియు గోధుమల ఉత్పాదకతలో మెరుగుదల కనిపించింది. 2018–19లో హెక్టారుకు 2995.21 కిలోల నుండి 2021–22లో హెక్టారుకు 3052.25 కిలోలకు పెరిగింది . వ్యవసాయంలో ఒక కార్మికునికి స్థూల విలువ జోడింపు స్థిరమైన ధరలు వద్ద 2018–19లో ? 0.71 లక్షల నుండి 2022–23లో ? 0.86 లక్షలకు పెరిగింది. **లక్ష్యం 3 (ఆరోగ్యం మరియు శ్రేయస్సు):** 2018 లో 52 స్కోర్ నుండి 2023–24లో 77 స్కోర్ నమోదు చేయడం ద్వారా గణనీయమైన మెరుగుదల కనిపించింది. ప్రసూతి మరణాల రేటు ఒక లక్ష సజీవ జననాలకు 97 గా ఉంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి జననాలకు 2016–18లో 36 నుండి 2018–20లో 32 కి తగ్గింది. 9 నుండి11 నెలల వయస్సు గల 93.23% పిల్లలకు పూర్తిగా టీకాలు వేయబడ్డాయి. 87.13% క్షయ వ్యాధి కేసులు లక్ష్యానికి వ్యతిరేకంగా నివేదించబడ్డాయి. మొత్తం డెలివరీలలో 97.18 % ఆసుపత్రులలో నివేదించబడ్డాయి. **లక్ష్యం 4 (నాణ్యమైన విద్య):** ప్రాథమిక విద్య కోసం సర్దుబాటు చేయబడిన నికర నమోదు రేటు 2021–22కి 96.5% ఉంది. 2018–19లో 87.26 % నుండి 14 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు 100 % సాధించాయి. 2021–22లో విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి 18 గా ఉంది. 88.65 % పాఠశాలలు విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను కలిగి ఉన్నాయి. ఉన్నత విద్యలో 18 నుండి 23 సంవత్సరాల మధ్య పురుషుల, స్త్రీల మధ్య 100% సమానత్వం సాధించింది. **లక్ష్యం 5 (లింగ సమానత్వం):** మొత్తం స్కోర్లో గణనీయమైన మెరుగుదల ఉంది. ఇది 2018 లో 36 నుండి 203–24లో 49 కి పెరిగింది. పుట్టినప్పుడు లింగ నిష్పత్తి (1,000 మంది పురుషులకు స్త్రీలు) 929 వద్ద ఉంది. 2018–19లో 0.74 నుండి 2022–23లో 0.76 కి స్త్రీ పురుషుల ఆదాయం ( సాధారణ వేతన ఉద్యోగులు ) యొక్క మెరుగైన నిష్పత్తి పెరిగింది. పురుషుల, స్త్రీల శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (15–59 సంవత్సరాలు) 2018–19లో 0.33 నుండి 2022–23లో 0.48 కి మెరుగుపడింది. యన్ హెచ్ యఫ్ యస్ 5 ప్రకారం 74.1% వివాహిత మహిళలకు కుటుంబ నియంత్రణ జరిగింది. 15–59 సంవత్సరాల వయస్సు గల మహిళలలో 53.90 % మొబైల్ ఫోన్ కలిగి ఉన్నారు.

**లక్ష్యం 6 (స్వచ్ఛమైన నీరు మరియు పారిశుధ్యం) :** 2018 లో 63 స్కోరు నుండి 2023–24లో 89 కి గణనీయమైన మెరుగుదలయింది. లక్ష్యం ప్రకారం వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు నిర్మించబడ్డాయి. 99.29% గ్రామీణ కుటుంబాలుకు తమ తాగునీటి వనరులను కల్పించడం జరిగింది. 94.7% పాఠశాలల్లో బాలికల కోసం ఫంక్షనల్ టాయిలెట్లు ఉన్నాయి.

(తరువాయి రేపటి సంచికలో)

## ఐటీ షేర్ల అండతో సరికొత్త గరిష్ఠాలకు సూచీలు

**సెన్సెక్స్ 626, నిఫ్టీ 187 పాయింట్లు చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరో కొత్త మైలురాయిని చేరుకు న్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత కోలుకుని భారీ లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ తొలిసారి 81 వేల మైలురాయిని అందుకోగా.. నిఫ్టీ సైతం 24,800 దాటింది. రెండు సూచీలు రికార్డు గరిష్ఠాల వద్ద ముగిశాయి. ఇటీవల టీసీఎస్, ఎల్టీఐమైండ్ట్రీ అంచనాలు మించి త్రైమాసిక ఫలితాలను వెలువరించడం ఆ సెక్టార్ స్టాక్స్లో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. దీనికి తోడు బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ షేర్లు కూడా సూచీలను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్ ఉదయం 80,514.25 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,716.55) నష్టాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాసేపు నష్టాల్లో కొనసాగిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల ఉత్సాహంతో లాభాల బాట పట్టింది. ఇంట్రాడేలో 81,522.55 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 626.91 పాయింట్ల లాభంతో 81,343.46 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 24,837.75 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 187.85 పాయింట్ల లాభంతో 24,800.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.66గా ఉంది. సెన్సెక్స్లో టీసీఎస్, బజాజ్ ఫిన్సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. ఏషియన్ పెయింట్స్, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు 85 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలతో బంగారం ఔన్సు 2,467 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## బిజినెస్ల కోసం మెటా వెరిఫైడ్ సబ్స్క్రిప్షన్

మెటా ఇప్పుడు భారతదేశంలో ఫేస్బుక్ మరియు ఇన్స్టాగ్రామ్లో బిజినెస్ల కోసం కోసం మెటా వెరిఫైడ్ సబ్స్క్రిప్షన్ ప్లాన్లను పరిచయం చేసింది. వ్యాపారాలు తమ యాప్లలో తమ లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి మెటా అత్యంత విలువైన సబ్స్క్రిప్షన్ టూల్కిట్ను ఎలా అందించగలదో తెలుసుకోవడానికి కంపెనీ గత సంవత్సరం వ్యాపారాల కోసం మెటా వెరిఫైడ్ని చిన్న పరీక్షను పరిచయం చేస్తోంది.. ఈ ఏడాది ప్రారంభంలో, మెటా కూడా ప్రారంభ పరీక్షను ఒక సబ్స్క్రిప్షన్ ప్లాన్ నుంచి నాలుగుకి విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. గత నెలలో కంపెనీ తన కన్వర్షన్స్ సదస్సులోప్రకటించిన బిజినెస్ల కోసం మెటా వెరిఫైడ్ను వాట్సప్లో అందుబాటులోకి తీసుకువచ్చి, దాన్ని అనుసరిస్తోంది.మెటా వెరిఫైడ్తో, వ్యాపారాలు మెటా యాప్లలో విశ్వసనీయతను పెంచుకునేందుకు, తమ బ్రాండ్ను విస్తరించుకునేందుకు కొత్త మార్గాలను చూపిస్తాయి. మెటా వెరిఫైడ్ ఇప్పుడు నాలుగు సబ్స్క్రిప్షన్ ప్లాన్లను అందజేసి వ్యాపారాలకు వారి అవసరాలకు బాగా సరిపోయే ప్లాన్ని ఎంచుకునేందుకు పలు ఎంపికలను అందిస్తుంది. భారతదేశంలోని సబ్స్క్రిప్షన్ ప్లాన్లు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లేదా వాట్సప్లోని వ్యాపారాల కోసం ఈ సమయంలో ఐఓఎస్ లేదా ఆండ్రాయిడ్ ద్వారా మాత్రమే కొనుగోలు చేసేందుకు అందుబాటులో ఉన్నాయి. ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లేదా వాట్సప్ కోసం మెటా వెరిఫైడ్ను కొనుగోలు చేయడానికి లేదా ఫేస్బుక్ మరియు ఇన్స్టాగ్రామ్ కోసం బండిల్గా కొనుగోలు చేసేందుకు వ్యాపారులకు అవకాశం ఉంటుంది. అన్ని ప్లాన్లు ధృవీకరించిన బ్యాడ్జ్, ఖాతా మద్దతు మరియు నకిలీ ఖాతాల నుంచి రక్షణ ఫౌండేషన్ టూల్కిట్ను అందిస్తాయి. ఆపై మెటా యాప్లలో వ్యాపారులు తమ ప్రయాణంలో ఎక్కడున్నారో దృష్టిలో ఉంచుకుని వారికి మద్దతునిచ్చేందుకు అదనపు ఫీచర్లను అందించడం ద్వారా ఆయా ప్లాన్లను జారీ చేస్తోంది. వ్యాపారుల నిర్దిష్ట లక్ష్యాలు, మెటా యాప్లలోని కార్యాచరణ ఆధారంగా నాలుగు ప్లాన్లలోని ప్రయోజనాల విలువ మారవచ్చు.అన్ని ఆఫర్లలో మెరుగైన మద్దతు కీలకంగా ఉంటుంది. మెటా సపోర్ట్ ఏజెంట్లతో చాట్ లేదా ఇ-మెయిల్కు యాక్సెస్తో మొదలవుతుంది. ప్రత్యేక కేస్ మానిటరింగ్కు ఏజెంట్ నుంచి తిరిగి కాల్ చేయమని అభ్యర్థిస్తుంది. అదేవిధంగా, ఒక వ్యాపారి వారు ప్లాన్లను పెంచుకుంటున్నప్పుడు మరిన్ని లింక్లను జోడించవచ్చు లేదా మెటా యాప్లలో వారి ఉనికి విస్తరిస్తున్నప్పుడు తమ ప్రొఫైల్ను మెరుగుపరుచుకునేందుకు మరిన్ని ఫీచర్లను యాక్సెస్ చేయవచ్చు. వ్యాపారాల కోసం మెటా వెరిఫైడ్ ప్లాన్లు నెలకు ఒక యాప్కు రూ.639 నుంచి ప్రారంభమవుతాయి మరియు రూ.21,000 వరకు ఉంటాయి. ఇది నెలకు రెండు యాప్లకు ప్రారంభ తగ్గింపు రేటు.

## 'గో కోడర్జ్'ను ఆవిష్కరించిన సింఘానియా క్వెస్టం

ముంబై: వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్, యూకే)తో కలిసి సింఘానియా క్వెస్టం సంస్థ 'గో కోడర్జ్' పోటీలను భారత్లో తొలిసారిగా ఆవిష్కరించింది. ఇది జాతీయ స్థాయిలో అతి పెద్ద కోడింగ్ కాంపిటీషన్. మూడు నెలల పాటు సాగే ఈ కాంపిటీషన్లో 3 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను పాఠశాలలు నమోదు చేసుకోవాలి. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులకు పోటీలో పాల్గొనడానికి ముందు ఉచిత కోడింగ్ మాస్టర్క్లాస్ నిర్వహించబడుతుంది. పోటీ చివర్లో విజేతలకు రూ. 1 లక్ష వరకు విలువ చేసే గౌతమ్ సింఘానియా కోడింగ్ స్కాలర్షిప్తో పాటు వివిధ అవార్డులు, సర్టిఫికెట్లు లభిస్తాయి. దీనికి ఇప్పటికే 10 పైగా రాష్ట్రాల నుంచి 15,000 పైచిలుకు ఎంట్రీలు వచ్చినట్లు సింఘానియా క్వెస్టం తెలిపింది. రిజిస్ట్రేషన్కి ఆఖరు తేదీ అయిన 2024 ఆగస్టు 15 నాటికి ఈ సంఖ్య 25ం నగరాల్లోని 100ం పాఠశాలల నుంచి 50,000ం ఎంట్రీలు రాగలవని అంచనా. "సాంప్రదాయ విద్యా విధానాల్లో మార్పులు వస్తున్నాయి. నూతన విద్యా విధానం ఇందుకు స్పష్టమైన నిదర్శన. దానికి అనుగుణంగానే మా 'గో కోడర్జ్' రూపొందించబడింది" అని సింఘానియా క్వెస్టం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ %ణతీ%. బ్రిజేష్ కరియా తెలిపారు. విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలు, లాజికల్ ఆలోచనా ధోరణి, కోడింగ్ కాన్సెప్టులు, అల్గోరిథమిక్ థింకింగ్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలకు సంబంధించి రెండు రౌండ్లలో కోడింగ్ చాలెంజ్ ఉంటుంది. తొలి విడతలో ఒకో పాఠశాల నుంచి టాప్ 25 శాతం మంది విద్యార్థులు రెండొ రౌండుకు అర్హత పొందుతారు. రెండో రౌండులో సహాయకరంగా ఉండేలా వారికి ప్రత్యేక ఆన్లైన్ మాస్టర్క్లాస్లు నిర్వహించబడతాయి. ఆసక్తి గల పాఠశాలలు 3 నుంచి 10 తరగతి విద్యార్థులను ఈ పోటీల్లో రిజిస్టర్ చేసుకోవచ్చు.

### ఏపీ రాజధానిలో రియల్ ఎస్టేట్ భూమ్

## నెలలో రెట్టింపయిన ధరలు !



అమరావతి : ఏపీలో ప్రభుత్వం మారడంతో అనుకున్నట్లుగానే అమరావతి చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంటోంది. టీడీపీ అధికారంలోకి రాగానే అమరావతిని దారిలో పెట్టాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నారు. అది అయిపోగానే.. గతంలో నిర్మాణాలు మధ్యలో ఆగిపోయిన భవనాల పటిష్టతపై నివేదికలు తెప్పించుకుని.. వాటి నిర్మాణాలను పునంప్రారంభించనున్నారు. అంటే ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాలేదు. కానీ పట్టాలెక్కడం ఖాయమన్న నమ్మకంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంది . కొనుగోలుదారులు .. అమ్మకం దారులు ఎక్కువగా ఉండటంతో రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నాయి. రాజధాని గ్రామాల్లో భూముల అమ్మకాలు కకొనుగోలు ఊపందుకుంటోంది. జూన్ మొదటి వారం నుంచి క్రయవిక్రయాలు పెరగడంతో దరలు కూడా పెరుగుతూ వస్తున్నాయి. ఎన్నికల ఫలితాలు రాక ముందు మెట్ట ప్రాంతంలో గజం రూ.20 వేలు నుంచి 25 వేలు వరకు అమ్మకాలు జరిగాయి. ఇప్పుడు రూ.35 నుంచి రూ.40 వేలకు పెరిగింది. మాగాణి భూముల్లో పోయిన సంసంవత్సరం గజం రూ.30 వేల నుంచి రూ.35 వేలు ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ.50 వేల నుంచి రూ.60 వేలకు చేరుకుంది. ఈ స్థాయిలో ధర పెరగడంతో ఇంత కాలం వేచి చూసిన వాళ్లు అమ్ముకుంటున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా భారీగా పెరుగుతున్నాయి. తుళ్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో గత నెలలో 280 రిజిస్ట్రేషన్లు జరిగాయ. కానీ గత పది రోజుల్లోనే 108 రిజిస్ట్రేషన్లు జరిగినట్లుగా తెలుస్తోంది. 2015లో ూసమీకరణ ద్వారా రైతుల నుంచి 34,772 ఎకరాలను తీసుకుంది. రైతులకు అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని ప్రకటించింది. మూడేళ్లలో రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తామని సిఆర్డిఎ చట్టంలో పేర్కొంది. టీడీపీ ప్రభుత్వం కొంత మందికి ఇచ్చింది. వైసీపీ రావడంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఐదేళ్లుగా ప్రక్రియ ముందుకు సాగలేదు. జగన్ మూడు రాజధానుల విధానం ప్రకటించడంతో రియల్ ఎస్టేట్ పడిపోయిందరి. భూముల క్రయవిక్రయాలు తగ్గిపోయాయి. టీడీపీ రావడంతో అమరావతికి కొత్త కళ సంతరించుకుంటుందని భావించి పలువురు రియల్టర్లు, ధనికులు, వ్యాపారవేత్తలు రాజధానిలో భూముల కొనుగోలు చేస్తున్నారు. భూములిచ్చిన రైతులు తమ ప్లాట్లను విక్రయించుకుంటున్నారు. మెట్ట ప్రాంతంలో ఎకరా భూమి ఇచ్చిన రైతుకు వెయ్యి గజాలు నివాస స్థలం, , 200 గజాలు కమర్షియల్ స్థలం ఇస్తున్నారు. రీబు భూమి ఇచ్చిన రైతులకు 1200 గజాలు నివాస స్థలం , 250 గజాలు కమర్షియల్ ల్యాండ్ కేటాయిస్తూ ప్రభుత్వం సంబంధిత పత్రాలను రిజిస్ట్రేషన్ చేసింది. మొత్తం 54 వేల ప్లాట్లు రైతులకు రిటర్నబుల్గా ఇచ్చింది. ప్రస్తుతం రైతులు వీటిని విక్రయిస్తున్నారు. రాజధాని సమీపంలోని పెదకూరపాడు, సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, తాడికొండ, మంగళగిరి, పెదకాకాని తదితర మండలాల్లో కూడా గత రెండు నెలల కాలంలో పొలాలకు, స్థలాలకు 50 నుంచి వంద శాతం వరకు ధరలు పెరిగాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి

## గుంటూరులో రాయల్ఓక్ ఫర్నిచర్ ఆరంభం

గుంటూరు : భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్ ఓక్ ఫర్నిచర్, ఆంధ్రప్రదేశ్లోని గుంటూరులో తమ కొత్త స్టోర్ను ప్రారంభించింది. ఈ స్టోర్ వినియోగదారుల సంపూర్ణ ఫర్నిచర్ అవసరాలకు ఏకీకృత పరిష్కారంగా రూపొందించబడింది. కస్టమర్లు తమ కలల ఇంటిని సులభంగా సృష్టించుకోవడానికి అంతిమ గమ్యస్థానంగా ఇది ఉపయోగపడుతుంది. ఈ స్టోర్ ప్రారంభం, ఆంధ్రప్రదేశ్లో బ్రాండ్ యొక్క 15వ స్టోర్గా గుర్తించబడింది, ఇది గుంటూరు నివాసితులకు అద్భుతమైన అంతర్జాతీయ ఫర్నిచర్ ను ఎంచుకునే అవకాశం అందించటంతో పాటుగా తమ ఇళ్లను మరింత ఆకర్షణీయంగా మార్చుకునే అవకాశాన్ని అందిస్తుంది. రాయల్ ఓక్ ఫర్నిచర్ ఈ ప్రాంతంలో విలాసవంతమైన ఫర్నిచర్ కు పర్యాయపదంగా



మారింది. ఈ కొత్త స్టోర్ కస్టమర్లు తమ నివాస ప్రాంగణాలను సమూలంగా మార్చడానికి ఒక ప్రత్యేక మార్గంగా ఉపయోగపడుతుంది. ఈ ప్రారంభోత్సవం గురించి రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ సుబ్రమణ్యం మాట్లాడుతూ, "గుంటూరు వాసులకు హై-ఎండ్ ఫర్నిచర్ పీస్ లను పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ స్టోర్ మా కస్టమర్లకు అత్యుత్తమ మరియు అత్యంత విలాసవంతమైన ఆఫర్లను అందించాలనే మా ప్రయత్నాలను సూచిస్తుంది. గుంటూరు నుండి వచ్చే సందర్శకులందరూ స్టోర్లోని మా కంట్రీ కలెక్షన్ ద్వారా ప్రపంచాన్ని కనుగొంటారని మరియు వారి కలల గృహాలను వాస్తవంగా మార్చుకుంటారని మేము ఆశిస్తున్నాము. అంతేకాకుండా, ఫర్నిచర్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి మరియు దేశవ్యాప్తంగా ఉన్న మా వినియోగదారులందరికీ సేవలందించడానికి స్టోర్ మమ్మల్ని మరింత దగ్గర చేస్తుంది.." అని అన్నారు.

## వీడోల్ బ్రాండ్ అంబాసిడర్గా క్రికెట్ లెజెండ్ సౌరవ్ గంగూలీ

టైడ్ వాటర్ ఆయిల్ కో. (ఇండియా) లిమిటెడ్ కు చెంది, భారతదేశంలోని ప్రముఖ లూబ్రికెంట్ బ్రాండ్లలో ఒకటిగా వెలుగొందుతున్న వీడోల్, క్రికెట్ లెజెండ్ సౌరవ్ గంగూలీని తమ బ్రాండ్ అంబాసిడర్గా ఎంపిక చేసుకుంది. తమ బ్రాండ్ ఉనికిని మెరుగుపరచుకోవడానికి, భారతదేశం అంతటా దాని మార్కెట్ స్థానాన్ని పటిష్టం చేయడానికి వీడోల్ ప్రయత్నిస్తున్నందున ఈ భాగస్వామ్యం అత్యంత కీలకంగా నిలిచింది. బ్రాండ్ వీడోల్ కు 70కి పైగా దేశాలలోని మార్కెట్లలో దాదాపు శతాబ్దపు మహోన్నత వారసత్వాన్ని కలిగి ఉంది. అంతర్జాతీయంగా 'ప్రొఫెషనల్స్ ఛాయిస్'గా స్థానం పొందింది, వీడోల్ ప్రపంచవ్యాప్తంగా వర్క్షాప్లలో గణనీయమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. పరిశ్రమలో గౌరవం మరియు విశ్వసనీయత కలిగిన వీడోల్ ఆటోమోటివ్ ఆఫ్టర్మార్కెట్ (రిటైల్) మరియు సంస్థాగత ( విభాగాలు రెండింటికీ లూబ్రికెంట్స్ యొక్క సమగ్ర శ్రేణిని అందిస్తుంది. భారతదేశ వ్యాప్త కార్యకలాపాలతో , వీడోల్ భారతదేశంలోని ప్రముఖ లూబ్రికెంట్




బ్రాండ్లలో ఒకటిగా నిలవటం తో పాటుగా , 31 మార్చి 2024 నాటికి కార్యకలాపాల ద్వారా రూ. 1931 కోట్ల ఏకీకృత ఆదాయంతో ఉంది. టైడ్ వాటర్ ఆయిల్ కో (ఇండియా) లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరిజిత్ బసు మాట్లాడుతూ, "మా బ్రాండ్ అంబాసిడర్గా సౌరవ్ గంగూలీ లాంటి క్రికెట్ దిగ్గజం మాతో చేరినందుకు మేము సంతోషిస్తున్నాము. అతని నాయకత్వం, స్థిరత్వం మరియు దృఢ సంకల్పం లెజెండ్ యొక్క అంశాలు. ఈ రోజు మనకు తెలిసినట్లుగా టీం ఇండియా యొక్క గెలుపు ధోరణికి ఇది ఆకృతినిచ్చింది. నిజాయితీ మరియు ఆత్మవిశ్వాసం మీద స్థాపించబడిన, బ్రాండ్ సౌరవ్, పనితీరు మరియు చేరిక పరంగా వీడోల్తో బలంగా ప్రతిధ్వనించే విలువలను పెంచడానికి అందరికీ స్ఫూర్తినిస్తుంది మేము భవిష్యత్తులో ముందుకు నడిచేటప్పుడు ఈ భాగస్వామ్యం మాకు బలమైన ప్రేరణనిస్తుంది అనే నమ్మకం తో వున్నాము " అని అన్నారు. ఈ భాగస్వామ్యం గురించి సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ, "వీడోల్తో నా అనుబంధం శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు విశ్వసనీయత పట్ల నిబద్ధతను సూచిస్తుంది. వీడోల్ ఆటోమోటివ్ పరిశ్రమలో అధిక-నాణ్యత మరియు పనితీరును సూచిస్తుంది, నేను ప్రతి అంశంలో ఈ విలువలను ప్రతిబింబించడానికి అంకితభావంతో ఉన్నాను. నా పనిలో, మేమిద్దరం అందించే వాటిలో ఉత్తమమైన వాటిని ప్రదర్శిస్తూ, మా అభిమానులను ప్రేరేపించడానికి మరియు కనెక్ట్ చేయడానికి మేము ప్రయత్నిస్తాము" అని అన్నారు.

## అమెజాన్ ప్రైమ్ డేలో కిచెన్ మరియు అవుట్ డోర్స్

బెంగళూరు : 20 %డ% 21 జులై, 2024న ప్రారంభమయ్యే ప్రైమ్ డేతో మీ ఇల్లు, కిచెన్ మరియు అవుట్ డోర్ ప్రదేశాలను అప్ గ్రేడ్ చేయడానికి ఇది పరిపూర్ణమై సమయం. ఈ షాపింగ్ కార్యక్రమంలో బోరోసిల్, సెల్లో, డ్రీమ్, గోద్రేజ్, లైఫ్ లాంగ్ మరియు ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ పై కస్టమర్స్ ఉత్తేజభరితమైన డీల్స్ మరియు ఆఫర్స్ పొందవచ్చు మరియు ఎక్కువ ఖర్చు లేకుండా మీరు ఉండే ప్రదేశాన్ని మార్చవచ్చు. ప్రైమ్ సభ్యులు చిన్న, మధ్యస్థ వ్యాపారాలు, బ్లాక్ బస్టమర్ వినోదం మరియు ఇంకా ఎన్నో వాటి నుండి పెద్ద ఆదాలు, గొప్ప డీల్స్, కొత్త విడుదలలతో ఆనందాన్ని కనుగొనవచ్చు. సులభంగా వంట వండేలా చేసే నాజూకైన కిచెన్ ఉపకరణాలు నుండి మీ లివింగ్ రూమ్ ను మెరుగుపరిచే స్టైలిష్ ఫర్నిచర్, విశ్రాంతి మరియు వినోదం కోసం మన్నికైన అవుట్ డోర్ అవసరాలు వరకు అమెజాన్. ఇన్ పై ప్రతి ఒక్కరి కోసం ఏదో ఒకటి లభిస్తుంది. అమెజాన్ పే యూపీఐతో షాపింగ్ చేసే ప్రైమ్ కస్టమర్స్ రూ. 1000 కనీస కొనుగోలుపై రూ.100 అమెజాన్ పే క్యాష్ బాక్ గా పొందుతారు. చిన్న ఉపకరణాలు మరియు ఫర్నిచర్ కోసం హోమ్, కిచెన్ మరియు అవుట్ డోర్ కోసం షాపింగ్ చేసే కస్టమర్ ఉత్పత్తి నిర్దిష్టమైన అమెజాన్ పే రివార్డ్ కూపన్స్ రూ. 1000




క్యాష్ బాక్ తో 10% వరకు అదనంగా పొందవచ్చు. అమెజాన్ పే పేజీని సందర్శించడం ద్వారా కస్టమర్స్ ఈ షాపింగ్ రివార్డ్స్ సేకరించవచ్చు మరియు ప్రైమ్ డే నాడు షాపింగ్ చేయడం ద్వారా వాటిని రెడీమ్ చేసుకోవచ్చు. ప్రముఖ బ్రాండ్స్, చిన్న మరియు మధ్యస్థ వ్యాపారాలు, బ్లాక్ బస్టర్ వినోదం మరియు ఇంకా ఎన్నో వాటి నుండి ప్రైమ్ సభ్యులు భారీ ఆదాలు, గొప్ప డీల్స్, కొత్త విడుదలలతో ఆనందాన్ని గుర్తించడానికి సిద్ధంగా ఉండండి. ప్రైమ్ డే సమయంలో, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డ్స్ లు, ఎస్ బీఐ క్రెడిట్ కార్డ్స్ మరియు ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్స్ మరియు ఎస్ బీఐ క్రెడిట్ కార్డ్స్ పై ఈఎంఐ లావాదేవీలను ఉపయోగించి చేసిన చెల్లింపుపై 10% పొదుపుతో పెద్ద మొత్తాన్ని ఆదా చేయండి. మీ జీవితంలో ప్రతి ఒక్క రోజును మెరుగ్గా చేయడానికి అమేజాన్ ప్రైమ్ రూపొందించబడింది. ఎందుకంటే ఇది ఉత్తమమైన షాపింగ్, ఆదాలు, మరియు వినోదాన్ని ఒక సింగిల్ సభ్యత్వంతో కేటాయిస్తుంది. ఇంకా సభ్యులు కాలేదా? ఉచిత, వేగవంతమైన డెలివరీ,ప్రైమ్ వీడియోతో పురస్కారం-గెలిచిన మూవీస్ %డ% టీవీ షోస్ కు అన్ లిమిటెడ్ యాక్సెస్ వంటి ప్రైమ్ ప్రయోజనాలను ఆనందించండి. 100 మిలియన్ కు పైగా పాటలకు అపరిమితమైన యాక్సెస్ ను, అమేజాన్ మ్యూజిక్ తో ప్రకటనరహితమైన మరియు పాడ్ కాస్ట్ ఎపిసోడ్స్ కు యాక్సెస్ ఇచ్చింది, ప్రైమ్ రీడింగ్ తో 3,000కి పైగా పుస్తకాలు, మేగజైన్స్ మరియు కామిక్స్ కు ఉచిత పంపిణీ ఎంపిక, నెలవారీ ఉచిత-ఇన్ గేమ్ కంటెంట్ కు యాక్సెస్ మరియు ప్రైమ్ గేమింగ్ తో ప్రయోజనాలు పొందడానికి ఒక సంవత్సరం కోసం ప్రైమ్ ఏన్యువల్ లో రూ. 1499కి, ఒక సంవత్సరం కోసం ప్రైమ్ లైట్ లో రూ. 799కి, ఒక సంవత్సరం కోసం ప్రైమ్ షాపింగ్ ఎడిషన్ లో రూ. 399కి అమోజాన్. ఇన్ లో చేరండి.

## స్పీడ్ డెమన్స్ ఢిల్లీ యజమానిగా బాలీవుడ్ సెలబ్రిటీ అర్జున్ కపూర్

హైదరాబాద్ : ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్, భారతదేశంలోని మోటర్స్పోర్ట్ క్యాలెండర్లో ప్రీమియర్ ఈవెంట్, బాలీవుడ్ ప్రముఖుడు అర్జున్ కపూర్ యొక్క థ్రిల్లింగ్ జోడింపుతో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2024 సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఈ సహకారం బహుళ-సంవత్సరాల ఒప్పందం ప్రకారం ఢిల్లీ ఫ్రాంచైజీ, స్పీడ్ డెమన్స్ ఢిల్లీకి గర్వకారణమైన యజమానిగా మోటార్స్పోర్ట్ రంగంలోకి అర్జున్ ప్రవేశించడాన్ని సూచిస్తుంది.భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఇటీవల కోల్కతా జట్టును ఆవిష్కరించినప్పటి నుండి ఊపందుకున్న నేపథ్యంలో, ఇప్పుడు ఢిల్లీ జట్టు యజమానిగా అర్జున్ కపూర్ను స్వాగతించడానికి పండుగ సిద్ధంగా ఉంది. అర్జున్ కపూర్ యొక్క ముఖ్యమైన ఆసక్తితో, లీగ్ ఇప్పుడు ఇద్దరు ప్రముఖుల



యాజమాన్యంలోని ఫ్రాంచైజీలను కలిగి ఉంది. దాని విస్తరణ వ్యూహంలో ఈ ముఖ్యమైన పురోగతి అర్జున్ కపూర్కు రేసింగ్ పట్ల ఉన్న అభిరుచిని నొక్కి చెబుతుంది మరియు ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ యొక్క రాబోయే సీజన్లో ఉత్సాహం మరియు గ్లామర్ను పెంచుతుందని వాగ్దానం చేసింది. అర్జున్ కపూర్ ఉనికితో ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్లో స్పీడ్ డెమన్స్ ఢిల్లీ ఫ్రాంచైజీ గణనీయమైన ప్రభావాన్ని చూపేందుకు సిద్ధంగా ఉంది. మోటార్స్పోర్ట్స్ పట్ల అర్జున్ కపూర్కు ఉన్న వ్యక్తిగత అభిరుచి మా లక్ష్యంతో సంపూర్ణంగా సరిపోలడమే కాకుండా దానిని మెరుగుపరచడానికి శక్తివంతమైన ఉత్ప్రేరకంగా కూడా పనిచేస్తుంది. అతని ప్రమేయం ఔత్సాహికులతో నిశ్చయంగా ప్రతిధ్వనిస్తుంది, క్రీడలో కొత్త ఉత్సాహాన్ని మరియు నిశ్చితార్థాన్ని తీసుకువస్తుంది మరియు దేశవ్యాప్తంగా పెరుగుతున్న మోటార్స్పోర్ట్ అభిమానుల కమ్యూనిటీని ఆకర్షించడంలో మరియు ప్రేరేపించడంలో మాకు సహాయపడుతుంది" అనిఆర్పిఆర్ఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అఖిలేష్ రెడ్డి వ్యాఖ్యానించారు.

### శ్రీ ఎం ఆశ్రమంలో శ్రీ గురు మహావతార్

## బాబాజీ ఆలయ గ్రాండ్ ఓపెనింగ్



ఆదినాథ్ శ్రీ గురు బాబాజీకి అంకితం చేయబడిన అందమైన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక గురువు ఎం తన మదనపల్లి ఆశ్రమం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఇది ఆంధ్రప్రదేశ్ లో ఉంది. రోడ్డు, రవాణా మరియు రహదారుల మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ లాంఛనంగా ప్రారంభించిన ఈ ఆలయాన్ని, బాబాజీ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం ప్రజల కోసం తెరిచినట్లు ఎం ప్రకటించారు. ఈ ఆలయంలో బాబాజీ దీర్ఘ ఆలోచనతో రాతి గుహలో కూర్చున్నట్లుగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.మహావతార్ బాబాజీ అని కూడా పిలువబడే గురు బాబాజీని నాథ్ సంప్రదాయం ద్వారా సర్వోన్నతమైన వ్యక్తి యొక్క అభివ్యక్తిగా భావిస్తారు. ఆయన ప్రధాన శిష్యుడు మహేశ్వరనాథ్ బాబాజీ ఎం యొక్క గురువు. ఈ కష్ట సమయాల్లో మోక్షం లేదా విముక్తిని సాధించడానికి మార్గాలలో ఒకటిగా క్రియా యోగాను నేర్పించిన గొప్ప యోగిగా ఆయన అనేక విశ్వాసాలచే గౌరవించబడ్డాడు.పద్మ భూషణ్ ఎం, స్వయంగా అనుభవజ్ఞుడైన యోగి, ప్రపంచవ్యాప్తంగా ప్రయాణించి బోధిస్తాడు, క్రియా యోగాను కూడా నేర్పిస్తాడు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 4000 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ఆలయం గురు బాబాజీకి అంకితం చేయబడిన మొదటి అతిపెద్ద ప్రార్థనా స్థలం కావడం విశేషం.ఈ సందర్భంగా ఎం మాట్లాడుతూ, "ఈ బాబాజీ ఆలయం కుల మత భేదాలు లేకుండా అందరికీ తెరిచి ఉంటుంది. మీ హృదయంలో ఉన్న బాబాజీ, ఈ రోజు ఇక్కడ చేసిన ప్రాణ ప్రతిష్ఠ దీనికి సంకేతం". లలిత త్రిషతి మరియు సామవేదాల శ్రావ్యమైన శ్లోకాల మధ్య, శ్రీ యంత్రం మరియు బాబాజీ విగ్రహం రెండింటి యొక్క ప్రాణప్రతిష్ఠ.. శంఖాలు, నాదస్వరం శబ్దాల మధ్య ఘనంగా ముగిసింది. లోతైన ఆత్మపరిశీలన మరియు నిశ్శబ్ద చింతనతో ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగడానికి అన్ని తెగల ప్రజలను ఆలయం స్వాగతించింది. ఈ కార్యక్రమానికి భారతదేశం మరియు విదేశాల నుండి 2,000 మందికి పైగా భక్తులు హాజరయ్యారు. ఇందులో రిటైర్డ్ జస్టిస్ సునీల్ షుక్రే, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ మరియు అదనపు జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంతో వేడుకను ముగించారు. తదనంతరం అక్కడికి విచ్చేసిన వారికి ప్రసాదం పంచారు. ఎమ్ ఆశ్రమంలోని ఆలయం ఇప్పుడు అన్ని విశ్వాసాల సందర్శకులకు తెరిచి ఉంటుంది. ధ్యానం మరియు ఆధ్యాత్మిక సుసంపన్నత కోసం పవిత్ర స్థలంగా మారనుంది.

## ట్రయల్ ప్యాక్తో యెజ్డీ రోడ్స్టర్



దేశవ్యాప్తంగా ఉన్న మోటర్సైక్లింగ్ ఔత్సాహికుల కోసం యెజ్డీ రోడ్స్టర్పై ఉత్తేజకరమైన కొత్త ఆఫర్ను జావా యెజ్డీ మోటర్సైకిల్స్ ఆవిష్కరించింది. అసమానమైన పనితీరు, ఐకానిక్ స్టయిల్కి పేరొందిన యెజ్డీ రోడ్స్టర్ ఇప్పుడు స్టాండర్డ్ యాక్సెసరీగా రూ. 16,000 విలువ చేసే ట్రయల్ ప్యాక్తో పరిమిత కాలం పాటు లభిస్తుంది. ఇది యెజ్డీ రోడ్స్టర్ ఆకర్షణీయతను, ప్రయాణ అనుభూతిని మరింత పెంపొందించే విధంగా ఉంటుంది. భారతదేశంలో ప్రతీ సీజన్ ఒక రైడింగ్ సీజన్గానే ఉంటుంది. కొత్త మార్గాలను అన్వేషిస్తూ, సాహసోపేతమైన ప్రయాణాల కోసం విశాలమైన రహదారుల బాట పట్టడానికి ఉవ్విళ్లూరే రైడర్లకు అన్ని వేళలూ సదా అనువైనవిగానే ఉంటాయి. ప్రతి యెజ్డీ రోడ్స్టర్ కొనుగోలుపై ఇప్పుడు అదనపు భారం లేకుండా రూ. 16,000 విలువ చేసే ట్రయల్ ప్యాక్ కూడా లభిస్తుంది. రోడ్స్టర్ పనితీరును మరింత మెరుగుపర్చేలా ఈ సమగ్ర ప్యాక్ రూపొందించబడింది. తమ ప్రయాణం సాఫీగా, సురక్షితంగా సాగుతుందనే భరోసాతో రైడర్లు ఎటువంటి బాటలోనైనా ఆత్మవిశ్వాసంతో దూసుకెళ్లేందుకు ఇది తోడ్పడుతుంది. నగరపు వీధుల్లో తిరిగినా, హైవేల్లో దూసుకెళ్లినా, లేక ఆఫ్-రోడ్ అడ్వెంచర్లు చేసినా, రహదారి ఎలాంటిదైనా, ట్రిప్ ఎలాంటిదైనా యెజ్డీ రోడ్స్టర్కి ట్రయల్ ప్యాక్ దన్నుగా ఉంటుంది.

**ట్రయల్ ప్యాక్లో ఇవి ఉంటాయి:**

- శాడిల్ బ్యాంక్స్ ం శాడిల్ స్టే: సుదూర ప్రయాణాలైనా, షార్ట్ ట్రిప్లకైనా అవసరమైన వెంట తీసుకెళ్లేందుకు ఉపయోగకరం.
- రోడ్స్టర్ వైజర్ కిట్: మరింత సౌకర్యవంతమైన రైడ్ కోసం ఎదురుగాలి నుంచి రక్షణ కల్పిస్తుంది.
- హెడ్ల్యాంప్ గ్రిల్: హెడ్ల్యాంప్కు వ్యర్థపదార్థాల నుంచి రక్షణనిస్తుంది, ఆఫ్-రోడ్ అడ్వెంచర్లకు తప్పనిసరైనది.
- పిలియన్ బ్యాక్రెస్ట్: సుదూర ప్రయాణాల్లో ప్యాసింజర్కు సౌకర్యవంతంగా ఉంటుంది.
- క్రాష్ గార్డ్: రైడర్కు, బైక్కు అదనపు భద్రతను కల్పిస్తుంది.
- బైక్ కవర్: ఉపయోగించకుండా పక్కన ఉన్నప్పుడు వాతావరణ ప్రతికూల ప్రభావాల నుంచి మోటర్సైకిల్కు రక్షణ కల్పిస్తుంది.

## నగరంలో డెంగ్యూ కేసు పెరుగుతోంది

ఈ వర్షాకాలంలో డెంగ్యూ కేసుల రేటు పెరిగింది. ఈ డెంగ్యూ జ్వరం అనేది ప్రధానంగా వ్యాధి సోకిన ఏడిస్ దోమల కాటు వల్ల వ్యాపిస్తుందని ఇంటర్నల్ మెడిసిన్, అపోలో స్పెక్ట్రా హాస్పిటల్స్, హైదరాబాద్ లోని డాక్టర్ మల్లా దేవి వినయ ఆందోళన వ్యక్తం చేఉసారు. ,.తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కంటి నొప్పి, వికారం, వాంతులు, కీళ్ళు-కండరాల నొప్పి, చర్మంపై దద్దుర్లు, ఇంకా అప్పుడప్పుడు తేలికపాటి రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే, అవి ఆ వ్యక్తి డెంగ్యూతో



బాధపడుతున్నట్లు తెలిపే సూచనలు కనిపిస్తాయన్నారు.ఎవరిలోనైనా ప్లేట్లెట్ల సంఖ్య చాలా తక్కువకు పడిపోతే అప్పుడు డెంగ్యూ ప్రాణాంతకంగా మారవచ్చు. కాబట్టి, మీరు గాని లేదా మీ కుటుంబ సభ్యులలో ఎవరికైనా అలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అప్రమత్తమై చికిత్స తీసుకోవడం సరైనది. ఈ వ్యాధిని ముందుగానే గుర్తించి, సరైన చికిత్స తీసుకోవడం వల్ల తీవ్రమైన సమస్యల బారిన పడే ప్రమాదం తగ్గించవచ్చని తెలిపారు. ఆరుబయట ప్రదేశంలో ఉన్నప్పుడు, ముఖ్యంగా తెల్లవారుజామున ఇంకా సాయంత్రపు సమయాల్లో, దాఈఈటి , పికార్డిడిన్ లేదా నిమ్మ యూకలిప్టస్ నూనె ఉన్న దోమ వికర్షకాలను(రిపలెంట్స్) వాడాలన్నారాయె. పొడవైన చేతులు ఉన్న చొక్కాలు, ప్యాంటు ధరించడం వల్ల చర్మం బహిర్గతమవడం తక్కువగా ఉండేలా చేస్తే దోమ కాట్లను తగ్గించవచ్చని తెలిపారు. నిద్రపోయేటప్పుడు, ముఖ్యంగా చంటి పిల్లలు ఇంకా చిన్నపిల్లలకు మరియు మీకు దోమల నుండి రక్షణగా పురుగుల మందుతో కోటింగ్ చేసి, తయారు చేసిన దోమతెరలను వాడటం మంచిది. దోమలు పెరిగేందుకు అనుకూలమైన నీరు నిల్వ ఉంచే పాత్రలు సరిగ్గా కప్పబడి ఉండేలా చూసుకోవాలి తద్వారా దోమలు పెరిగే ప్రదేశాలు లేకుండా చేయొచ్చని తెలిపారామె.

## రూ.75,000 దాటిన గోల్డ్, రూ.లక్ష దాటిన సిల్వర్



ఫెడ్ రేట్ కట్ ఔట్లుక్ బలంగా మారడంతో అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ డిమాండ్ హై రేంజ్లో ఉంది, రేటు పెరుగుతోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,470 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో, ఈ రోజు 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 10 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ (22 కేరెట్లు) ధర 10 రూపాయలు, 18 కేరెట్ల బంగారం రేటు 10 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు 100 రూపాయలు పెరిగింది.

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండిరేట్లు** హైదరాబాద్ ) మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ? 75,010 వద్దకుబీ 22 క్యారెట్ల బంగారం ధర ? 68,760 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర ? 56,260 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో ? 1,00,600 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 1 0 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ? 75,010 వద్దకుబీ 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ? 68,760 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర ? 56,260 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర ? 1,00,600 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

### యుఏఈ ద్వారా ప్రపంచవ్యాప్తంగా

## అసోచామ్ వ్యాపార విస్తరణ

హైదరాబాద్ : అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా , షార్జా ప్రభుత్వం, యుఏఈ మరియు తెలంగాణా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ %డ% ఇండస్ట్రీ సహకారంతో, ప్రత్యేక బి2బి సమావేశాలకు పరిశ్రమ సభ్యులను ఆహ్వానించడం సంతోషంగా ఉంది. "యుఏఈ ద్వారా ప్రపంచవ్యాప్తంగా మీ వ్యాపారాన్ని విస్తరించడం." ఈ కార్యక్రమం జూలై 22 మరియు 23, 2024 తేదీలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు హోటల్ ఐటిసి కాకతీయ, 6-3-1187, బేగంపేట, హైదరాబాద్ %- % 500016లో జరుగుతుంది. అసోచామ్ ఆంధ్రప్రదేశ్ %డ% తెలంగాణా డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ మరియు యాక్సిస్ ఎనర్జీ గ్రూప్ సిఎండి శ్రీ రవి కుమార్ రెడ్డి కటారు, "యూరప్, ఆఫ్రికా మరియు మధ్య ఆసియాలో విస్తరించాలనే లక్ష్యంతో భారతీయ వ్యాపారాలకు యుఏఈ ఒక ప్రాధాన్య ఎంపికగా ఉద్భవించింది. ఎస్ఐసిపి జోన్ హైదరాబాద్ ఆధారిత పరిశ్రమల కోసం అనేక సినర్జీలతో వ్యూహాత్మక లాంచింగ్ ప్యాడ్ను అందిస్తుంది. ఈ సమావేశాలు పారిశ్రామికవేత్తలలో అవగాహన పెంచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా వారి వ్యాపారాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన సహాయాన్ని అందించడానికి రూపొందించ బడ్డాయి.భారతీయ కంపెనీలు తమ కార్యకలాపాలను విదేశీ మార్కెట్లలోకి ఎలా విస్తరించుకోవచ్చో మరియు మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, రష్యా మరియు యూరప్లలో తమ మార్కెట్ పరిధిని పెంచుకోవడానికి ఈ సమావేశం సహాయపడుతుందని అసోచామ్ రాష్ట్ర అధిపతి మచ్చా దినేష్ బాబు వివరించారు.

# రాబోయే మూడు రోజుల్లో భారీ నుండి... అతి భారీ వర్షాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: అల్పపీడనం ప్రభావంతో కోస్తాంధ్రలో రాబోయే మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్ర సంచాలకులు స్టెల్లా తెలిపారు. ఈ నెల 19న మరో అల్పపీడనం ఏర్పడుతుందన్నారు. రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు 1070, 112, 18004250101 లను సంప్రదించాలని సూచించారు. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, శ్రీసత్యసాయి తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో 44.75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# పట్టాలు తప్పిన చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్ ప్రెస్ రైలు

- నలుగురి మృతి.. 27 మందికి పైగా గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- స్పందించిన యూపీ సీఎం యోగి
- క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థన



గోండా: ఉత్తరప్రదేశ్లోని గోండా జిల్లాలో చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ ప్రయాణికుడు స్పాట్ లో మృతి చెందగా.. మరో ముగ్గురు ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారు. 27 మంది గాయపడ్డారు. క్షతగాత్రులకు వారికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్కు బయల్దేరిన రైలు గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వే స్టేషన్కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

ఈ ఘటనలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా.. మరో 27 మందికిపైగా గాయపడినట్లు స్థానిక మీడియా కథనాల సమాచారం. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. రైలు ప్రమాదం ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి అధికారులతో నిరంతరం ఆరా తీస్తూ సూచనలు ఇస్తున్నారు. సహాయక చర్యలు మరింత వేగంగా చేసేలా అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే క్షతగాత్రులకు తగిన చికిత్స అందించాలని సూచించారు. సీఎం ఆదేశాల మేరకు చుట్టుపక్కల జిల్లాల్లోని అన్ని ఆస్పత్రులు, సీహెచ్సీలు, పీహెచ్సీలను అలర్ట్ మోడ్లో ఉంచారు. ఎస్ డీఆర్ఎఫ్ బృందం కూడా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. యూపీ ప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం పరస్పరం టచ్లో ఉన్నాయి. రైలు ప్రమాదంపై సీఎం యోగి విచారం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎక్స్లో పోస్ట్లో ఇలా రాశారు, "గోండా జిల్లాలో జరిగిన రైలు ప్రమాదం చాలా బాధాకరమైనది, యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని మరియు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించాలని జిల్లా పరిపాలన అధికారులను ఆదేశించాం. వారికి సరైన చికిత్స అందిస్తాం. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని శ్రీరాముడిని ప్రార్థిస్తున్నాను." అని పేర్కొన్నారు.

# జమ్మూలో వరుస ఉగ్ర దాడులు

- స్పందించిన ప్రధాని మోడీ
- క్యాబినెట్ కమిటీతో సమీక్ష



ఢిల్లీ: జమ్మూకశ్మీర్లో ఇటీవల వరుసగా ఉగ్ర దాడులు కలవరపెడుతున్నాయి. వీటిని భారత సైన్యం దీటుగా ఎదుర్కొంటున్నప్పటికీ.. ప్రతిఘటనలో సైన్యంతో పాటు సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈనేపథ్యంలో భద్రతకు సంబంధించిన క్యాబినెట్ కమిటీతో ప్రధాని మోదీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హోం మంత్రి అమిత్ షా, రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్తోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరైనట్లు సమాచారం. దోడా జిల్లాలో తాజా ఉగ్ర కాల్పుల్లో ఇద్దరు జవాన్లు గాయపడిన కొన్ని గంటల్లోనే ప్రధాని అధ్యక్షతన ఈ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జమ్మూకశ్మీర్లో సరిహద్దు జిల్లాలైన కథువా, దోడాలో పలు ప్రాంతాలు వరుస దాడులతో ఉలిక్కి పడుతున్నాయి. గత 32 నెలల్లో జరిగిన దాడుల్లో దాదాపు 50 మంది భద్రతా సిబ్బంది సహా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. నాలుగు నెలల్లోనే ఐదు భారీ ఉగ్రదాడులు జరిగాయి. ఇటీవల జరిగిన దాడుల్లో ఆర్మీ కెప్టెన్తో సహా 12 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. మరో 10మంది సామాన్యులు చనిపోగా.. 55 మంది గాయపడ్డారు. సరిహద్దు జిల్లాల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు క్రియాశీలకంగా ఉన్నారనే సమాచారంతో భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్లతో వారిని మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి.

భారత్-పాక్ సరిహద్దులో తుపాకులు స్వాధీనం

పంజాబ్లోని భారత్ పాక్ అంతర్జాతీయ సరిహద్దు వద్ద నాలుగు చైనా తుపాకీలు, 50 రౌండ్ల పాకిస్థాన్ బులెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సరిహద్దు భద్రత సిబ్బంది ఉన్నతాధికారులు గురువారం వెల్లడించారు. ఈ రోజు ఉదయం 2.00 గంటలకు తర్న తరణ్ జిల్లాలో కల్సియాన్ గ్రామంలో సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా.. ఇవి లభ్యమైనవని పేర్కొన్నారు. వీటిని డ్రోనుల ద్వారా జార విడిచి ఉంటారని పేర్కొన్నారు.

# బీజేపీకి అఖిలేష్ బంపర్ ఆఫర్

- వంద మందిని తీసుకొచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి
- డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్కు పరోక్ష సలహా



లఖ్నవూ: ఉత్తరప్రదేశ్లోని బీజేపీ యూనిట్లో అంతర్గత విభేదాలు బయటపడుతున్న వేళ సమాజ్ వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ బీజేపీకి 'మాన్సూన్ ఆఫర్' ఇచ్చారు. వందమందిని తీసుకొచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్కు పరోక్షంగా సలహా ఇచ్చారు. లోక్సభ ఎన్నికల ఫలితాలు ఉత్తరప్రదేశ్లోని బీజేపీ యూనిట్లో చిచ్చు రేపాయి. పార్టీ హైకమాండ్ ఎంత వారించినా.. యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో భేదాభిప్రాయాలు బయటపడుతుండడం హాట్ టాపిక్ గా మారింది. కాషాయ పార్టీలో అంతర్గత విభేదాలు నెలకొనడంపై సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరోసారి స్పందించారు. బీజేపీకి 'మాన్సూన్ ఆఫర్' ఇచ్చారు. వందమందిని తీసుకొచ్చి.. ప్రభుత్వం ఏర్పాటు చేయండి" అంటూ 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ను ఉద్దేశిస్తూ ఈ పోస్టు చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని కాషాయ పార్టీ యూనిట్లో అంతర్గత పోరు ప్రజల సంక్షేమాన్ని దెబ్బతీస్తుందని విమర్శలు గుప్పించారు. రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించేవారు ఈ ప్రభుత్వంలో ఎవరూ లేరని ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో 80 సీట్లకు గాను భాజపా 33 మాత్రమే గెలుచుకున్న సంగతి తెలిసిందే. యోగి నేతృత్వంలో జరిగిన తప్పిదాలపై ఇటీవల పార్టీ నేతల భిన్న వ్యాఖ్యలతో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. ఈ క్రమంలోనే కేశవ్ పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాతో దిల్లీలో ఒంటరిగా భేటీ కావడంతో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు భూపేంద్ర చౌధరి సైతం నడ్డాతో విడిగా సమావేశమైనట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను తొలగించేందుకు కృషి చేయాలని ఆయనకు నడ్డా సూచించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం కావాలని పరోక్షంగా కేశవ్కు అఖిలేశ్ సూచించినట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# రాజీనామాకు సిద్ధమే కానీ.. హరీష్ మరో మెలిక!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చెప్పినట్లుగానే చేస్తే తాను రాజీనామా చేస్తానన్న సంచలన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు స్పందించారు. రుణమాఫీపై తాను చెప్పినట్లుగానే రాజీనామా చేస్తా కానీ రేవంత్ ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేయాలని మాజీ మంత్రి హరీశ్రావు సవాల్ విసిరారు. ఆగస్ట్ 15లోపు రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తే రాజీనామా చేస్తానని ఛాలెంజ్పై సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ హడావుడి చేస్తోంది. దీనిపై హరీష్ ఓ ప్రకటన రూపంలో కౌంటర్ ఇచ్చారు.

హరీష్ సంచలన ప్రకటన యథావిధిగా..

ఆగస్ట్ 15లోపు రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తానని ఛాలెంజ్ విసిరారని, ఆ సంగతేంటో ముందు చెప్పాలని సోషల్ మీడియాలో కాంగ్రెస్ హడావిడి చేస్తోంది. రైతు రుణమాఫీని ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, తమ చిత్తశుద్ధి నిరూపించుకుంటోందని, హరీష్ రావు రాజీనామా చేసి తన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఈ ప్రశ్నలకు హరీష్ తాజాగా సమాధానమిచ్చారు. తానిప్పటికీ రాజీనామా ఛాలెంజ్ కి కట్టుబడి ఉన్నానని, అయితే తాను చెప్పినట్టుగా కాంగ్రెస్ అన్ని హామీలు అమలు చేయాలన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు 13 హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు హరీష్ రావు. రైతు రుణమాఫీ సహా, అధికారంలోకి వస్తే 100 రోజుల్లోగా అమలు చేస్తామన్న హామీలన్నిటినీ నెరవేరిస్తే తాను తప్పకుండా రాజీనామా చేస్తానన్నారు హరీష్ రావు. ఆగస్ట్-15లోపు రుణమాఫీ పూర్తి చేయాలని, దానితోపాటు ఆరు గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తనకు పదవి ముఖ్యం కాదని, తన పదవి పోయినా ప్రజలకు న్యాయం జరిగితే అదే సంతోషమని అన్నారు హరీష్ రావు. తన ఛాలెంజ్ స్వీకరించి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేస్తే చాలన్నారు. కేవలం రైతు రుణమాఫీపైనే తాను మాట్లాడలేదని, హామీలన్నీ అమలు చేస్తేనే రాజీనామా అని చెప్పానని గుర్తు చేశారు.

# మళ్లీ తెరచుకున్న పూరీ రత్న భండార్

- బయటపడిన భారీ విగ్రహాలు
- చాలాకాలం కావడంతో నల్లబడిన విగ్రహాలు
- దీపాలు వెలిగించి హారతులిచ్చిన కమిటీ సభ్యులు



భువనేశ్వర్‌: ఒడిశాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం పూరీ జగన్నాథుడి రత్న భాండాగారంలో భారీ విగ్రహాలు బయటపడుతున్నాయి. చాలా కాలం గడవటంతో లోహ విగ్రహాలు నల్లగా మారిపోయాయి. విగ్రహాలకు దీపాలు వెలిగించి హారతులు ఇచ్చారు కమిటీ సభ్యులు. బయటపడిన విగ్రహాల విలువ లెక్కిస్తామని కమిటీ సభ్యులు చెబుతున్నారు. గత ఆదివారం తెరచిన రత్న భండాగ్ లోని కొన్ని విలువైన వస్తువులను తరలించడం సాధ్యం కాకపోవడంతో గురువారం మళ్లీ తెరిచారు. వాటిని తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్కు బదిలీ చేస్తున్నారు.

ఉదయం 9:51 గంటలకు పర్యవేక్షక కమిటీ సభ్యులు గుడిలోకి వెళ్లారు. వస్తువులను తరలించడం, పర్యవేక్షించడానికి ఒడిశా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. వీరంతా ఉదయం 9 గంటలకు ఆలయంలోకి ప్రవేశించి పునరావాస ప్రక్రియను ప్రారంభించారు. ఆలయంలోకి ప్రవేశించే ముందు పర్యవేక్షక కమిటీ చైర్మన్, ఒడిశా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ మీడియాతో మాట్లాడుతూ.. రత్నభాండార్ లోపలి గదిలో భద్రపరిచిన అన్ని విలువైన వస్తువులను తిరిగి తీసుకురావడానికి జగన్నాథుడి ఆశీర్వాదం తీసుకున్నట్లు చెప్పారు. రహస్య గదిని తెరవడంతో అందులోని సంపదను స్ట్రాంగ్ రూమ్లకు తరలించారు. ఆదివారం రహస్య గదిని తెరిచినా అప్పటికే సాయంత్రం కావడంతో సీల్ వేశారు. ఈ క్రమంలో ఆలయంలోకి భక్తులు ప్రవేశాన్ని నిలిపేశారు.

తరలింపు ప్రక్రియ వీడియో..

సంప్రదాయ దుస్తులు ధరించిన వ్యక్తులను మాత్రమే ట్రెజరీలోకి అనుమతిస్తున్నామని పూరీ కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వైన్ తెలిపారు. "విలువైన వస్తువుల తరలింపు ఇవాళ పూర్తి కాకపోతే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం పని కొనసాగుతుంది. మొత్తం ప్రక్రియను వీడియో తీస్తున్నాం" అని స్వైన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి ఆలయంలోకి వచ్చే భక్తుల ప్రవేశంపై ఆంక్షలు విధించారు.

46 ఏళ్ల తర్వాత..

46 ఏళ్ల తర్వాత పూరీ జగన్నాథ స్వామి ఆలయ రత్న భాండాగారాన్ని ఆదివారం మధ్యాహ్నం 1.28 గంటలకు తెరిచారు. మూడో గదిలోకి 11 మందితో ఉన్న బృందం ప్రవేశించింది. నిధి కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన పెట్టెలు, తాళం ఓపెన్ కాకుంటే తెరచేందుకు ప్రత్యేకమైన యంత్రాలను తీసుకెళ్లారు.

తాళం మాయంపై వివాదం..

2018లో రత్న భాండాగారం తాళం చెవి కనిపించకుండా పోవడం సంచలనం సృష్టించింది. ఈ తాళానికి డూప్లికేట్ మాత్రమే ఉంది. దీనిపై ఎన్నో అనుమానాలు వ్యక్తమయ్యాయి. రాజకీయంగానూ ఈ వ్యవహారం దుమారం రేపింది. జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటై దీనిపై విచారణ చేపట్టింది. అప్పటి నుంచి ఈ తాళం చెవి గురించి చర్చ జరుగుతూనే ఉంది. ఇటీవల ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ తాళం గురించి ప్రస్తావించడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది.

6 సంవత్సరాలుగా తాళం కనిపించకుండా పోయినా నవీన్ పట్నాయక్ సర్కార్ ఏమీ పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. తమిళనాడుకి ఈ తాళాన్ని పంపించారంటూ ఆరోపించారు. ఈలోగా ఎన్నికల ఫలితాలు వచ్చి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆలయంలో సంస్కరణలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. అందులో భాగంగానే రత్న భాండాగారాన్ని తెరిపించింది.

# నిబంధనలు పెట్టకుండా రుణమాఫీ చేయాలి

### ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఎన్నికలకు ముందు అన్ కండిషనల్గా రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పావో అలానే చేయాలి తప్ప అనేక రకాల నిబంధనలు పెట్టి అందరిని ఎగరగొట్టే ప్రయత్నం చేయొద్దు. 34 వేల కోట్ల రుణమాఫీ చేయాల్సిఉండగా ఏదో ఐదు ఆరు వేలకోట్ల రూపాయలు ఇచ్చి దాన్ని పండుగలాగా, ఏదో చారిత్రాత్మక దినం లాగా వర్ణించే పిచ్చి ప్రయత్నం చేస్తున్నారు. భారతదేశంలో రుణాలు ఎగవేతకు గురైన రైతులు ఎక్కడున్నారంటే తెలంగాణలో ఉన్నారు అనే అపకీర్తి గత ప్రభుత్వం తెచ్చిపెట్టింది. ఇవ్వాలున్నటువంటి ప్రభుత్వం భేషజాలకు పోకుండా అన్ కండీషనల్ గా రైతాంగానికి చెప్పిన విధంగా రుణమాఫీ చేసి, రైతులను రుణవిముక్తులను చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రైతు రుణమాఫీ

# దేశానికే ఆదర్శం కావాలి!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో రైతు రుణమాఫీ పథకం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంతడ్డి ప్రారంభించారు. తొలివిడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 వేల కోట్లు జమ చేశామని వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు సీఎం రేవంతడ్డి రుణమాఫీ చెక్కులు అందజేశారు. తెలంగాణ సచివాలయంలో గురువారం వీడియో కాన్ఫరెన్స్లో రైతులనుద్దేశించి మాట్లాడారు. ఈనెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఇప్పటికే బ్యాంకులకు ఆర్థికశాఖ నగదు జమ చేసిందని తెలిపారు. మూడు దశల్లో రుణాల మాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. రెండో విడత రుణమాఫీకి రూ.8 వేల కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో ఆగస్తు 15లోపు నగదు జమ చేస్తామని చెప్పారు. మూడో విడత రుణమాఫీకి రూ.15 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు వివరించారు. పాస్బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ దేశానికి తెలంగాణ మోడల్ ఆదర్శంగా ఉండబోతుందని ఉద్ఘాటించారు. ఎనిమిది నెలల్లో రుణమాఫీ హామీని నెరవేర్చి దేశంలోనే తలెత్తుకునేలా ఉన్నామని సీఎం రేవంతడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం..

కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైంది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. తొలి విడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ. తొలి విడత రైతుల ఖాతాల్లో 6,098 కోట్లు జమ చేస్తున్నాం. రైతుల అప్పులు రూ.2 లక్షల వరకు చెల్లిస్తామని హామీ ఇచ్చాం. రెండో విడతలో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ చేస్తాం. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తాం. మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తాం. ఆగస్టు 15లోగా రూ.2లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేస్తాం. రేషన్కార్డు ప్రామాణికంగా రుణమాఫీ చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. రుణమాఫీకి ప్రామాణికం పాస్ వుస్తకమే.. రేషన్కార్డు కాదు. గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసింది. ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజు డిసెంబర్ 9. తెలంగాణ కల సాకారం చేసిన సోనియా జన్మదినం డిసెంబర్ 9. డిసెంబర్ 9 అనేది మనందరికీ పండుగ రోజు అని సీఎం రేవంతడ్డి తెలిపారు.

# ఎమ్మెల్సీ కవితకు ట్రయల్ కోర్టు గ్రీన్ సిగ్నల్!




న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. జ్వరంతో బాధపడుతున్న ఆమెను మంగళవారం నాడు ఢిల్లీలోని ధీన్ దయాల్ ఆస్పత్రికి తరలించి సుమారు రెండు గంటలపాటు చికిత్స చేయగా కుదుటపడ్డారు. ఆస్పత్రి నుంచి మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. కాగా కవితకు వైద్య పరీక్షల కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# 2 లక్షల రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారి ఒక ప్రభుత్వం రూ.2లక్షల రుణ మొత్తాన్నీ మాఫీ చేయడం మీరు అందరూ ఈ రోజు చూస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్స్ సదస్సులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు తుమ్మల కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తనకు తెలిసి మీ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇది కనీవినీ ఎరుగని సందర్భమని అన్నారు. మేము ఈ పథకం ప్రకటించి ఒకేసారి మాఫీ చేస్తామని చెప్పినప్పుడు చాలా మంది బ్యాంకర్లు కు కూడా నమ్మకం కుదరలేదని దానికి కారణం కూడా లేక పోలేదని తుమ్మల అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం రెండు విడతలలో చేసిన రుణమాఫీని మీరు ప్రత్యక్షంగా చూశారు కావున నమ్మలేదని తుమ్మల అన్నారు. అనేక మంది బ్యాంకర్స్ కూడా పలు సందర్భాల్లో గత రెండు పర్యాయాలు అమలు చేసిన తీరుతో రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనం చేకూరలేదన్న అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తున్న 2లక్షల రుణ మాఫీ వంటి బృాఎహత్తర కార్యక్రమంలో మీరందరు కూడా భాగస్వామ్యులేనన్నారు. మా ప్రభుత్వం ఈ రుణ మాఫీ పథకాన్ని ఆగస్ట్ కల్లా పూర్తి చేయడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అన్న మాట ప్రకారం.. మొదటి విడతలో కుటుంబానికి లక్ష వరకూ ఉన్న పంట రుణాలన్నీ ఏకకాలంలో మాఫీ చేస్తున్నామని తుమ్మల పేర్కొన్నారు. 10,83,004 కుటుంబాలకు 6098.93 కోట్ల రూపాయలు ఈ రోజు వారి రుణఖాతాలలో జమ చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా బ్యాంకర్లు అందరికీ మా ప్రభుత్వం తరవున ఒకటే విజ్ఞప్తి చేస్తున్నట్టు తుమ్మల పేర్కొన్నారు. రైతు రుణాన్ని రెన్యువల్ చేసుకున్నట్లయితే వారికి నగదు రూపంలో ఖాతాలకు జమచేయబడిన మొత్తాన్ని చెల్లించాలని తెలిపారు. ఒకవేళ రైతు పంటరుణాన్ని బాకీ పడ్డట్లైతే వారికి ప్రభుత్వాలు విడుదల చేసిన మొత్తాన్ని రుణం కింద జమ చేసుకొని, కొత్త రుణాన్ని వెంటనే మంజూరు చేయాలని తుమ్మల సూచించారు. ప్రభుత్వం నుంచి పంట రుణమాఫీకి చెల్లించే మొత్తం రైతులకు తప్పకుండా చేరే బాధ్యత ప్రతి ఒక్క బ్యాంకు తీసుకోవాలి. ఆ విధంగా మీ శాఖలన్నింటికి అదేశాలు ఇవ్వాలని తుమ్మల సూచించారు. ప్యాక్సకి సంబంధించి డీసీసీబీలకి విడుదల చేసే మొత్తం ఒకటి లేదా రెండు రోజుల్లో సంబంధిత రైతుల ఖాతాలకు జమ చేయాల్సిందేనన్నారు. వచ్చే నెల రోజులు బ్యాంకులలో రద్దీని తట్టుకొనే విధంగా ఏర్పాట్లు చేసుకోండి. రుణాల రెన్యువల్, నగదు చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయించాలని సూచించారు. ఏ బ్యాంక్ అయినా ప్రభుత్వ ఉత్తర్వులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఈ ప్రభుత్వం ఎట్టిపరిస్థితులలోనూ ఉపేక్షించబోదని తుమ్మల అన్నారు.

## డీఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: డీఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ జరిగింది. పదిమంది నిరుద్యోగులు పిటిషన్ దాఖలు చేశారు. నిరుద్యోగుల తరఫున సీనియర్ అడ్వకేట్ రవిచందర్ వాదించారు. నోటిఫికేషన్కు పరీక్షకు మధ్య 4 నెలల సమయం మాత్రమే ఇచ్చారన్నారు. ఈ నాలుగు నెలల వ్యవధిలో పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు అనేక ఆందోళనలు చేశారని రవిచందర్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షను కూడా ఇదే రీతిలో నిర్వహించి అభ్యర్థులను గందరగోళానికి గురి చేశారన్నారు. నిరుద్యోగులు ఈ నాలుగు నెలల వ్యవధిలో అనేక పరీక్షలు రాశారన్నారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. జూన్ 3న టెట్ పరీక్షలు నిర్వహించారన్నారు. ప్రభుత్వం తరవున అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. పదిమంది కోసం 2.45 లక్షల మంది నిరుద్యోగులను బలి చేయలేమని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు డీఎస్సీకి దాదావు నాలుగు నెలల సమయం ఉందన్నారు. పరీక్షల కోసం లక్షల మంది నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యారన్నారు. పిటిషన్ వేసిన పదిమంది డీఎస్సీ ఎగ్జామ్ అప్లై చేశారా? అనిహై కోర్ట్ ప్రశ్నించింది. గ్రూప్ 1 తో పాటు డిఏవో పాటు డీఎస్సీ కి అప్లై చేశారని పిటిషనర్ల తరుపు న్యాయవాది వెల్లడించారు. డీఎస్సీ హాల్ టికెట్లు సబ్మిట్ చేయకపోవడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పదిమంది పిటిషన్ వేసి ఒకరు కూడా డీఎస్సీ హాల్ టికెట్ ను ఎందుకు సబ్మిట్ చేయలేదని ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 28కి హైకోర్టు వాయిదా వేసింది. అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఆగస్ట్ 5కి ముగియనున్నాయి.



# పదవులు.. రాజీనామాలు నాకేం కొత్త కాదు!

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ వ్యవహారంపై గత కొన్ని రోజులుగా ఇద్దరి మధ్య సవాళ్ల పర్వం నడుస్తోంది. అనుకున్నట్లుగానే రేవంతడ్డి ఆగస్టు కంటే ముందే రుణమాఫీ చేసి చూపించారు. రుణమాఫీ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుల మధ్య గత కొన్ని రోజులుగా సవాళ్ల పర్వం నడుస్తోన్న సంగతి తెలిసిందే. ముందుగా చెప్పినట్లుగానే రేవంతడ్డి ఆగస్టు కంటే ముందే రుణమాఫీ చేసి చూపించారు. ఈ క్రమంలో హరీశ్రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ నుంచి పెద్దఎత్తున డిమాండ్లు వస్తున్నాయి. మరోవైపు సోషల్ మీడియా వేదికగా కూడా ఈ రాజీనామాపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఎట్టకేలకు హరీష్ స్పందించారు. రాజీనామాకు సిద్ధమేనని అంటూ మరికొన్ని విషయాలు ప్రస్తావిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.

**ఇదీ నా చరిత్ర! :**

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది తమరు. కొడంగల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, వెన్నుచూపి పారిపోయింది తమరు. రేవంత్ రెడ్డి గారు, నిరంతరంగా పారిపోయిన చరిత్ర నీది, అనునిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది. పదవుల కోసం మీరు పెదవులు మూసుకొని కూర్చుంటే, మంత్రి, ఎమ్మెల్యే పదవులను సైతం తృాణ ప్రాయంగా భావించి రాజీనామా చేసిన చరిత్ర నాది అని హరీష్ రావు స్పష్టం చేశారు.

**నాకేం కొత్త కాదు..!**

నాకు పదవులు కొత్త కాదు, రాజీనామాలు కొత్త కాదు. ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు నా వల్ల మంచి జరుగుతుంది అంటే నేను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేయడానికైనా వెనుకాడను. మరోసారి చెబుతున్నా.. ఆగస్ట్ 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ రూ. 2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు (అందులోని 13హామీలు) సంపూర్ణంగా అమలు చేసి చూపించు. నేను రాజీనామాకు సిద్ధం. చేయని పక్షంలో నువ్వు సిద్ధమా..? అని రేవంత్ రెడ్డికి మరోసారి హరీష్ సవాల్ విసిరారు.

# రాజీనామా అడగం...

**మీరెలాగు పారిపోతారు : హరీశ్‌రావుపై రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 'రైతులకు రుణమాఫీ చేశామని, అయినా మేం రాజీనామా చేయమని అడగడం లేదు. ఎందుకంటే మీరు ఎలాగూ పారిపోతారని మాకు తెలుసు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును ఉద్దేశించి అన్నారు. రూ. 1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మీలాంటి బూటకపు మాటలు గాంధీ కుటుంబం ఇవ్వదని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు.

**11.50 లక్షల రైతుల ఖాతాల్లోకి నిధులు :** ఈరోజు రుణమాఫీ నిధులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ చేసింది. రూ. 1 లక్ష వరకు రుణం ఉన్న వారికి నిధులు జమ చేసింది. రైతు ఖాతాల్లోకి రూ. 7 వేల కోట్లు జమ చేసింది. ఈ నెలాఖరు లోపు లక్షన్నర రూపాయల వరకు రుణమాఫీ చేయనుంది. ఆగస్ట్ దాటకముందే రూ. 2 లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేయనుంది.

# ఈ నిధులను రుణమాఫీకే వినియోగించాలి

- ఇతర అప్పులకు జమ చేయవద్దు : భట్టివిక్రమార్క
- ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాంకర్లకు సూచన
- రూ.2 లక్షలకు పైగా రుణం ఉంటే ఆపై మొత్తాన్ని రికవరీ చేసుకోవాలని సూచన
- ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేశామన్న ఉపముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రుణమాఫీకే వినియోగించాలని, ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయవద్దని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ. 31 వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు.

ఆగస్ట్ నెల రాకముందే రుణమాఫీ కింద రూ. 31 వేల కోట్లను విడుదల చేస్తామన్నారు. ఈరోజు 11 లక్షలకు పైగా రైతులకు రూ. 6 వేల కోట్లు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలోనె రెండో దఫా రూ. 1.50 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. ఆ తర్వాత రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రూ. 2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగతా సొమ్మును రికవరీ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే రూ. 2 లక్షలతో కలిపి మొత్తంగా ఏ రైతూ బ్యాంకులకు అప్పు ఉండకూడదన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, తాను రైతు రుణమాఫీ గ్యారెంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తు.చ తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నామన్నారు. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర అన్నారు. కార్పోరేట్ బ్యాంకింగ్ చరిత్రలోనూ ఇంతలా ఒకేసారి జరగలేదన్నారు.

# కుక్కల దాడి ఘటనపై హైకోర్టులో విచారణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాల ప్రక్రియ నిర్లక్ష్యానికి గురైందని.. ఆ ప్రభుత్వం అనుసరించిన తప్పుడు విధానాలతో వివాదాలు కోర్టులకూ చేరాయని కాంగ్రెస్ నేతలు ముందు నుంచి చెబుతూ వస్తున్నారు. లీకేజీలు, పరీక్షల నిర్వహణలో లోపాల వల్ల పలు పరీక్షలు రద్దయ్యాయి. దీంతో.. నిరుద్యోగుల్లో అపనమ్మకం నెలకొంది. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కారు ఆ అపనమ్మకాన్ని పోగొట్టేలా చర్యలు తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. నిరుద్యోగుల్లో భరోసా కల్పించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జాబ్ క్యాలెండర్ను విడుదల చేయనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు టీజీపీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి, కొత్త పాలక మండలిని నియమించింది.

# చరిత్రకారుడు సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చరిత్రకారుడని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, వచన కుమార్, వెంకటరమణ, డా. లింగం యాదవ్, రామచంద్ర తదితరులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులను ఆదుకోవాలని సదుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చి మాట తప్పకుండా రుణమాఫీని చేయడం చరిత్రలో సుస్థిరమన్నారు. అదేవిధంగా ఈ కార్యాన్ని ముందుకు నడిపిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చరిత్రకారులని స్పష్టం చేశారు. మాట ఇచ్చి నిలబెట్టుకున్న నేతగా సీఎం రేవంత్ రెడ్డి దేశ రాజకీయాల్లో మరెక్కడ లేనివిధంగా రుణమాఫీని అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. రైతులకు సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసి రెండు లక్షల రూపాయలు గతంలో మరెన్నో లేని విధంగా మాఫీ చేస్తే ప్రతిపక్షాలు కోడుగుడ్డు మీద ఇక పీకిన చందంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. ప్రతిపక్షాలు తమకు వచ్చినట్లు మాట్లాడితే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికల్లో వారికి డిపాజిట్లు కూడా రావాలని ఈ సందర్భంగా డాక్టర్ సత్యం శ్రీరంగం స్పష్టం చేశారు.

# నిరుద్యోగులను మోసం చేయం.. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నిరుద్యోగులు కోరుకునే విధంగా సానుకూలమైన ప్రకటన వచ్చే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తెలిపారు. బేగం పేట టూరిజం ప్లాజాలో నిరుద్యోగులతో గురువారం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, చరణ్ కౌశిక్, లోకేష్ యాదవ్ , బలలక్ష్మి, చెనగని దయాకర్, ఇతర ముఖ్యనాయకులు భేటీ అయ్యారు. నిరుద్యోగుల డిమాండ్లపై నేతలు చర్చించారు. నిరుద్యోగులు చెప్పిన సమస్యలు విన్నామని అన్నారు. అయితే అ రోజు యువకులు మరొకసారి డీఎస్సీ కంటే ముందు టెట్ నిర్వహించాలని కోరారని

నిరుద్యోగులు చెప్పిన సమస్యలను పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి రేవంతడ్డి దృష్టికి తీసుకుని వెళ్తామని అన్నారు. ముఖ్యంగా డీఎస్సీ –గ్రూప్ 2 పరీక్షకు మధ్య తక్కువ వ్యవధి ఉందని తెలిపారు. ఇది లూడా ఉదేశపూర్వకంగా ఇచ్చిన డేట్స్ కాదని చెప్పారు. గతంలో డీఎస్సీ పరీక్షలు మే –జూన్ నెలలో ఉండేవని అన్నారు.

40 ఏళ్లలో ఎవ్వరూ ఇంత సాహసం చేయలేదు..

నిరుద్యోగుల కోరిక మేరకే అ రోజు టెట్ నిర్వహించామని తెలిపారు. అయితే అప్పటికే టీజీపీఎస్సీ పరీక్షలకు డేట్స్ ఇవ్వడంతో డీఎస్సీ –గ్రూప్ 2 పరీక్షలు వారం వ్యవధిలోనే వచ్చాయని వివరించారు. ఇది న్యాయమైన డిమాండ్ కాబట్టి..తాను ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వారి సమస్యను విన్నామని సీఎం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. గ్రూప్ 2 పరీక్షల పై ఇక సానుకూలమైన ప్రకటన వచ్చేలా చూస్తామని అన్నారు. ఇక మిగితా సమస్యలు కూడా నిరుద్యోగుల తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. రానున్న రోజుల్లో ఎలాంటి సమస్యలు రాకుండా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో 80 వేల పుస్తకాలు చదివిన వ్యక్తి తో బీజేపీ నాయకులతో చర్చించి నిరుద్యోగులకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. అసెంబ్లీలో అందరి ముందు కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి చాటుకునే విధంగా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఉద్ఘాటించారు. ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఖాళీ ని భర్తీ చేసి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా నిరుద్యోగులను మోసం చేయమని.. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీతో గాంధీభవన్‌లో సంబురాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెలివేరిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గాంధీ భవన్ లో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని భారీగా సంబరాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి అధికారంలోకి రాగానే మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ మేలు జరుగుతుంటే ప్రతిపక్షాలకు నచ్చడం లేదని ఏదో తిరకాసు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకునే పరిస్థితిలో ఉన్నారని భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీలను విమర్శించారు. ఫిషేర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో రూ.2 లక్షల రుణమాఫీ

**రేవంత్ నాయకత్వంలో సాధ్యమైంది!: పోచారం శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతును మాకు రెండు లక్షలు చేయడం చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతుల జీవితాల్లో ఇంత వరకు జరగని సంఘటన జరుగుతోందని వ్యాఖ్యానించారు. దేశ చరిత్రలోనే ఒకేసారి రూ. 31 వేల కోట్లు మాఫీ చేయడం ఇదే మొదటిసారి అని వ్యాఖ్య అందుకే సంబురాలు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఒకేసారి రూ. 2 లక్షల రుణమాఫీ ఎప్పుడూ జరగలేదని, ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యమైందని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన కామారెడ్డి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ... దీనిని (రుణమాఫీ) గొప్ప సంఘటనగా అభివర్ణించారు. రైతుల జీవితాల్లో ఇంత వరకు జరగని సంఘటన ఇప్పుడు జరుగుతోందన్నారు. తాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రూ. 1 లక్ష వరకు రుణాలు మాఫీ చేశామని, అదీ రూ. 25 వేల చొప్పున నాలుగు విడతలుగా చేశామన్నారు. అందుకు ఆరోజు రూ. 16 వేల కోట్లు ఖర్చయిందన్నారు. 2018లో రెండో విడతలో రూ. 20 వేల కోట్ల రుణాలు ఉంటే రూ. 12 వేల కోట్లు మాఫీ చేసినట్లు చెప్పారు. మరో రూ. 8 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు.

# రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారు : కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రుణమాఫీ పేరిట ప్రభుత్వం తెలంగాణ రైతులను మోసం చేస్తోందని విమర్శ రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధులను రుణమాఫీకి మళ్లించారన్న కేటీఆర్ అర్హులైన వారందరికీ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు చేశారు. గురువారం ఆయన ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై మండిపడ్డారు. రుణమాఫీ పేరిట రేవంత్ ప్రభుత్వం మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందన్నారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచి రూ. 7 వేల కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారన్నారు. రైతుబంధు డబ్బుల నుంచి కొంత విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారని మండిపడ్డారు. 40 లక్షలకు పైగా రైతులు రూ. 1 లక్ష రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేశారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ ప్రభుత్వం, రుణమాఫీతో పోలిస్తే పావువంతు రైతులకే అర్హత కల్పించారన్నారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం లక్ష లోపు రుణాలను మాఫీ చేయడానికి రూ. 16,144 కోట్లు వెచ్చించిందని, దీంతో 35 లక్షల మంది వరకు రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. 2018లో 37 లక్షల మందికి 19 వేల కోట్లకు పైగా మాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, అర్హులైన వారందరికీ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బియ్యం దందా చేస్తే జైలుకు పంపుతాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రేషన్ బియ్యం దందా చేసే అక్రమార్కుల ను పి డి యాక్ట్ వేసి జైలు కు పంపడం ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టి మాచన రఘునందన్ స్పష్టం చేశారు. గురువారం నాడు ఆయన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చాటుగా నిర్వహిస్తున్న ముఠా గుట్టు ను రట్టు చేశారు. ఈ సందర్భగా రఘునందన్ మాట్లాడుతూ..

శంషాబాద్ నుంచి మామిడి పల్లి మార్గం లో గత కొంత కాలంగా ఆర్బాజ్,ఇంతియాజ్ అనే వ్యక్తులు, మరికొందరు సాయం తో రేషన్ బియ్యం అధిక ధర కు సేకరించి అత్యధిక ధరకు విక్రయిస్తున్నారు. దీంతో విశ్వసనీయ సమాచారం మేరకు ఈ రహస్య స్థావరం పై దాడి చేసి 5 నిందితులను అదుపులోకి తీసుకుని శంషాబాద్ పోలీసులకు అప్పగించినట్టు రఘునందన్ వెల్లడించారు. వీరిపై పి డి యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి జైలు కు పంపుతామని రఘునందన్ తెలిపారు. ఓ ద్విచక్ర వాహనాన్ని,పెద్ద ఎత్తున నిల్వ చేసిన రేషన్ బియ్యం ను స్వాదీనం చేసుకున్నట్టు చెప్పారు.

# హరీష్ రావును రాజీనామా చేయాలని అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు

**బిఆర్ఎస్ నేత దేవి ప్రసాద్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆరు గ్యారంటీల ను వంద రోజులలో అమలు చేస్తామని, రెండు లక్షల వరకు సంపూర్ణ రుణ మాఫీ రైతులందరికి డిసెంబర్ 9 నా అమలు చేస్తామని అధికారం లో కి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను వంచించింది. 6 గ్యారెంటీ లని మొదటి అసెంబ్లీ సెషన్ లో నే చట్ట బద్దత కల్పిస్తాం అని మాట ఇచ్చిన రాహుల్ గాంధీ మాటలు బుట్ట దాఖలు అయినాయి. 7 మాసాలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు కాలేదు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్ట్ 15 లో గా అమలు చేస్తామని మరో సారి ప్రజలను మోసం చేసే ప్రయత్నాన్ని మాజీ ఆర్థిక మంత్రి హరీష్ రావు ప్రజల పక్షం వహించి ఆరు గ్యారెంటీ ల తో పాటు 2 లక్షల రుణ మాఫీ చేయాలని లేకపోతే సీఎం రాజీనామా చేయాలని అమలుచేస్తే తాను రాజీనామా చేస్తామని ప్రకటించడం జరిగింది. ఆ నాడు చాలెంజ్ కు ముందు కు రాని ముఖ్య మంత్రి ఆ చాలెంజ్ వల్ల అనివార్యంగా నేటికీ కేవలం ఒక లక్ష వరకు కొందరికి మాత్రమే 6000 వేల పైచిలుకు కోట్లు వేసి కాంగ్రెస్ సంబరాలు జరుపుకోవడం హాస్యాస్పదం. ఇంకా 25 వేల కోట్ల రుణ మాఫీ, 6 గ్యారంటీలు సంపూర్ణంగా అమలు చేయకుండా హరీశ్ రావు గారిని రాజీనామా చేయాలని సీఎం తో పాటు ఇతర నాయకులు డిమాండ్ చేయడం ప్రజా పక్షంగా నిలబడే హరీష్ రావు పట్ల వారికి ఉన్న అక్కసు తెలియ చేస్తుంది. అనేక సార్లు తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పదవులకు రాజీనామా చేసిన చరిత్ర బీఆర్ఎస్ చరిత్ర అని, ఇప్పటికైనా ఎదురు దాడి ఆపి ప్రజలకిచ్చిన హామీలు ఎలాంటి కోతలు లేకుండా అమలు చేసే ప్రయత్నం చేయండి.

# ఏం సాధించారని కాంగ్రెస్ సంబరాలు జరుపుకుంటోంది?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రబీ, ఖరీఫ్లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ డ్రామా అని విమర్శించారు. రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ సంబరాలు చేసుకోవడం విడ్డూరమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారో చెప్పాలన్నారు. రబీ, ఖరీఫ్లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? అని ఎద్దేవా చేశారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? అని నిలదీశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ రుణమాఫీ డ్రామా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రబీ, ఖరీఫ్ సీజన్లో రైతులకు, కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. రైతు భరోసా సదస్సుల పేరుతో జాప్యం చేస్తూ రైతులను అరిగోస పెడతారా? అన్నారు.

# జనసేన కార్యకర్తలను ఆదుకుంటాం

**జనసేన అధినేత నాగబాబు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: క్రియాశీల కార్యకర్తలు ఆపదలో ఉన్న వారిని జనసేన పార్టీ ఆదుకుంటుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు అన్నారు. గురువారం తెలంగాణ జనసేన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో క్రియాశీల సభ్యత్వం తీసుకుని ప్రమాదంలో మరణించిన ప్రమాదంలో గాయపడిన వారికి భీమ పథకం ద్వారా సహకారం అందించారు. జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి కొణిదల నాగేంద్రబాబు చేతులమీదుగా చెక్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వాటిలో పనిచేస్తూ ప్రమాదంలో గాయపడిన, ఒకవేళ చనిపోయిన వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్ పల్లి కంటెస్టెండ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్, ప్రచార కమిటీ కరీంనగర్ అధ్యక్షుడు సాగర్, దామోదర్ రెడ్డి, వీర మహిళ అధ్యక్షురాలు కావ్య మండపాక,శిరీష పాల్గొన్నారు.

# కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వెంటనే సమగ్ర కులగణన చేసి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్ల సమీక్షిస్తూ మాజీ మంత్రి, పెద్దలు జానారెడ్డి సలహాలు తీసుకోవాలంటూ అదేశించడాన్ని రాజారాం తప్పుపట్టారు. కులగణన విధివిధానాల కోసం సామాజిక శాస్త్రవేత్త ఓయూ రిటైర్డ్ ప్రొ. ఎస్. సింహాద్రి, న్యాయ కోవిధులైన మాజీ న్యాయమూర్తులు జస్టిస్ చంద్రకుమార్, జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవుల నేతృత్వంలో నిపుణుల కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వివిధ బీసీ, కుల సంఘాల నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ కులగణన చేయకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నట్టు మాటల్లోగాని, చేతల్లోగాని కనిపించడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడూ నెలలు అవుతున్నా సీఎం రేవంత్ రెడ్డి కులగణనను ఏనాడు పెద్దగా పట్టించుకోలేదని మండిపడ్డారు. మొక్కుబడిగా శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టి, చేతులు దులువుకున్నారే తప్ప, ప్రణాళిక బద్ధంగా ఒక కార్యాచరణకు పూనుకోలేదని రాజారాం యాదవ్ ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే ఎన్నికలకు వెళ్లాలనే వ్యూహంతో ఉన్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వైఖరి వల్ల బీసీల రాజకీయ అవకాశాలకు తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం వుందని రాజారాం ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దలు జానారెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే స్థానిక సంస్థలలో బీసీలకు ఉన్న 33 శాతం రిజర్వేషన్ లు, 22 శాతానికి పడిపోయాయని అన్నారు. దీనికి పెద్దలు జానారెడ్డి కూడా ప్రధాన కారకుడని నాడు అనేక ఆరోపణలు వచ్చాయని అన్నారు. అలాంటి వ్యక్తి నుంచి సలహాలు తీసుకోవడం తమకు ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. స్థానిక సంస్థలలో బీసీలను రాజకీయ అవకాశాలకు దూరం చేసిన పాపం కాంగ్రెస్ పార్టీదేనన్నారు.

మరోవైపు ఓటర్ లిస్టు ఆధారంగా కులగణన చేద్దామని చెబుతున్నారని, కుల అస్తిత్వ ప్రస్తావన లేని ఓటర్ లిస్ట్ ఆధారంగా కులగణన ఎలా చేస్తారని ప్రశ్నించారు. అశాస్త్రీయంగా కులగణన చేసి, న్యాయపరమైన చిక్కుల్లోకి నెట్టి, బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకోవాలనే కుట్ర కనిపిస్తోందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుందని అన్నారు. కాబట్టి.. సమగ్ర కులగణన చేయకుండా ఉండడం కోసం దారులు వెతకడం మానేసి, తక్షణమే దానికోసం విధివిధానాల రూపొందించాలని. విధి విధానాల రూపకల్పన కోసం ఒక నిపుణుల కమిటీ వేయాలని. ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఏర్పడకుండా బీహార్, కర్ణాటక లాంటి రాష్ట్రాలను మోడల్ గా తీసుకొని, తక్షణమే సమగ్ర కులగణన జరపాలని రాజారాం యాదవ్ డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా మీనమేషాలు లెక్కించకుండా వెంటనే కులగణనకు పూనుకోవాలని హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్లు డిమాండ్ చేశారు.

కనీసం ఎంపీటీసి, జడ్పిటీసి, మున్సిపల్ పదవులు ఇస్తారా లేదా అనేది బీసీ సమాజానికి ఆందోళనగా ఉందన్నారు. పదేపదే మీ సామాజిక వర్గానికి పదవుల పందేరం చేస్తూ.. బీసీ సమాజాన్ని అవమానిస్తున్నది మీరు కాదా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు. బీసీల పట్ల, నిరుద్యోగుల పట్ల అహంకారపూరితంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.

కులగణనపై ప్రభుత్వం తక్షణమే ఒక స్పష్టమైన వైఖరి తీసుకోకపోతే త్వరలోనే బీసీ జనసభ, వివిధ బీసీ, కుల సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని బత్తుల సిద్దేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు భక్తుల సిద్దేశ్వరులు, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు, సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి వీకే గౌడ్, అడ్వకేసు అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, బీసీ ఆజాది సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, హిందూ మహాసభ రాష్ట్ర నాయకులు దుబకోట ఆంజనేయులు, విద్యార్థి నిరుద్యోగ సమైక్య సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు, ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ టైంలో ఎక్కువ అవినీతికి పాల్పడ్డది కాంగ్రెస్ ప్రభుత్వం

**బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో అత్యంత తక్కువ టైం లో అత్యంత ఎక్కువ అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బిజెపి రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఆరోపించారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని శాఖల్లో మంత్రులు పదేళ్ల దాహాన్ని తీర్చుకునేలా అవినీతికి పాల్పడుతుంటే స్వయంగా సీఎం సైతం ఆర్ ట్యాక్స్ తో అడ్డగోలుగా దోచుకుంటున్నారు. నాటి బీఆర్ఎస్ పాలననే ఫాలో అవుతున్న రేవంత్.. మత్స్యకారులను పూర్తిగా మర్చిపోయారు. వానలతో చెరువుల నిండుతున్న రేవంత్ చేప పిల్లల పంపిణీ ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. భారీ, మధ్యతరహా, చిన్న రిజర్వాయర్లలో 80– నుంచి 100 మి.మీ. సైజు చేప పిల్లలను విడుదల చేయనున్నారు.

చేప పిల్లల సైజు, ప్రతిపాదిత ధరను ఆఫీసర్లు ఖరా రు చేశారు. పెద్ద సైజు ఫిష్ సీడ్ను రూ. 1.63 చొప్పున ధరకు సేకరించాలని ప్రతిపాదించారు. అదే విధంగా సీజనల్ వాటర్ బాడీస్లో 35– నుంచి 40 మిల్లీ మీటర్ల సైజు చేప పిల్లలు విడుదల చేయనున్నారు. ఈ సైజు చేప పిల్లకు 61 పైసల చొప్పున ధరను ప్రతిపాదించారన్నారు. టెండర్ల ద్వారా సేకరిస్తున్న వాటిలో 60 శాతం తెలంగాణలోని వరంగల్, జగిత్యాల, నల్గొండ, కరీంనగర్, వనపర్తి, గద్వాల, నారాయణపేట్ ఏరియాల్లోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాల నుంచి సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. మిగతా 40 శాతం ఏపీలోని కేంద్రాల నుంచి సేకరిస్తున్నామని అంటున్నారు. కానీ కొందరు వ్యాపారులు తెలంగాణ కేంద్రాల పేరిటే టెండర్లు దక్కించుకున్నా.. 70 నుంచి 80 శాతానికిపైగా ఫిష్ సీడ్ ను మాత్రం ఏపీలోని ఏలూరు, కైకలూరు, భీమవరం నుంచే సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.



# విశ్వంలో భారతీయ వనిత స్వరం

**చట్టసభలకు ఎన్నికవుతున్న భారతీయ సంతతి మహిళలు**

**యూకే, అమెరికా, న్యూజిలాండ్, కెనడా వంటి దేశాల్లో చట్టసభలకు ఎన్నిక**

**అమెరికా రాజకీయాల్లో కీలకంగా మారిన కమలా హారిస్, ఉషా చిలుకూరి**

**యూకే పార్లమెంటులో 15 మంది - బ్రిటన్ ప్రతిపక్ష నేతగా ప్రీతి పటేల్?**

**ప్రపంచ రాజకీయ యవనికపై నేడు భారతీయ మూలాలు కలిగిన మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఒకవైపు భారత్లో చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కోసం ఇంకా ఎదురుచూస్తున్న మహిళలు విదేశీ రాజకీయాల్లో మాత్రం సత్తా చాటి తమను తాము నిరూపించుకుంటున్నారు. అమెరికా, యూకే, కెనడా, న్యూజిలాండ్, ఇలా అనేక దేశాల్లో భారతీయ మూలాలు కలిగిన మహిళలు ప్రజల మన్ననలు పొంది చట్టసభల్లో అడుగుపెడుతున్నారు. అమెరికాలో జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ మూలాలు కలిగిన ఇద్దరు మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారు. మరోవైపు బ్రిటన్లో ప్రతిపక్ష నాయకురాలిగానూ ఓ బ్రిటీష్ ఇండియన్ ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఇలా వివిధ దేశాల్లో వేర్వేరు వృత్తులతో పాటు రాజకీయాల్లోనూ భారతీయ మూలాలు కలిగిన స్త్రీలు తమదైన ముద్ర వేస్తున్నారు.**

బ్రిటన్ పార్లమెంటుకు 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భారతీయ సంతతికి చెందిన 26 మంది అభ్యర్థులు విజయం సాధించారు, వారిలో గణనీయమైన సంఖ్యలో మహిళలు ఉన్నారు. అనేక మంది మొదటిసారి ఎన్నికైన వారితో పాటు కొందరు రెండు మూడుసార్లు ఎన్నికయ్యారు. మొత్తం 650 సీట్లున్న బ్రిటన్ పార్లమెంటులో తిరుగులేని విజయాన్ని సాధించిన లేబర్ పార్టీ, ఈ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో భారతీయ సంతతికి చెందిన అభ్యర్థులను నిలబెట్టింది. మునుపటి భారత వ్యతిరేక వైఖరికి సవరణలు చేసింది. ఆదర్శప్రాయమైన కట్టుబాట్లు, ధైర్యవంతమైన లక్షణం కలిగిన మహిళను ఎంపీలుగా బరిలోకి దింపింది. ఒకనాడు భారత్ను పాలించిన బ్రిటన్ రాజకీయాల్లో నేడు భారతీయ మూలాలు ఉన్న మహిళలు కీలకంగా మారారు. ఇటీవల జరిగిన యూకే సాధారణ ఎన్నికల్లో 26 మంది బ్రిటీష్ ఇండియన్లు పార్లమెంటుకు ఎన్నికవగా వీరిలో 15 మంది మహిళలే కావడం విశేషం.

## లిసా నంది



బ్రిటన్ కొత్త ప్రధాని కైర్ స్టార్మర్ క్యాబినెట్లో భారతీయ సంతతికి చెందిన ఒక మహిళా నాయకురాలు లిసా నందికి ముఖ్యమైన మంత్రిత్వ శాఖ లభించింది. వాయువ్య ఇంగ్లండ్లోని విగాన్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో తిరిగి ఎన్నికైన భారతీయ సంతతికి చెందిన లిసా నందిని ప్రధాన మంత్రి కైర్ స్టార్మర్ సంస్కృతి, మీడియా, క్రీడల మంత్రిగా నియమించారు. ఎన్నికలలో లేబర్ పార్టీ అఖండ విజయం సాధించిన తరువాత, స్టార్మర్ వెంటనే తన మంత్రివర్గాన్ని ప్రకటించి, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. లిసా ఒకప్పుడు స్టార్మర్ ప్రత్యర్థి. జనవరి 2020లో లేబర్ పార్టీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో స్టార్మర్, మరొక అభ్యర్థిని ఎదుర్కొన్న చివరి ముగ్గురు పోటీదారులలో లిసా ఒకరు. అప్పటి నుంచి లిసా స్టార్మర్ చైర్మన్గా వ్యవహరిస్తోంది. లీసా నంది తండ్రి దీపక్ నంది. కోల్కతాలో జన్మించిన మార్క్సిస్ట్ విద్యావేత్త. ఆంగ్ల సాహిత్యంలో దీపక్ నంది సుపరిచితుడు. ఆయన 1956లో బ్రిటన్ వెళ్లాడు. అదే సమయంలో లిసా నంది తల్లితండ్రులు ఫ్రాంక్ బైర్స్ లిబరల్ పార్టీ నుండి ఎంపీగా ఉన్నారు. రిషి సునక్ నేతృత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వంలో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న లూసీ ఫ్రేజర్ స్థానంలో లిసా నియమితులయ్యారు.లిసా నంది పార్స్ వుడ్ హై స్కూల్, హోలీ క్రాస్ కాలేజీలో తన పాఠశాల విద్యను అభ్యసించింది. దీని తరువాత 2001 లో న్యూకాజిల్ విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యారు. లిసా లండన్ విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీని పొందారు. తన కెరీర్ ప్రారంభంలో లేబర్ పార్టీ ఎంపీ నీల్ గెరార్డ్తో కూడా పని చేశారు. లిసా శరణార్థుల సమస్యలపై కూడా విస్తృతంగా పోరాడరు. ఇంగ్లండ్కు చిల్డ్రన్స్ కమీషనర్గా,ఇండిపెండెంట్ ఆశ్రయం కమిషన్కు సలహాదారుగా కొన్నాళ్లు పనిచేశారు. లిసా నంది 2010లో ఎన్నికైనప్పటి నుండి లేబర్ పార్టీకి తన విగాన్ సీటును సునాయాసంగా నిలుపుకుంది.

## ప్రీతి పటేల్



గతంలో బ్రిటన్ హోం సెక్రటరీగా పని చేసిన ప్రీతి పటేల్ ఈసారి ప్రతిపక్ష నేత అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విథామ్ నుంచి పార్లమెంట్ కు ఆమె ఎన్నికయ్యారు. ఉగాండాలో స్థిరపడి బ్రిటన్ కు వలస వచ్చిన గుజరాతీ సంతతి తల్లిదండ్రులకు ఆమె జన్మించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కన్సర్వేటివ్ పార్టీ ఓటమి నేపథ్యంలో వ వా జీ ప్రధానమంత్రి రిషి తాత్కాలిక ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పదవికి కొత్త వారు ఎన్నికయ్యే వరకు ఆయనే బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఇదిలా ఉంటే.. ప్రీతి ఎన్నికల అంత సులువు కాకపోవచ్చని.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు పోటీ పడే వీలుందన్న మాట వినిపిస్తోంది. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఈ పోటీలో ఆమె మరో భారత సంతతికి చెందిన సువేలా బ్రేవర్ మన్ నుంచి పోటీ ఉంటుందని చెబుతున్నారు. అయితే.. ప్రీతికి కలిసి వచ్చే అంశం ఏమంటే.. ఆమె గతంలో డేవిడ్ కామెరాన్ ప్రభుత్వంలో భారత సంతతి ప్రతినిధిగా వ్యవహరించారు. అంతేకాదు.. కన్సర్వేటివ్ ప్రధానమంత్రులు థెరెసా మే.. బోరిస్ జాన్సన్ ప్రభుత్వాల్లోనూ మంత్రిగా పని చేసిన అనుభవం.. వారితో ఉన్న అనుబంధం ఆమెకు కలిసి వచ్చే వీలుంది. అదే సమయంలో మాజీ ప్రధానమంత్రి రిషి సునాక్ అధిక పన్నుల విధానాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించేవారు. మొత్తంగా.. మిగిలిన నేతలతో పోలిస్తే ప్రతిపక్ష స్థానానికి ప్రీతికే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఒకవేళ.. ఆమె కానీ ఎన్నికైతే.. ప్రధానమంత్రిగా భారత సంతతి వ్యక్తి చేపట్టటమే కాదు.. అధికారం కోల్పోయిన తర్వాత.. ప్రతిపక్ష నేతగా భారత సంతతి వ్యక్తికే పదవి లభించటం ఆసక్తికర పరిణామంగా మారుతుందన్న మాట

## వాలెరీ వాజ్



2010 నుండి వాల్సాల్ సౌత్కు ఎంపీగా పనిచేస్తున్నారు. కొత్త వాల్సాల్ బ్లాక్స్విచ్ నియోజకవర్గంలో ఐదవసారి సీటును దక్కించుకున్నారు. వాలెరీ యెమెన్లో గోవా రాష్ట్రానికి చెందిన కుటుంబంలో జన్మించింది. పదేళ్ల వయసులో ఉండగా తల్లిదండ్రులతో యూకేకి మకాం మార్చింది. 1984లో న్యాయవాదిగా అర్హత సాధించిన వాలెరీ బీబీసీ న్యూస్ చానెల్ కు ప్రెజెంటర్/ఇంటర్వ్యూయర్గా ఉన్నారు. లండన్ బోరోస్లోని స్థానిక ప్రభుత్వంలో న్యాయవాదిగా పనిచేశారు, కమ్యూనిటీ న్యాయ సంస్థ టౌన్సెండ్ వాజ్ను స్థాపించారు. డిప్యూటీ డిస్ట్రిక్ట్ జడ్జిగా వ్యవహరించారు. తరువాత లండన్ బారోస్లో కౌన్సిలర్. వాలెరీ హౌస్ ఆఫ్ కామన్స్ షాడో లీడర్గా, అక్టోబర్ 2016 నుండి మే 2021 వరకు షాడో క్యాబినెట్ సభ్యునిగా పనిచేశారు.

## సురీనా బ్రాకెన్బ్రిడ్జ్



కొత్త వాల్వర్హాంప్టన్ నార్త్ ఈస్ట్ నియోజకవర్గంలో లేబర్ పార్టీ అభ్యర్థి సురీనా బ్రాకెన్బ్రిడ్జ్ విజయం సాధించారు. ఈ 49 ఏళ్ల ఇద్దరు పిల్లల తల్లి వోల్వర్హాంప్టన్ సెకండరీ స్కూల్లో డిప్యూటీ హెడ్టీచర్. సురీనా ఓటర్లను ఉద్దేశించి చేసిన ప్రసంగాలు స్థానికులను కదిలించాయి. పూర్తిగా శ్రామిక ప్రజల అవసరాలపై దృష్టి సారించిన లేబర్ పార్టీకి ఘన విజయాన్ని చేకూర్చాయి. పనితీరులో నిబద్ధతతో వ్యవహరించడంలో ఆమెకు ఆమె సాటి. ఆర్థిక భద్రత కల్పించడం.. రహదారులను పునర్నిర్మించడం, దేశ సరిహద్దులను సురక్షితం చేయడం వంటి వాటికి ప్రాధాన్యతనిస్తానని ప్రకటించి ఓటర్ల మనసు గెలుచుకున్నారు.

## నదియా విట్టోమ్



నాడియా ఎడిత్ విట్టోమ్ బ్రిటీష్ రాజకీయవేత్త. నాటింగ్హామ్ ఈస్ట్ పార్లమెంటు సభ్యురాలు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆమె కేవలం 23 సంవత్సరాల వయస్సులో ఎన్నికయ్యారు. దీంతో ఆమె అత్యంత పిన్న వయస్కురాలైన ఎంపీగా చరిత్రకెక్కారు. నదియా తండ్రి పంజాబీ కాగా.. తల్లి ఆంగ్లో ఇండియన్. 2023లో కీర్ మాథర్ ఎన్నికయ్యే వరకు ఆమె సోషలిస్ట్ క్యాంపెయిన్ గ్రూప్లో సభ్యురాలుగా ప్రజాస్వామ్య సోషలిస్టా గుర్తింపు పొందింది. లేబర్ పార్టీ నుంచి రెండోసారి ఎంపీగా గెలిచిన నదియా విట్టోమ్ కూడా బ్రిటన్ రాజకీయాల్లో కీలకంగా మారారు.

## కెనడాలో మహిళా మంత్రులుగా..

కెనడా రాజకీయాల్లోనూ భారతీయ మూలాలు కలిగిన మహిళా నేతలు కీలకంగా వ్యవహరిస్తున్నారు. 2021లో జరిగిన కెనడా పార్లమెంటు ఎన్నికల్లో 17 మంది భారత మూలాలు ఉన్న వారు గెలవగా, వీరిలో ఆరుగురు మహిళలే.

### అనిత ఇందిరా ఆనంద్



అనిత ఇందిరా ఆనంద్ కెనడా ట్రెజరీ బోర్డుకు అధ్యక్షురాలిగా కీలక పదవిని నిర్వహిస్తున్నారు. గతంలో ఆమె మంత్రిగానూ పని చేశారు.నోవా స్కోటియాలోని కెంట్విల్లే లో 1967లో జన్మించిన అనితా ఇందిరా ఆనంద్ భారతీయ వైద్యుల కుటుంబం నుండి వచ్చారు. ఆమె దివంగత తల్లి సరోజ్ డి. రామ్ నిష్ణాతుడైన అనస్థీషియాలజిస్ట్. తండ్రి ఆనంద్, జనరల్ సర్జన్గా రాణించారు. తమిళనాడు, పంజాబ్లలో మూలాలను కలిగి ఉ న ౖ కుటుంబంలో ఆనంద్ జన్మించారు. అనితా ఆనంద్ తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించే ముందు విద్యారంగంలో విశేష సేవలతో మంచి పేరు సంపాదించారు. యూనివర్సిటీ ఆఫ్ టొరంటో ఫ్యాకల్టీ ఆఫ్ లాలో గౌరవనీయమైన ప్రొఫెసర్గా పనిచేశారు.

### కమల్ ఖేరా



ఎంపీ కమల్ ఖేరా ప్రస్తుతం కెనడా మంత్రిగా ఉన్నారు. ఆమె పూర్వీకులు ఢిల్లీకి చెందిన వారు.

## ఇతర దేశాల్లోనూ..

అమెరికా, కెనడా, యూకే మాత్రమే కాకుండా . ఆస్ట్రేలియా, సింగపూర్ తదితర దేశాల్లోనూ భారతీయ మూలాలు కలిగిన మహిళలు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.

### ప్రియాంక రాధాకృష్ణన్



న్యూజిలాండ్లో ప్రియాంక రాధాకృష్ణన్ ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి 2023 వరకు ఆమె మంత్రిగానూ పని చేశారు

## అమెరికాలో హారిస్



అమెరికా ఎన్నికల్లో ఇద్దరు భారతీయ మూలాలు కలిగిన మహిళలు కీలకంగా మారారు. డెమొక్రటిక్ పార్టీ తరపున మరోసారి ఉపాధ్యక్ష పదవికి కమలా హారిస్ పోటీ పడుతున్నారు. . కాగా, కమలా హారిస్ ఇప్పటికే అమెరికా ఉపాధ్యక్ష పదవిని చేపట్టిన మొదటి మహిళగా, మొదటి బ్లాక్ అమెరికన్గా, మొదటి దక్షిణాసియా వ్య క్తి గా రికార్డు సృష్టించారు.

### ఉషా వాన్స్



రిపబ్లికన్ పార్టీ తరపున ఈ పదవికి తెలుగు దంపతుల కూతురు ఉషా చిలుకూరి భర్త జేడీ వాన్స్ పోటీ చేస్తున్నారు. తన భర్త గెలుపు కోసం ఉషా తనవంతు సహకారం అందిస్తున్నారు. జేడీ వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించినప్పటి నుంచి గూగుల్ హోరెత్తుతోంది. ఆమె ఎవరో తెలుసుకునేందుకు లింక్ డెన్ మొదలు ఫేస్ బుక్ వరకు ఒకటే వెతుకులాట సాగుతోంది. ది న్యూయార్క్ టైమ్స్ ప్రకారం భారతీ-య వలసదారుల బిడ్డ. భారత సంతతికి చెందిన న్యాయవాది ఆమె. ఆమె తల్లిదండ్రులు సుదీర్ఘ కాలం కిందట ఆంధ్రప్రదేశ్ నుంచి అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం వెళ్లి స్థిరపడ్డారు. ఉషా కూడా కాలిఫోర్నియాలోనే పుట్టారు. శాన్ డియాగో, కాలిఫోర్నియాలో పెరిగారు. ప్రస్తుతం ఆమె వయసు 38. ఆమె లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం రాంచో పెనాస్క్విటోస్లోని మౌంట్ కార్మెల్ హై స్కూల్లో చదివారు. ఆధునిక చరిత్ర ఆమెకు ఇష్టమైన సబ్జెక్ట్. ప్రఖ్యాత యేల్ విశ్వవిద్యాలయం నుంచి చరిత్రలో బీఏ చదివారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఆధునిక చరిత్రలో ఎంఫిల్ పట్టా పొందారు. యేల్ యూనివర్శిటీలో ఉన్నప్పటి నుంచే జేడీ వాన్స్ తో ఉషాకు పరిచయం ఉంది. ఆ పరిచయమే పెళ్లి వరకు వచ్చింది.ఎంఫిల్ పూర్తవుతూనే 2018లో అమెరికా సుప్రీం కోర్టు లా క్లర్కా పని చేసిన ఆమె ఆ తర్వాత శాన్ఫ్రాన్సిస్కో, వాషింగ్టన్ డీసీలోని ముంగెర్, టోల్లెస్, ఓల్సన్ లో పనిచేశారు. కాలికేస్తే మెడకి, మెడకేస్తే కాలికేసే- సివిల్ లిటిగేషన్ల పరిష్కారంలో ఆమె దిట్ట. వ్యాపారం మొదలు కుటుంబ సమస్యల వరకు వి వి ధ రంగాలకు చెందిన అప్పీళ్లను కొలిక్కితేవడంలో ఆమెకు మంచి నైపుణ్యం ఉంది. మంచి లిటిగేటర్ గా పేరుంది.

### నిక్కీ హేలీ



మరోవైపు అమెరికా రాజకీయాల్లో నిక్కీ హేలీ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమె తల్లిదండ్రులు పంజాబ్ నుంచి వలసవెళ్లారు. ఆమె రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడి ఓడిపోయారు.

## శివానీ రాజా



29 ఏండ్లకే యూకే పార్లమెంటులో అడుగుపెట్టిన శివానీ రాజా సంచలనం సృష్టించారు. ఆమె తల్లిదండ్రులు కూడా గుజరాత్కు చెందిన వారు. ఆమె భగవద్గీత మీద ప్రమాణం చేయడం ఇటీవల వార్తల్లో నిలిచింది. భారీ సంఖ్యలో పోటీ చేసిన శివాని రాజా కన్జర్వేటివ్ పార్టీ తరపున లీసెస్టర్ ఈస్ట్లో విజయం సాధించారు. లీసెస్టర్లో జన్మించిన శివాని మొదటి తరం బ్రిటిష్ పౌరురాలు. వీరి తల్లిదండ్రులు 1970లో కెన్యా నుండి భారత్ కు వచ్చి ఇక్కడి నుండి లీసెస్టర్కు వెళ్లారు. తన తల్లిదండ్రుల నుండి స్ఫూర్తిగా తీసుకుని సమాజం విలువలను నేర్చుకున్న శివాని డి మోంట్ఫోర్ట్ విశ్వవిద్యాలయం నుండి కాస్మెటిక్ సైన్స్లో ఫస్ట్-క్లాస్ ఆనర్స్తో పట్టభద్రురాలైంది. 2017 మిస్ ఇండియా యూకే అందాల పోటీలో పోటీ చేసింది. లీసెస్టర్ సెగ్మెంట్ గురించి చాలా శ్రద్ధ వహిస్తుంది.



# కుర్రాళ్ల నుంచి తీవ్ర పోటీ.. అప్పుడైనా సంజూ తుది జట్టులో కష్టమే: మిశ్రా

ఇటీవల విరాట్ కోహ్లీపై సంచలన వ్యాఖ్యలతో భారత సీనియర్ స్పిన్నర్ అమిత్ మిశ్రా వార్తల్లో నిలిచాడు. ఈసారి సంజూ శాంసన్ టీ20 భవితవ్యంపై కామెంట్లు చేశాడు. టీ20 ప్రపంచ కప్ 2024 జట్టులో సంజూకు స్థానం దక్కినప్పటికీ ఒక్క మ్యాచ్ ఆడలేకపోయాడు. రిషభ్ పంత్ ఫామ్లో ఉండటంతో సంజూ రిజర్వ్ బెంచ్కే పరిమితం కావాల్సి వచ్చింది.మరో రెండేళ్లలో మళ్లీ పొట్టి కప్ జరగనుంది. ప్రస్తుతం సంజూ వయసు 29. వచ్చే ప్రపంచ కప్ (2026) నాటికి అతడు 31 ఏళ్లకు చేరతాడు. అప్పటికి యువ క్రికెటర్ల నుంచి తీవ్ర పోటీ ఎదురు కానుంది. శాంసన్ తుది జట్టులో ఉండాలని భావిస్తే.. ఇప్పటి కంటే ఇంకా దూకుడుగా ఆడితేనే అవకాశం లభిస్తుందని మిశ్రా వ్యాఖ్యానించాడు. సంజూ శాంసన్ నాణ్యమైన క్రికెటర్ అనడంలో సందేహం లేదు. అయితే, ప్రపంచ కప్ 2026లో (20 2026) కచ్చితంగా ఆడతాడని చెప్పలేను. కుర్రాళ్ల నుంచి తీవ్ర పోటీ ఎదుర్కోక తప్పదు. యువ క్రికెటర్లకు అవకాశం కోసమని సీనియర్లు రోహిత్, విరాట్, రవీంద్ర జడేజా ఈ ఫార్మాట్కు వీడ్కోలు పలికారు. ఇప్పుడు సీనియర్గా సంజూ శాంసన్ జట్టులో నిలదొక్కుకోవడానికి మంచి ఛాన్స్ ఉంది. రాబోయే సిరీసుల్లో అత్యుత్తమ ప్రదర్శన చేస్తేనే తదుపరి వరల్డ్ కప్ కోసం పరిగణనలోకి తీసుకొంటారు. దాదాపు రెండేళ్లపాటు ఇదే స్థాయిలో ఆటతీరు ఉండాలి.సంజూ కంటే రిషభ్ పంత్, ఇషాన్ కిషన్, కేఎల్ రాహుల్తోపాటు కొత్తకుర్రాళ్లు పోటీలో ఉన్నారు. టీ20 అంటేనే యువకుల ఆట అనే మైండ్సెట్ అభిమానుల్లో ఉంది. అదే సమయంలో సీనియారిటీ కూడా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని ఇప్పటికే నిరూపణ అయింది. సంజూ దూకుడుగా ఆడటంతోపాటు జట్టు అవసరాలకు తగ్గట్టుగా ఎక్కడి నుంచైనా బరిలోకి దిగేలా సిద్ధంగా ఉండాలి అని మిశ్రా తెలిపాడు.

## అమెరికాలో టీ20 ప్రపంచ కప్..

# ఐసీసీకి రూ.167 కోట్ల నష్టం!



ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్నకు అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. టోర్నీలో ఎక్కువ మ్యాచ్లు యూఎస్ఏలోనే నిర్వహించారు.

క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా చూసే భారత్, పాకిస్థాన్ మ్యాచ్ న్యూయార్క్ వేదికగా జరిగింది. అయితే, టీ20 ప్రపంచకప్ మ్యాచ్లను అమెరికాలో నిర్వహించడం వల్ల ఐసీసీ ()కి రూ.167 కోట్ల నష్టం వచ్చినట్లు సమాచారం. శుక్రవారం కొలంబోలో ప్రారంభం కానున్న ఐసీసీ వార్షిక సదస్సులో ఈ అంశంపై ప్రధాన చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది.
కొలంబోలో జరిగే సమావేశంలో ఐసీసీ ఛైర్మన్ పదవి విషయంపైనా చర్చించే అవకాశాలున్నాయి. బీసీసీఐ కార్యదర్శి జై షా.. ఐసీసీ ఛైర్మన్ పదవి రేసులో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం న్యూజిలాండ్కు చెందిన గ్రెగ్ బార్క్లే ఐసీసీ ఛైర్మన్గా కొనసాగుతున్నాడు. ఆయన్ని 2025 వరకు కొనసాగించే అవకాశాలు లేకపోలేదు. కానిపక్షంలో జై షా ఛైర్మన్ పదవిని చేపట్టే ఆస్కారముంది. బీసీసీఐ కార్యదర్శిగా జై షా పదవీకాలం 2025లో ముగుస్తుంది. నిబంధనల ప్రకారం ప్రస్తుత ఐసీసీ ఛైర్మన్ బార్క్లే డిసెంబరు 2024 నుంచి డిసెంబర్ 2026 వరకు మూడో టర్మ్ కొనసాగేందుకు వీలుంది. బీసీసీఐ కార్యదర్శిగా పదవీకాలం ముగిసిన తర్వాత 2025లో జై షా ఐసీసీ పగ్గాలు అందుకుంటాడో, లేదో తెలీదు. ఐసీసీ వార్షిక సమావేశంలో జరిగే చర్చల అనంతరం దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది అని ఐసీసీ వర్గాలు తెలిపాయి.

## అలాంటి కెప్టెన్తో పని చేయను..

# సెలక్టర్లతో చర్చించిన గంభీర్!

టీ20 ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీంతో టీ20ల్లో టీమ్ఇండియా తదుపరి కెప్టెన్గా ఎవరిని నియమిస్తారనే దానిపై ఆసక్తి నెలకొంది. గతంలో కొన్ని సిరీస్లకు భారత టీ20 జట్టుకు కెప్టెన్గా పనిచేసిన హార్దిక్ పాండ్య నే పగ్గాలు అందుకుంటాడని అనుకున్నా.. సూర్యకుమార్ యాదవ్ రేసులోకి వచ్చాడు. కొత్త హెడ్ కోచ్గా వచ్చిన గౌతమ్ గంభీర్ సూర్యకుమార్కు జట్టు పగ్గాలు అప్పగించాలని భావిస్తున్నట్లు వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. ఇదే విషయం గురించి సెలక్టర్లతో చర్చించినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్య కెప్టెన్గా వద్దని గంభీర్ పరోక్షంగా సెలక్టర్లతో చెప్పాడని సమాచారం.
సూర్యకుమార్ యాదవ్ను కెప్టెన్ చేయాలని గంభీర్ నేరుగా కోరలేదు. కానీ, పనిభారం కారణంగా జట్టుకు దూరం కాని కెప్టెన్తో కలిసి పని చేయాలనుకుంటున్నట్లు స్పష్టంగా చెప్పాడు. దీన్ని అజిత్ అగార్కర్ నేతృత్వంలో సెలక్షన్ కమిటీ అర్థం చేసుకుంది అని బీసీసీఐ అధికారి ఒకరు పేర్కొన్నారు. ఫిట్నెస్ సమస్యలతో హార్దిక్ పాండ్య తరచూ జట్టుకు దూరమవుతున్న సంగతి తెలిసిందే. హార్దిక్ను ఉద్దేశించే సెలక్టర్లతో గంభీర్ తన అభిప్రాయాన్ని చెప్పినట్లు క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఈ నెలఖారులో టీమ్ఇండియా శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్లో భారత్ మూడేసి టీ20లు, వన్డేలు ఆడుతుంది. నేడు (గురువారం) భారత జట్టును ప్రకటించే అవకాశముంది.



# కోహ్లీ.. నాతో 40 నిమిషాలు నిల్చొనే మాట్లాడాడు : శశాంక్ సింగ్

కెప్టెన్ అయిన తర్వాత చాలా మారిపోయాడు ఇదీ భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై వెటరన్ స్పిన్నర్ అమిత్ మిశ్రా చేసిన సంచలన వ్యాఖ్యలు. రోహిత్తో కోహ్లీని పోలుస్తూ మిశ్రా ఇలా అనడంతో సోషల్ మీడియాలో పెనుదుమారమే రేగింది. కొందరు మిశ్రాకు అనుకూలంగా మాట్లాడుతుంటే.. మరికొందరు విరాట్కు మద్దతుగా నిలిచారు. తాజాగా పంజాబ్ కింగ్స్ యువ క్రికెటర్ శశాంక్ సింగ్ గతంలో విరాట్తో ( ) జరిపిన సంభాషణను గుర్తు చేసుకున్నాడు. వ్యక్తిగతంగా అద్భుతమైన క్రికెటర్ విరాట్ అని పేర్కొన్నాడు. ఐపీఎల్లో ఓ మ్యాచ్ సందర్భంగా.. క్రికెట్ విశేషాల గురించి మాట్లాడుతూ దాదాపు 40 నిమిషాలపాటు అలాగే నిలబడి ఉన్నాడని శశాంక్ తెలిపాడు. ఇలాంటి అనుభవం యువ క్రికెటర్లకు ఎంతో స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నాడు.
కోహ్లీతో నా సంభాషణ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. మేమిద్దరం దాదాపు 40 నిమిషాలు అలా నిలబడే మాట్లాడుకున్నాం. అసలు సమయమే గడిచినట్లు తెలియలేదు. ప్రతి దానికి ఓపికగా సమాధానం ఇచ్చాడు. అలా చేస్తే బాగుంటుంది. ఇలా ఆడితే ఇంకా మెరుగ్గా ఉంటుందనే సూచనలు చేశాడు. ఎంతో స్నేహపూర్వకంగా మాట్లాడాడు. నేనేంటో అర్థం చేసుకోవడానికి కోహ్లీతో సంభాషణ చాలా ఉపయోగపడింది. ఐపీఎల్లో ఆ మ్యాచ్ ముగిసిన తర్వాత మా జట్టు 12.45 గంటలకు బయల్దేరేందుకు సిద్ధంగా ఉండాలి. కానీ,



మేం అలా మాట్లాడుకుంటూ ఉండిపోవడంతో సమయం 12.40 గంటలు అయిపోయింది. క్రికెట్ గురించి చాలా మాట్లాడుకున్నాం. షాట్ల ఎంపిక ఎలా ఉండాలి? టెక్నిక్స్, మ్యాచ్ సమయంలో మానసిక పరిస్థితి వంటి విషయాలు చర్చకొచ్చాయి అని శశాంక్ తెలిపాడు.
అసలు మిశ్రా ఏమన్నాడంటే?
విరాట్ కోహ్లీ చాలా మారిపోయాడు. మేమిద్దరం మాట్లాడుకోవడం కూడా మానేశాం. కీర్తి, అధికారం వచ్చినప్పుడు ఎవరైనా మిమ్మల్ని కలవడానికి వస్తే ఏదో అవసరం ఉంది కాబట్టే వచ్చారని కొందరు భావిస్తుంటారు. నేను అలాంటి కోవకు చెందినవాడిని కాదు. కోహ్లీకి 14 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచి నాకు తెలుసు. ప్రతి రోజు రాత్ర సమోసాలు, పిజ్జాలు తినేవాడు. కానీ, విరాట్ కోహ్లీ కెప్టెన్ అయినప్పటి నుంచి అతడి ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది. అందుకే అతడికి జట్టులో తక్కువ స్నేహితులు ఉంటారు. నేను కోహ్లీతో గతంలో ఉన్నట్లు ప్రస్తుతం ఉండట్లేదు అని మిశ్రా వ్యాఖ్యానించాడు.

# శ్రీలంకతో వన్డే సిరీస్..

## రోహిత్ శర్మ నాయకత్వంలోనే టీమ్ ఇండియా!



శ్రీలంకతో వన్డే సిరీస్లో కెప్టెన్ రోహిత్ ఆడే అవకాశాలు మెండుగానే ఉన్నాయని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే సీనియర్లు అందుబాటులో ఉండాలని కోచ్ గౌతమ్ గంభీర్ కోరినట్లు వార్తలు వచ్చాయి. రోహిత్తోపాటు విరాట్ కోహ్లీ కూడా ఆడతాడనే కథనాలూ సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. గంభీర్ నుంచి ప్రత్యేకంగా అందిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కోహ్లీ తమ కుటుంబంతో కలిసి లండన్లో, రోహిత్ శర్మ అమెరికాలో ఉన్నారు. కుమారుడు అకాయ్ను ఎత్తుకొని ఉన్న కోహ్లీ వీడియోలు వైరల్గా మారాయి.
అయితే కోహ్లీ, రోహిత్ అందుబాటులో ఉండటంపై ఇప్పటివరకు బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఒకవేళ రోహిత్ అందుబాటులో లేకపోతే కేఎల్ రాహుల్కు పిలువు వచ్చే ఛాన్స్ ఉంది. అతడికే కెప్టెన్సీ అప్పగించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇవాళే శ్రీలంక పర్యటనకు టీమ్ఇండియా స్క్వాడ్ ఎంపిక ఉండే అవకాశం ఉంది.
టీ20 కెప్టెన్సీపైనే ఉత్కంఠ?
శ్రీలంకతో వన్డేల నుంచి వ్యక్తిగత కారణాలతో హార్దిక్ దూరం కానున్నాడు. అయితే, టీ20 ఫార్మాట్కు మాత్రం అందుబాటులో ఉంటానని ఇప్పటికే బీసీసీఐ దృష్టికి తీసుకొచ్చాడు. రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్ను వదిలేయడంతో ఆ జట్టు పగ్గాలు ఎవరికి వస్తాయనేది ఆసక్తికరంగా మారింది. హార్దిక్తోపాటు సూర్యకుమార్ యాదవ్ పోటీలో ఉన్నాడు. గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్ దీనిపై తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.




## నాపై నమ్మకం ఉంచారు..

# ఆ ఇద్దరి మద్దతును మరువలేను

టీ20 ప్రపంచకప్ బరిలోకి (20 2024) దిగిన భారత ఆటగాడు శివమ్ దూబె మొదట్లో పెద్దగా రాణించలేదు. ఒత్తిడికి గురై ఫామ్ను అందుకోవడానికి కాస్త ఇబ్బంది పడ్డాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్గా ఉన్న రాహుల్ ద్రవిడ్ అతడి సత్తాపై నమ్మకం ఉంచారు. నెమ్మదిగా ఫామ్లోకి వచ్చిన అతడు మొత్తం 8 మ్యాచుల్లో 133 పరుగులు చేశాడు. క్లిష్ట పరిస్థితుల్లో పరుగులు రాబట్టాడు. ఫైనల్ మ్యాచ్లో 16 బంతుల్లోనే 27 పరుగులు చేశాడు. ఐదో వికెట్కు విరాట్తో కలిసి అర్ధశతక (57 రన్స్) భాగస్వామ్యం నిర్మించాడు. ఈ పార్టనర్షిప్ వల్ల సఫారీ జట్టుకు మంచి స్కోరును భారత్ లక్ష్యంగా నిర్దేశించింది. ఇదంతా రోహిత్, ద్రవిడ్ మద్దతు ఇవ్వడం వల్లే సాధ్యమైందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో దూబె తెలిపాడు.
వరల్డ్ కప్ ప్రయాణం నాకెంతో నేర్పింది. మరీ ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్ అత్యంత కఠిన సవాల్. జట్టు విజయంలో నా పాత్ర ఉండటం ఎంతో గర్వంగా ఫీలవుతున్నా. టీ20 ప్రపంచ కప్లో ప్రతి మ్యాచ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. జట్టులోని సహచరులు ఎల్లవేళలా అండగా నిలిచారు. అభిమానులు నిరంతరం ఉత్తేజపరిచారు. తుది పోరులో జట్టు కోసం నా అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించే అవకాశం దక్కింది. ప్రతి ఛాన్స్ను సద్వినియోగం చేసుకొనేందుకు ప్రయత్నించా. పొట్టి కప్ ఆరంభంలో మాత్రం కాస్త ఇబ్బంది పడ్డా. ఆ సమయంలో కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ అండగా నిలిచారు. నా బలమేంటో తెలిపారు. మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. వారి మద్దతు వల్లే తర్వాత మ్యాచుల్లో రాణించగలిగా. నిరంతరం వెనకుండి నడిపించారు. నాపై వారికున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో ఆడా. దాని కోసం నెట్స్లోనూ తీవ్రంగా శ్రమించా. ఈ అనుభవంతో భవిష్యత్తులోనూ జట్టు విజయాల్లో నా పాత్రను పోషించడానికి సిద్ధంగా ఉంటా అని దూబె (్రా) తెలిపాడు. టీ20 ప్రపంచ కప్ తర్వాత కొద్ది రోజులు విరామం తీసుకున్న శివమ్ దూబె జింబాబ్వేతో పొట్టి సిరీస్లోనూ ఆడాడు. చివరి మ్యాచ్లో కేవలం 12 బంతుల్లోనే 26 పరుగులు చేసి ఫామ్ను కొనసాగించాడు. దీంతో అతడికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. శ్రీలంకతో సిరీస్కు జట్టు ప్రకటన నేపథ్యంలో అతడిని తీసుకోవడం లాంఛనమే.

# అష్రఫ్, అఖిలకు స్వర్ణాలు



హైదరాబాద్: 15వ మాన్సూన్ రెగట్టా పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ప్రధాన విభాగాలకు తోడు తేలికైన,యువ సెయిలర్ల కోసం నిర్వహించిన హాఫ్ రిగ్ ఫ్లీట్లో నగరానికి చెందిన సయ్యద్ అష్రఫ్, కొప్పుల అఖిల స్వర్ణ పతకాలు గెలిచారు. మూడో రోజు, బుధవారం జరిగిన ఈ పోటీల్లో సికింద్రాబాద్లోని తారా బాయ్స్ హోమ్కు చెందిన సయ్యద్ అష్రఫ్ (11) బంగారు పతకంతో పాటు లైట్ ఫ్లీట్ ట్రోఫీ గెలిచాడు. నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాలకు చెందిన యువరాజ్ గుప్తా (9), ఉద్భవ్ స్కూల్కు చెందిన పార్థు తెలుగు (11) వరుసగా రజతం, కాంస్యాలు సొంతం చేసుకున్నారు. బాలికల హాఫ్ రిగ్ ఫ్లీట్లో అఖిల కొప్పుల (13) స్వర్ణం, రెయిన్బో హోమ్స్ ముషీరాబాద్కు చెందిన నికిత జీరు (12) రజతం సాధించారు. మరోవైపు అండర్ 16 ఆప్టిమిస్ట్ ఫ్లీట్ విభాగంలో మూడో రోజు కూడా గోవర్ధన్ పల్లార జోరు కొనసాగించాడు.
అతనితో పాటు పాటు స్థానిక సెయిలర్లు లాహిరి కొమరవెల్లి, దీక్షిత కొమరవెల్లి సిస్టర్స్ ఒక్కో రేసు చెప్పున గెలుపొందారు. మరో నాలుగు రేసులు మిగిలున్న విభాగంలో గోవర్ధన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. దీక్షిత మూడో స్థానంలో కొనసాగుతోంది. కాగా, మూడో రోజు పోటీల్లో లాహిరి స్టార్గా నిలిచింది. ఎడమ చేయి విరిగి రెండు నెలలుగా ప్రాక్టీస్కు దూరంగా ఉన్న ఆమె ఒక రేసులో విజేతగా నిలిచి ఔరా అనిపించింది. అండర్18 అంతర్జాతీయ 420 మిక్స్డ డబుల్స్లో తెలంగాణకు చెందిన వైష్ణవి వీరవంశం(శ్రావన్ కేత్రవాత్, తనూజ కామేశ్వర్గణేశ్ పీర్కట్ల జోడీలు తొలి రెండు స్థానాల్లోనే కొనసాగుతున్నారు. ఐఎల్సీఏ 4 బాలుర విభాగంలో మధ్యప్రదేశ్కు చెందిన సౌమ్య సింగ్ అగ్రస్థానంలో ఉండగా.. తెలంగాణకు చెందిన మాన్య రెడ్డి మూడో స్థానంలో నిలిచింది.

# జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 8వ ఎడిషన్ను లాంచ్ చేసిన పీఎన్బీ మెట్లైఫ్



ఢిల్లీ... పీఎన్బీ మెట్లైఫ్, ఇండియాలో ప్రీమియర్ జీవిత బీమా కంపెనీలలో ఒకటి కాగా, 8వ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ (జేబీసీ)ని సగర్వంగా ప్రకటించింది, ఇది దేశవ్యాప్తంగా యువ బ్యాడ్మింటన్ ఔత్సాహికులలో అభిరుచిని రగిలించే కార్యక్రమంగా నిలుస్తోంది. గత ఎడిషన్ల సాధించిన భారీ విజయాలు ఇచ్చిన ఉత్సాహంతో, ఈ ఛాంపియన్షిప్ క్రీడాస్ఫూర్తి, నైపుణ్యాభివృద్ధి, మరియు ఇండియాలోని యువ షట్లర్లలో నైపుణ్యాన్ని పెంపొందించేదిగా నిలవనుంది.ఈ ఏడాది ఛాంపియన్షిప్ 10 ప్రధాన నగరాలలో జరగనుంది: ఢిల్లీ, ముంబై, బెంగళూరు, గువహటి, కొచ్చి, జలంధర్, అహ్మదాబాద్, హైదరాబాద్, రాంచీ, మరియు లక్నో నగరాలలో యువ క్రీడాకారులకు, తమ నైపుణ్యాలను ప్రదర్శించి, రాష్ట్ర స్థాయిలో పోటీ పడే అవకాశాన్ని కల్పిస్తోంది. ఆగస్ట్ 1న న్యూ ఢిల్లీలో ఈ నగరానికి చెందిన మ్యాచ్లు ప్రారంభమవుతాయి.పీఎన్బీ మెట్లైఫ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ దాని స్థాయి అలాగే ప్రజాదరణ గణనీయంగా పెరిగింది. గత 7 ఎడిషన్లలో జరిగిన 38,000 కంటే ఎక్కువ మ్యాచ్లలో 48,000 మంది క్రీడాకారులను ఆకర్షించాయి. 2022 ఇంకా 2023లో వరుసగా రెండు సంవత్సరాలలో 'బహుళ నగరాల్లో బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్లో అత్యధిక మంది పిల్లలు పాల్గొన్నందుకు' ప్రపంచ రికార్డ్తో వరల్డ్ రికార్డ్ సర్టిఫికేషన్ ఏజెన్సీ (డబ్ల్యూఆర్సీఏ) ఈ ఛాంపియన్షిప్ను గుర్తించింది.7 మరియు 17 సంవత్సరాల మధ్య వయస్సు గల ఔత్సాహిక ఆటగాళ్లకు కీలక వేదికగా సేవలందిస్తున్న పీఎన్బీ మెట్లైఫ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్, సింగిల్స్ ఫార్మాట్లో నిర్వహించే మ్యాచ్లతో అండర్ 9 నుండి అండర్ 17 వరకు పలు రకాల విభాగాలలో పోటీలను నిర్వహిస్తుంది. ప్రతి పార్టిసిపెంట్ గరిష్ట వయో పరిమితి ఉన్నంత వరకు గరిష్టంగా రెండు వయస్సు వర్గాలలో ఆడవచ్చు.పీఎన్బీ మెట్లైఫ్ ఎండీ మరియు సీఈఓ సమీర్ బన్సల్ త్వరలో జరగబోయే గేమ్స్పై తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. మెట్లైఫ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ మన దేశంలోని యువతలో ప్రతిభను పెంపొందించడానికి మరియు క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి పర్యాయపదంగా మారింది. కొన్నేళ్లుగా ఈ ఛాంపియన్షిప్ భారీ స్థాయిలో వృద్ధి సాధించింది. మేము 8వ ఎడిషన్కు సన్నద్ధమవుతున్నాము, వర్ధమాన షట్లర్లను అందించడంపై మా దృష్టి కేంద్రీకరించాము. వారిలోని ప్రతిభను ప్రదర్శించడానికి అలాగే మెరుగుపరచడానికి ఇది ఒక వేదిక , అలాగే వాళ్ల సమున్నత స్వప్నాలను సాధించే మార్గంలో మేము ఈ సంవత్సరం మరింత పెద్ద సంఖ్యలో పాల్గొనడానికి మరియు తరువాతి తరం అథ్లెట్లను ప్రోత్సహించే మరియు సాధికారత కలిగించే మా మిషన్ను కొనసాగించడానికి ఎదురుచూస్తున్నాం.ఏషియన్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ మరియు పీఎన్బీ మెట్లైఫ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ మెంటార్ చిరాగ్ శెట్టి తన ఉత్సాహాన్ని షేర్ చేసుకున్నారు. పీఎన్బీ మెట్లైఫ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్తో మెంటార్గా నా అనుబంధాన్ని రెండవ ఏడాది కూడా కొనసాగించడం ఒక అపురూపమైన గౌరవంగా భావిస్తున్నాను. బ్యాడ్మింటన్ పట్ల నాకున్న మక్కువ నా జీవితాన్ని తీర్చిదిద్దిన క్రీడకు తిరిగి అందించాల్సిన సేవలుగా నన్ను ప్రోత్సహిస్తుంది, అలాగే ద్వారా తర్వాతి తరం వారి సామర్థ్యాన్ని మరియు ఆట పట్ల ప్రేమను కనుగొనడంలో సహాయపడటానికి నేను సంతోషిస్తున్నాను. యువ క్రీడాకారులకు క్రీడాస్ఫూర్తి, పట్టుదలతో విలువైన పాఠాలు నేర్చుకోవడానికి ఛాంపియన్షిప్ అద్భుతమైన వేదికను అందిస్తుంది. మెంటార్లుగా, నేను ఇంకా సాత్విక్ ఇద్దరూ ఈ యువ అథ్లెట్లకు మార్గదర్శకత్వం అందించడానికి, ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నాము, వారి క్రీడా ప్రయాణాలను తెలుసుకుని, అంచనా వేసి వారికి సహాయపడటానికి మా అనుభవాలను పంచుకుంటాము.అలాగే అతని డబుల్స్ పార్ట్నర్, ఆసియా క్రీడల గోల్డ్ మెడలిస్ట్, సహచర జేబీసీ మెంటార్ అయిన సాత్విక్సాయిరాజ్ రాంకీరెడ్డి మాట్లాడుతూ, పీఎన్బీ మెట్లైఫ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్కు మెంటార్గా నా పాత్రను కొనసాగించడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇది కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదు, యువ బ్యాడ్మింటన్ క్రీడాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, వారి




కలలను సాధించడానికి ఇది ఒక మెట్టుగా నిలుస్తోంది. ఈ యువ ఛాంపియన్లకు మార్గదర్శకత్వం వహించడం, క్రీడ పట్ల వారి ఎదుగుదల, అభిరుచికి సాక్ష్యంగా నిలవడం చాలా సంతృప్తికరంగా ఉంది. ఈ కార్యక్రమం నిజంగానే భారత బ్యాడ్మింటన్ భవిష్యత్తును నిర్మిస్తోంది, అని అన్నారు.ఈ క్రీడలో నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి అలాగే ఇండియాలో బలమైన బ్యాడ్మింటన్ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడానికి జేబీసీ కట్టుబడి ఉంది. ప్రకాష్ పదుకొణె మరియు అశ్విని పొన్నప్పతో సహా అగ్రశ్రేణి భారతీయ ఆటగాళ్లు, కోచ్లు ఆమోదించిన బూట్ క్యాంప్ వంటి కార్యక్రమాల ద్వారా, ఈ క్రీడా పోటీలలో పాల్గొనేవారు తమ ఆటను మెరుగుపరచుకోవడానికి నిపుణుల మార్గదర్శకత్వం అలాగే శిక్షణను పొందుతారు.

# బిఎమ్ఎస్‌లో ఆల్-టైమ్ రికార్డ్ క్రియేట్ చేసిన కల్కి 2898ఏడి



ప్రభాస్, అమితాబ్ బచ్చన్, నాగ్ అశ్విన్ సైన్స్ ఫిక్షన్ మాగ్నం ఓపస్ కల్కి 2898ఏడి రికార్డులు బద్దలుకొడు తోంది. ఈ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ఆదరగొడుతోంది. తాజాగా కల్కి 2898 ఎడి టిక్కెట్టు పోర్టల్ బుక్‌మైషో సేల్స్‌లో ఆల్-టైమ్ రికార్డ్ సృష్టించింది. 12.15 మిలియన్‌ం టిక్కెట్ సేల్స్ తో పోర్టల్‌లో హయ్యస్ట్ సేల్స్ మూవీగా ఇప్పుడు కల్కి నిలిచింది. 12.01 మిలియన్ల టిక్కెట్ సేల్స్‌తో జవాన్ గతంలో బెస్ట్ గా ఉంది. సైన్స్ ఫిక్షన్ మాగ్నం ఓపస్ కల్కి కేవలం 20 రోజుల్లోనే ఈ రికార్డును బద్దలు కొట్టింది. గవర్నమెంట్ హాలీడే కావడంతో ఈ సినిమా మంచి వసూళ్లను రాబట్టింది. నాల్గవ వీకెండ్‌లో అద్భు తంగా పిక్ అప్ అవుతోంది, వీక్ డేస్‌లో కూడా సినిమా చాలా స్టడీగా ఉంది. వైజయంతీ మూవీస్ ప్రొడక్షన్ వెంచర్ కల్కి జోరు తగ్గడం లేదు, రిపీట్ వాల్యూతో సినిమా లాంగ్ రన్ ఉంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో కల్కి మరికొన్ని రికార్డులను బద్దలు కొట్టనుంది.

## డిసెంబర్‌లో 'కన్నప్ప'

డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప' ప్రాజెక్ట్ మీద దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవలె విడుదల చేసిన టీజర్‌తో కన్నప్ప క్రేజ్ మరింతగా పెరిగింది. కన్నప్ప ఓ విజువల్ వండర్‌లా ఉండబోతోందని అందరికీ అర్థమైంది. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకునేలా ఉండబోతోందని తెలుస్తోంది. ఇక కన్నప్ప ఎప్పుడెప్పుడు వస్తుందా? అని



ప్రేక్షకు లంతా ఎదురు చూస్తున్నారు. తాజాగా కన్నప్ప విడుదల గురించి విష్ణు మంచు మరోసారి క్లారటీ ఇచ్చారు. కన్నప్ప చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేస్తామని ఇది వరకే ప్రకటించారు. తాజాగా మరోసారి ఈ విషయాన్ని విష్ణు మంచు నొక్కి చెప్పారు. ఈ మేరకు ఆయన వేసిన ట్వీట్ వైరల్ అవు తోంది. కన్నప్ప ఈ ఏడాది డిసెంబ ర్‌లోనే వస్తుందని చెప్పేశారు. ప్రస్తుతం విష్ణు మంచు ట్వీట్ నెట్టింట్లో తెగ ట్రెండ్ అవుతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఈ చిత్రాన్ని పద్మశ్రీ డా.మోహన్ బాబు నిర్మిస్తు న్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తు న్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతాన్ని అందిస్తున్నారు. విజువల్ ట్రీట్ ఇచ్చేలా, ఇండియన్ స్క్రీన్ మీద మును పెన్నడూ చూడనటు వంటి గ్రాండి యర్‌తో కన్నప్ప చిత్రం రానుంది.

## 'మట్కా' లెన్తీ షెడ్యూల్ పూర్తి



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న తన పాన్ ఇండియా మూవీ మట్కా కోసం తన బెస్ట్‌ను అందిస్తున్నారు. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న మట్కా వరుణ్ తేజ్‌కి మోస్ట్ ఎక్స్ పెన్సీవ్ మూవీ. మట్కా ఆర్ఎఫ్‌సిలో కీలకమైన, లెన్తీ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. వింటేజ్ వైజాగ్‌లోని ఎసెన్స్ ని ప్రతిబింబించేలా వింటేజ్ మ్యాసీవ్ సెట్‌లలో షూటింగ్ జరిగింది. చాలా కీలకమైన సన్నివేశాలు, హై-ఆక్టేన్ యాక్షన్ సీన్స్, రెట్రో థీమ్ సాంగ్స్ షూటింగ్ జరిగింది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్ నోరా ఫతేహీను రెట్రో అవతా ర్‌లో, కలర్‌ఫుల్ పబ్ సెట్‌లో ఎలిగెంట్ పోజులో ప్రజెంట్ చేస్తోంది. నోరా అద్భుతమైన డ్యాన్సర్, మట్కాలోని రెట్రో సాంగ్స్ ఆమెలోని అల్టిమేట్ డ్యాన్స్ ని చూపుతాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ సాంగ్ అదిరిపోయే సెట్‌లో నెంబర్ అఫ్ డ్యాన్సర్‌తో చాలా గ్రాండ్‌గా షూట్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా కొత్త షెడ్యూల్ వైజాగ్‌లో శరవేగంగా జరుగుతోందని మేకర్స్ అనౌన్స్ చేశారు.



## 'శివం భజే' మొదటి పాట 'రం రం ఈశ్వరం'



అంచనాల మధ్య ఆగస్టు 1న ప్రపంచవ్యాప్త విడుదలకి సిద్ధంగా ఉన్న అంగంగా ఎంటర్‌టైన్మెంట్స్ 'శివం భజే' చిత్రం నుండి మొదటి పాట ఈ రోజు విడుదలైంది. 'రం రం ఈశ్వరం' అని మొదలయ్యే ఈ శివ స్తుతి పాట లిరికల్ వీడియోని సెన్సేషనల్ మ్యూజిక్ డైరక్టర్ తమన్ తన సామాజిక మాధ్యమం ద్వారా విడుదల చేసారు. గంగాధరం" అంటూ సాగే శివ స్తుతికి తగ్గట్టుగా హిప్నోటైజ్ చేసేలా మ్యూజిక్ సెట్ అవ్వడంతో ఈ పాట విడుదలైన కొంత సేపటికే అన్ని చోట్ల నుండి అద్భు తమైన స్పందన లభించింది. వివిధ వయసులు, ప్రాంతాలు, మతాల వారు కూడా ఈ పాట వింటుంటే శివ ధ్యానంలోకి జారినట్టుగా అనిపించడం, భక్తి తన్మయత్వంలో వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి అని చెబుతుండటంతో నిర్మాత మహేశ్వర్ రెడ్డి మూలి చాలా సంతోషంగా ఉన్నారు. వికాస్ బడిస ట్యూన్ చేసిన ఈ పాటకి రచయిత పూర్ణాచారి సాహిత్యం అందించగా, సాయి చరణ్ పాడారు. కథలో కీలకమైన ఘట్టంలో రానున్న ఈ పాటకి తగ్గట్టుగా కట్టిపడేసే విజువల్స్ ఉంటాయని నిర్మాత తెలిపారు. అప్సర్ దర్శకత్వంలో తెరకక్కనున్న ఈ న్యూ ఏజ్ డివైన్ సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రంలో హీరో - హీరోయిన్లుగా అశ్విన్ బాబు, దిగంగనా సూర్యవంశీ నటించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "చిత్రీకరణ పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలు ఆఖరి దశలో ఉన్న మా 'శివం భజే' చిత్రం ఆగస్టు 1న బ్రహ్మాండమైన విడుదలకి సిద్ధమవుతుంది. తాజాగా, ప్రమోషన్స్ లో భాగంగా మొదటి పాట "రం రం ఈశ్వరం" ని సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ గారు విడుదల చేశారు.

## 19న జస్ట్ ఎ మినిట్

ఏడు చేపల కథ ద్వారా పరిచయమైన అభిషేక్ పచ్చిపాల హీరోగా నజియా ఖాన్, వినీషా జ్ఞానేశ్వర్ హీరోయిన్లుగా రెడ్ స్వాన్ ఎంటర్టైన్మెంట్, కార్తీక్ ధర్మపురి సమర్పించు సుధర్మ మూవీ మేకర్స్ సంయుక్తంగా తన్వీర్ మరియు ప్రకాష్ ధర్మపురి నిర్మాతలుగా యశ్వంత్ దర్శక త్వంలో వస్తున్న సినిమా జస్ట్ ఎ మినిట్. ఈ సినిమాకి సంబంధించి సుధర్మ మూవీ మేకర్స్ బ్యానర్ ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు మూవీ ట్రైలర్ లాంచ్ చేసిన ఘాజి, అంతరిక్షం మూవీ డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి. ఈ సందర్భంగా దర్శకుడు సంకల్ప్ రెడ్డి మాట్లాడుతూ... సుధర్మ మూవీ మేకర్స్ లోగో, జస్ట్ మినిట్ మూవీ ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. కార్తీక్ ధర్మపురి తో నాకు మంచి అనుబంధం ఉంది. టెక్నికల్ గా ఎంతో నాలెడ్జ్ ఉన్న వ్యక్తి. జస్ట్ ఎ మినిట్ సినిమాతో ప్రొడక్షన్ వైపు వచ్చారు. అదేవిధంగా అభిషేక్ రెడ్డి గతంలో చేసిన ఏడు చేపల కథ సినిమా ఒక మంచి మెసేజ్ ఉన్న సినిమా. నాకు తెలిసి ఉన్న ఇద్దరు జస్ట్ ఎ మినిట్ మూవీ తో ప్రేక్షకుల



ముందుకు రావడం మంచి విషయం. ఇదొక మంచి కామెడీ ఎంటర్టైనర్ గా వస్తోంది. మంచి కామెడీ ఆరోగ్యానికి మంచిది. ఈ సినిమా కార్తీక్ కి అభిషేక్ రెడ్డికి మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

## 26న వరల్డ్ వైడ్ గా "ఆపరేషన్ రావణ్"

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న కొత్త సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శ కుడు వెంకట సత్య తెలుగు మరియు తమిళ బాషల్లో



రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరో యిన్‌గా నటిస్తోంది. "ఆపరేషన్ రావణ్" సినిమా వారం రోజుల ముందుగా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీ జ్‌కు రాబోతోంది. ఇటీవల రిలీజ్ చేసిన "ఆపరే షన్ రావణ్" ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. సస్పెన్స్ థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. "ఆపరేషన్ రావణ్" సినిమాలో రాధికా శరత్‌కుమార్, చరణ్‌రాజ్, తమిళ నటుడు విద్యా సాగర్ ఇతర కీలక పాత్రల్లో నటి స్తున్నారు. ఈ సినిమా విజయంపై మూవీ టీమ్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

## 'ఉరుకు పటేల' ఫస్ట్ లుక్



హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెం టెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల. ఇప్పుడు మరిం తగా ప్రేక్షకులకు దగ్గరయ్యే కథాంశాలతో సినిమాలు చేయటంపై తన దృష్టిని సారిస్తు న్నారు. అందులో భాగంగా తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'తో ఆడియెన్స్‌ను అలరించబోతున్నారు. 'గెట్ ఉరికి ఫైడ్' సినిమా ట్యాగ్‌లైన్. మేకర్స్ 'ఉరుకు పటేల' ఫస్ట్ లుక్‌ను విడు దల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే తేజస్ కంచర్ల పరిగెడు తుంటే అతని వెనుక కత్తిని ఎవరో విసిరేసినట్లు కనిపిస్తుంది. మరో వైపు మంగళసూత్రం, పోస్టల్ బ్యాలెట్ పేపర్, పాల క్యాన్ అన్నీ కనిపిస్తున్నాయి. ఇది గ్రామీణ నేప థ్యంలో భావోద్వేగాల ప్రధానంగా సాగే చిత్రమని తెలుస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంపొం దించేలా ఉంది. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్‌రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

## 'శ్వాగ్' ఫస్ట్ సింగిల్

శ్రీ విష్ణు, హసిత్ గోలీ కాంబినేషన్‌లో వచ్చిన ఫస్ట్ మూవీ 'రాజ రాజ చోర'తో బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చారు. సైడ్- స్ప్లిట్టింగ్ ఎంటర్టైనర్ 'శ్వాగ్' కోసం వారు రెండుసారి చేతులు కలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ సాగర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్ సింగరో సింగను విడుదల చేయడం ద్వారా మ్యూజిక్ ఫెస్ట్ ని ప్రారంభించారు, సోషల్ మీడియా సెన్సేషన్ అయిన సింగరేణి అకా సింగగా శ్రీ విష్ణు పాత్రను పరిచయం చేశారు. వివేక్ సాగర్ ఎక్స్ ట్రార్డినరీ కంపోజిషన్, నిక్లేష్ సుంకోజీ ఆకట్టుకునే లిరిక్స్, బాబా సెహగల్, వైకోమ్ విజయలక్ష్మిల ఎనర్జిటిక్ వోకల్స్ పాట



ఇన్స్టంట్ గా నచ్చేలా చేస్తుంది. ఈ పాటలో శ్రీవిష్ణు డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ ఎంటర్‌టైనింగ్ గా వున్నాయి. ఇందులో విజువల్స్ అలరిస్తున్నాయి. హీరో పాత్రను పరిచయం చేయడంలో దర్శకుడు హసిత్ గోలీ క్రియేటివ్ ఐడియాని ఈ పాట అద్భుతంగా చూపిస్తుంది. వింజమర వంశంలో క్వీన్ రుక్మిణి దేవి హీరోయిన్ గా రీతూ వర్మ నటిస్తున్నారు. వేదరామన్ శంకరన్ డీవోపీ కాగా, విప్లవ్ నైషధం ఎడిటర్. జిఎం శేఖర్ ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను నిర్వహిస్తుండగా, నందు మాస్టర్ స్టంట్స్‌ను పర్యవేక్షిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. శ్వాగ్ మూవీ థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.

## చిన్న సినిమాలకు టికెట్ రేట్ 100 పెట్టిన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి రాకేష్ వర్రే నిర్మాతగా వినోద్ కిషన్ హీరో గా అనూష కృష్ణ హీరోయిన్ గా నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో వస్తున్న సినిమా పేక మేడలు. ఉమెన్ ఎంపవర్మెంట్ ని బేస్ చేసుకున్న సినిమా ఇది. ఇటీవలే వైజాగ్ మరియు విజయవాడలో వేసిన స్పెషల్ షోస్ లో పబ్లిక్ రెస్పాన్స్ చాలా బాగుంది. ప్రతి ఒక్కరూ సినిమా చూసే విధంగా 100 కే టికెట్లు రేట్లు ఉండడం సినిమాకి ప్లస్. ఈ సినిమాని తెలుగులో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని గారు రిలీజ్



చేస్తున్నారు. ఈ నెల 19న పేక మేడలు సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా నిర్మాత డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని గారు మాట్లాడుతూ : ఈ సినిమా చూసి నచ్చి ఇంకా బాగా ప్రమోట్ చేయొచ్చు అనిపించింది. ఇలాంటి సినిమాని మంచిగా ప్రమోట్ చేసి ప్రేక్షకులు ముందు తీసుకెళ్తే ఇంకా పెద్ద విజయం అవుతుంది. పెద్ద సినిమాలు ఏ రేట్ పెట్టిన ప్రేక్షకులు థియేటర్ కు వస్తారు కానీ చిన్న సినిమాలు కి తక్కువ రేట్లు ఉంటే కానీ రారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044